RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక

VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:189 హైదరాబాద్, మంగళవారం, 28 జనవరి 2025 పేజీలు: 12 వెల: 1.00

# దేశ నిర్మాణంలో యువతకు స్ఫూర్తినిస్తున్న ఎన్‌సీసీ : మోదీ

న్యూఢిల్లీ: ప్రపంచాభివృద్ధిలో భారతదేశ యువత కీలక భూమిక వహిస్తోందని, వీరి భాగస్వామ్యం లేకుండా ప్రపంచాభివృద్ధిని ఊహించలేమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ () అన్నారు. దశాబ్దాలుగా దేశ యువత ఎదుర్కొంటున్న సమస్యలను తొలగించేందుకు తమ ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. ఢిల్లీలోని కరియప్ప గ్రౌండ్స్‌లో సోమవారంనాడు జరిగిన నేషనల్ క్యాడెట్ కార్ప్స్ ( ర్యాలీలో ప్రధాని పాల్గొన్నారు.

ఎన్‌సీసీ డవలప్‌మెంట్‌కు గత కొన్నేళ్లుగా ప్రభుత్వ పనితీరు తనకు చాలా సంతృప్తినిచ్చిందని మోదీ అన్నారు. 170 సరిహద్దు ప్రాంతాలు, సుమారు 100 తీరప్రాంత సరిహద్దులకు ఎన్‌సీసీ క్యాడెట్లు విస్తరించారని, తద్వారా ఆయా ప్రాంతాల్లో నివసించే వారికి ఎంతో ప్రయోజనం చేకూరిందని చెప్పారు.

'ఒకే దేశం ఒకే ఎన్నికల' డిబేట్‌పై...

'ఒకే దేశం ఒకే ఎన్నికలు'పై డిబేట్‌ను ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ క్యాడెట్లు కొనసాగించాలని, దేశ యువత భవిష్యత్తుకు ఏకకాలంలో ఎన్నికలు కీలకమని అన్నారు. ప్రతి నెలలోనూ ఎన్నికలు జరుగుతూ పోతుంటే కాలేజీలు, విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులకు సమయం ఎక్కడ దొరుకుతుందని ప్రశ్నించారు.

'వికసిత్ భారత్' ఉద్దేశాలపై ఎన్‌సీసీ క్యాడెట్లతో సహా దేశ యువత దృష్టిసారించాలని మోదీ కోరారు. దేశ వికాశంతోనే భారత్



అంతర్జాతీయంగా ఉన్నత స్థాయికి చేరుకుంటుందన్నారు. 2014లో 14 లక్షల మంది ఎన్‌సీసీ క్యాడెట్లు ఉండగా, ఇప్పుడు ఆ సంఖ్య 20 లక్షలకు చేరుకుందని, వీరిలో 8 లక్షల మందికి పైగా మహిళలే ఉండటం గర్వకారణమని చెప్పారు. ప్రపంచంలోనే అతిపెద్ద యూనిఫార్మ్‌డ్ యూత్ ఆర్గనైజేషన్‌గా ఎన్‌సీసీ నిలవడం, డిజాస్టర్ మేనేజిమెంట్‌తో సహా అన్ని రంగాలకు ఎన్‌సీసీ సేవలు విస్తరిస్తుండటం ముదావహమని చెప్పారు.

# వక్ఫ్ సవరణల బిల్లుకు జేపీసీ ఆమోదం

న్యూఢిల్లీ: వక్ఫ్ సవరణ బిల్లు పరిశీలనకు ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ (పలు సవరణలతో బిల్లుకు సోమవారంనాడు ఆమోదం తెలిపింది. భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని ఎన్డీయే ప్రతిపాదించిన 14 సవరణలకు ఆమోదం లభించగా, విపక్షాలు సూచించిన మార్పులు తిరస్కరణకు గురయ్యారు. జేపీసీ సమావేశానంతరం కమిటీ చైర్మన్ జగదాంబికా పాల్ ఆ వివరాలను వెల్లడించారు.



"మొత్తం 44 సవరణలు చర్చకు వచ్చాయి. సభ్యులందరిని సవరణలు సూచించాల్సిందిగా కోరాం. 6 నెలలపాటు సమగ్ర చర్చ జరిపాం. ఇదే మా చివరి సమావేశం. మెజారిటీ నిర్ణయం ప్రాతిపదికగా 14 సవరణలను కమిటీ ఆమోదించింది. విపక్షాలు సైతం సవరణలు సూచించాయి. ప్రతి సవరణను ఓటింగ్‌కు పెట్టాం. అయితే వారు సూచించిన సవరణలను సమర్థిస్తూ 10 ఓట్లు, వ్యతిరేకిస్తూ 16 ఓట్లు వచ్చాయి" అని జగదాంబిక పాల్ తెలిపారు.

విపక్షాలు అసంతృప్తి

కాగా, కమిటీలో ఎన్డీయే సూచించిన మార్పులకు ఆమోదం లభించడం, తాము సూచించిన మార్పులు తిరస్కరణకు గురికావడంపై ప్రతిపక్ష ఎంపీలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటింగ్ జరగలేదని అన్నారు. తమ వాదనలు వినలేదని, నియంతృత్వ ధోరణిలో జగదాంబికా పాల్ వ్యవహరించారని టీఎంసీ ఎంపీ కల్యాణ్ బెనర్జీ ఆరోపించారు. "మేము ఏదైతే ఊహించామో ఇవాళ అదే జరిగింది. మమ్మల్ని మాట్లాడేందుకు అనుమతించ లేదు. నిబంధలు, విధివిధానాలను పాటించలేదు. సవరణలపై క్లాజ్ బై క్లాజ్ చర్చించాలని మేము కోరినప్పటికీ మమ్మల్ని మాట్లాడనీయలేదు. ఇది ప్రజాస్వామ్యానికి దుర్దినం" అని బెనర్జీ అన్నారు. అయితే బెనర్జీ ఆరోపణలను పాల్ తోసిపుచ్చారు. మొత్తం ప్రక్రియ అంతా ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిందని, మెజారిటీ అభిప్రాయలను కమిటీ ఆమోదించిందని చెప్పారు. వక్ఫ్ చట్టం-1995లో పలు మార్పులు తీసుకు వస్తూ కేంద్రం గత ఆగస్టులో బిల్లు తీసుకువచ్చింది. అనంతరం బిల్లు పరిశీలనను 21 మంది సభ్యులతో కూడిన జేపీసీకి అప్పగించింది.

# ప్రధాని మోదీకి పేద ప్రజల కంటే 'వారే' ముఖ్యం

భోపాల్, జనవరి 27: ప్రధాని నరేంద్ర మోదీకి పేద ప్రజల కంటే బడా బాబులే ముఖ్యమని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అదానీ, అంబానీ లాంటి వాళ్లకు దేశ సంపదను దోచి పెడుతోన్నారంటూ ప్రధాని మోదీపై ఆయన మండిపడ్డారు. రాజ్యాంగం లేకుంటే దేశంలో ఎవరు మిగలరని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను మోదీ ప్రభుత్వం అవమానిస్తోందని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు.



సోమవారం బీఆర్ అంబేద్కర్ జన్మస్థలమైన మధ్యప్రదేశ్‌లోని మోవ్ వేదికగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాహుల్ గాంధీ మాట్లాడారు.

ఈ సందర్భంగా మోదీ పాలనలో అంబేద్కర్‌కు జరుగుతోన్న అవమానాన్ని ఆయన వివరించారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా జరగనుంది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గేతోపాటు వయనాడ్ ఎంపీ ప్రియాంక వాద్రా తదితర అగ్రనేతలు హాజరయ్యారు. అలాగే వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఆ పార్టీ ముఖ్య నేతలు సైతం ఈ ర్యాలీకి విచ్చేశారు.

దాదాపు 2 లక్షల మంది పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ ర్యాలీ గురించి మధ్యప్రదేశ్ పీసీసీ అధ్యక్షుడు జీతు పట్వారీ మాట్లాడుతూ.. ప్రజల హక్కులు.. మరి ముఖ్యంగా 'భావ ప్రకటనా స్వేచ్ఛ'ను కాపాడటంతోపాటు రాజ్యాంగాన్ని రక్షించడమే లక్ష్యంగా చేసుకొని ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అంశాన్ని నిరంతరం ఆయన ప్రజల మధ్యకు తీసుకు వెళ్తారన్నారు.

మరోవైపు స్వాతంత్ర్య సమరయోధులను అవమానించడం.. రాజ్యాంగాన్ని బలహీన పరుస్తోందంటూ బీజేపీపై కాంగ్రెస్ పార్టీ నేతలు తరచూ ఆరోపిస్తున్నారు. అలాగే రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను సైతం బీజేపీ నేతలు అవమానిస్తున్నారని విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ అంశాన్ని ప్రజల మధ్యకు బలంగా తీసుకు వెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ చర్యలు చేపట్టింది. అందులోభాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఆ క్రమంలో గ్రామాలు, మండలాలు, జిల్లాలు, రాష్ట్ర స్థాయిలో ర్యాలీలు, పాదయాత్రలు నిర్వహించి.. ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా చొచ్చుకు వెళ్లేలా ఆ పార్టీ అడుగులు వేస్తోంది.

ఇంకోవైపు నిన్న అంటే.. జనవరి 26వ తేదీ 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్.. బీఆర్ అంబేద్కర్ జన్మించిన మోవ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాహుల్ గాంధీని పరోక్షంగా విమర్శించారు.

కొంత మందికి బీఆర్ అంబేద్కర్ జన్మస్థలం మోవ్ పర్యాటక ప్రాంతమైందంటూ ఆయన వ్యంగ్యంగా పేర్కొన్నారు. ఇక మోవ్‌లో రాహుల్ గాంధీ ప్రసంగించే ర్యాలీలో రాజకీయ ప్రసంగాలపై స్థానిక జిల్లా యంత్రాంగం ఆంక్షలు విధించింది. దీనిపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండిపడుతోన్నాయి. ఇది అప్రజాస్వామికమని ఆ పార్టీ నేతలు అభివర్ణిస్తున్నారు.

# కేంద్ర పథకాల పేరు మార్చితే ఊరుకోం కేంద్ర మంత్రి బండి సంజయ్

హైదరాబాద్

కేంద్ర మంత్రి బండి సంజయ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు




చేశారు.కేంద్ర సంక్షేమ పథకాల పేర్లను మార్చితే ఊరుకునేది లేదు. పేర్లు మార్చాలనుకుంటే మాత్రం ప్రధానమంత్రి ఆవాస్ యోజన, గరీబ్ కళ్యాణ్ యోజన వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం లేకుండా కేంద్రమే నేరుగా ప్రజలకే అందిస్తుంది. పరిస్థితి అంతవరకు తీసుకురావొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా.

సంక్షేమ పథకాల అమలు విషయంలో పేదలకు ఎట్టి పరిస్థితిల్లోనూ మేం అన్యాయం చేయబోమని అన్నారు. ప్రజలందరికీ ఉచితంగా బియ్యం కేంద్రమే ఇస్తోంది కదా గరీబ్ కళ్యాణ్ యోజన అని పేరు పెడితే తప్పేంది? ప్రధాని ఫోటో ఎందుకు పెట్టరు? రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఖర్చుయ్యే సంక్షేమ పథకాలకు ఎవరి పేరు పెట్టుకున్నా మాకు అభ్యంతరం లేదు. కాంగ్రెస్ కు నచ్చితే ఒసామా బిన్ లాడెన్, దావూద్ ఇబ్రహీం పేర్లు పెట్టుకున్నా మాకు అభ్యంతరం లేదు. రాష్ట్ర ప్రభుత్వానికి అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదు. అభివృద్ధి విషయంలో కేంద్రం పూర్తిగా సహకరిస్తోంది. గత 10 ఏళ్లలో 12 లక్షల కోట్లకు పైగా కేంద్రం ఖర్చు చేసింది. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే. రైతు భరోసా, కమ్యూనిటీ హాల్, స్మశాన వాటిక, వీధి దీపాలు, రోడ్ల పైసలన్నీ కేంద్ర ప్రభుత్వానివే. 6 గ్యారంటీలపై కాంగ్రెస్ కు చిత్తశుద్ధి లేనేలేదు. మండలానికి ఒక గ్రామంలోనే 4 పథకాలకు ఎంపిక చేసి లబ్ది చేయడమేంది? మిగిలిన గ్రామాల ప్రజలు కాంగ్రెస్ కు ఓట్లేయలేదా? రాష్ట్ర ప్రజలకు ఇంత దుర్మార్గంగా చీటింగ్ చేస్తారా? రాష్ట్ర ప్రజలందరికీ లబ్ది చేకూరుస్తామని చెప్పి మండలానికి ఒక గ్రామానికి లబ్ది చేకూర్చడం నీచమని అన్నారు.

కాంగ్రెస్ నేతల జేబుల నుండి రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఖర్చు చేస్తున్నారా? లేక పాకిస్తాన్..బంగ్లాదేశ్ నుండి తెచ్చి ఖర్చు చేస్తున్నారా? ప్రజలు కట్టిన పన్నులతోనే కేంద్రమైనా, రాష్ట్రమైనా ఖర్చు చేస్తోంది కదా? గతంలో పీఎం ఆవాస్ యోజన పేరుతో 2 లక్షల 40 వేల ఇండ్లను కేంద్రం మంజూరు చేస్తే కేసీఆర్ ఒక్క ఇల్లు కట్టకుండా ప్రజలను రోడ్డున పడేసింది నిజం కాదా? డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసింది నిజం కాదా? పద్మ అవార్డుల జాబితాను పంపేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి పంపాలి. గద్దర్ కు ఎట్లా పద్మ అవార్డులిస్తాం ఎంత మంది బీజేపీ కార్యకర్తలను మట్టు పెట్టారో తెలియదా, వందల మంది బీజేపీ కార్యకర్తలు నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజాస్వామ్య బద్ధంగా ఆందోళన చేస్తే. నక్సలైట్లతో కలిసి హత్య చేయించిన వ్యక్తి గద్దర్, తెలంగాణ సెంటిమెంట్ తో ఎవరు లాభపడ్డారో ఎవరు బలైపోయారో ప్రజలందరికీ అర్థమైందని అన్నారు.

# తెలంగాణ నీటి వాటాలను కాపాడేందుకు కేంద్రం చర్యలు తీసుకోవాలి.. కిషన్ రెడ్డికి హరీశ్‌రావు లేఖ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు ద్వారా 200 టీఎంసీల గోదావరి నీటిని పెన్నా బేసిన్‌కు తరలించడం వల్ల తెలంగాణ సాగునీటి ప్రయోజనాలు



హరించబడతాయని హరీశ్‌రావు అన్నారు. విభజన చట్టం ప్రకారం గోదావరి-కృష్ణా బోర్డుల అనుమతులు తప్పనిసరిగా ఉన్నా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతులు లేకుండా ప్రాజెక్టు చేపట్టడం చట్ట ఉల్లంఘించడమే అని స్పష్టం చేశారు

గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు ప్రాజెక్టుకు నిధుల కోసం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు రెండు లేఖలు రాయడం పట్ల హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రోజుకు 3 టీఎంసీలు ఎత్తిపోసే ప్రణాళికల అనుమతులు ఇంకా పెండింగ్‌లో ఉండటం శోచనీయమని అన్నారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్టుకు %ూాజ% అనుమతి రావడానికి కేంద్రం 6 నెలలుగా జాప్యం చేస్తోందని తెలిపారు. సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు ఛత్తీస్‌గఢ్ %చీూజ% జారీపై కేంద్రం జోక్యం అవసరమని అభిప్రాయపడ్డారు.

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతులపై కేంద్రం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని లేఖలో హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం పంపిన సమగ్ర ప్రాజెక్టు నివేదికలను కేంద్రం పరిగణనలోకి తీసుకోవడం లేదని తెలిపారు. మిషన్ కాకతీయ, చెరువుల పునరుద్ధరణ, చెక్ డ్యామ్‌ల ద్వారా సాగునీటి అవకాశాలు గణనీయంగా మెరుగుపడ్డాయని చెప్పారు. వరద జలాల వినియోగం కోసం కాళేశ్వరం ప్రాజెక్టుకు అదనపు 1 టీఎంసీ నీరు ఎత్తిపోసే ప్రణాళికకు అనుమతులు ఇంకా లభించలేదని అన్నారు.

గోదావరి నదీ జలాల్లో తెలంగాణకు కేటాయించిన నీటి వాటాలను కాపాడేందుకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలని హరీశ్‌రావు కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టుల అనుమతుల సాధనలో విఫలమవ్వడంతో ప్రాజెక్టుల నిర్మాణం ఆలస్యం అవుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల రక్షణ కోసం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారు తక్షణ చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర హక్కులను కాపాడే చర్యలు చేపట్టడంలో కేంద్రం పూర్తి స్థాయి సహకారం అందించాలని కోరారు.

భారత శక్తి
VOICE OF INDIAN

## ఉచితాలపై మళ్లీ చర్చ...

ప్రభుత్వాలు, సంస్థలు ప్రజలకు ప్రాథమిక అవసరాలు, సహాయం లేదా ప్రోత్సాహాన్ని అందించేందుకు ఉచిత పథకాలను ప్రవేశపెడతాయి. ఈ పథకాలు సాధారణంగా ప్రజల సంక్షేమం, ఆరోగ్యం, విద్య, పౌర సేవలు, ఇతర అవసరాలను తీర్చేందుకు రూపొందించబడతాయి. ఉచిత పథకాలు సాధారణంగా సాయపడేవిగా అనిపించినప్పటికీ, వాటి ప్రయోజనాలు, దుష్ప్రభావాలను బట్టి వాటి ప్రయోజనాలు మేలు చేసే విధానం కూడా మారుతుంది. ఉచిత పథకాలు ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వా?వలు రూపొందిస్తున్నాయి. అమలు చేస్తున్నాయి. ఉచిత ఆరోగ్య సేవలు, ఉచిత విద్య, నిత్యావసరాల రేట్లలో తగ్గింపులు, గడచిన బడ్జెట్ ప్రకటనల్లో అన్నిటికి బాగా ఉపయోగపడే పథకాలు. వీటి ద్వారా చాలా మంది పేదరికంలో ఉన్న వారు లేదా ఆర్థికంగా బలహీనంగా ఉన్న వారు తమ జీవన విధానాలను మెరుగుపరచుకునే అవకాశాన్ని పొందుతారు. కొన్ని ఉచిత పథకాలు ప్రజలకు ప్రాథమిక సేవలను అందించేందుకు విస్తృతంగా ఉపయోగపడతాయి. ఉదాహరణకు, ఉచిత విద్య, ఆరోగ్య బీమాలు, ఉచిత సాంకేతిక శిక్షణ తదితర పథకాలు, ఆర్థికంగా అశక్తులైన వారి కోసం అవి పెద్ద ఉపకారం అవుతాయి. ఇవి అనేక పేద కుటుంబాలకు, అనాథలకు, నిరుపేదలకు, వృద్ధులకు మరియు దివ్యాంగులకు అవకాశం కల్పిస్తాయి. ఉచిత పథకాలు సమాజంలోని అన్ని వర్గాల మధ్య సమానత్వాన్ని పెంపొందిస్తాయి. ప్రాథమిక సేవలు అందించడం ద్వారా, ప్రతి ఒక్కరూ స్థాయి పరిస్థితులలో ఉంటారు. ఉదాహరణగా, ఉచిత విద్య ద్వారా అన్ని వయసుల పిల్లలు సమాన అవకాశాలను పొందవచ్చు. ఉచిత పథకాలు తీసుకుంటున్నప్పుడు కొంత మంది వారు నిజంగా అర్హులు కాని వారు కూడా పొందవచ్చు. ఈ విధంగా, రుణాలపై మరియు బడ్జెట్ పై అప్రతిష్టమైన ఒత్తిడి ఉంటుంది. కొన్ని సందర్భాలలో, కొన్ని పథకాలు ప్రజలపై అధిక భారం నింపవచ్చు, లేదా కొంతమంది దుర్వినియోగం చేసుకోవచ్చు. ఉచిత సేవలు, సదా పబ్లిక్ సేవలు, అవి నాణ్యత కలిగి ఉండకపోవచ్చు. వీటిలో కేవలం మూల్యము లేకపోవడం వల్ల, సేవల నాణ్యత తగ్గిపోవచ్చు. ఎప్పుడు డిమాండ్ అధికంగా ఉన్నప్పుడు, అందుబాటులోకి వచ్చే సేవలు కూడా బాగా నిర్వహించకపోవచ్చుప్రభుత్వం ప్రజలకు ఉచిత పథకాలను అందిస్తే, ఆ ఆర్థిక భారాన్ని ప్రభుత్వాలపై పడుతుంది. ఈ పథకాలు దీర్ఘకాలంలో ప్రభుత్వ ఖజానాను తీవ్రంగా ప్రభావితం చేయవచ్చు, మరియు పన్నులు పెంచే అవసరం రావచ్చు. అంటే, ఒకవేళ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న ఉచిత పథకాలు అనేక ఖర్చులను పెంచినప్పుడు, ఇది మొత్తం దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయవచ్చు. ఉచిత పథకాలు కొన్ని సందర్భాల్లో ప్రజలలో స్వీయ ప్రయోజనాన్ని తగ్గించవచ్చు. ఎవరైనా ఉచితంగా సేవలను పొందినప్పుడు, వారు ఆ సేవలకు బదులు మరొకటి ప్రయత్నించే ప్రయత్నం చేయకపోవచ్చు, ఇది వ్యక్తిగత ప్రగతి మరియు స్వయం సహాయాన్ని నెరవేర్చడం కోసం తగిన ప్రేరణ లేకుండా చేస్తుంది. ఉచిత పథకాలు ప్రజలకు ఉపయోగపడే మార్గాల్లో ఎంతో శక్తివంతంగా ఉండవచ్చు, కానీ అవి సరైన రీతిలో, సక్రమంగా, క్రమంగా అమలు చేయబడాలి. ఎప్పటికప్పుడు ఉచిత సేవలను అందించడం కాదు, అవి కచ్చితమైన అర్హతలకు మాత్రమే అందాలని, మరియు అవి నాణ్యతతో కూడిన సేవలు కావాలని నిర్ధారించుకోవాలి. ఉచిత పథకాలు, చాలా సందర్భాల్లో, ప్రజల జీవితాలను మెరుగుపరచడం కోసం ఎంతో కీలకమైనవి. అయితే, వీటి అమలులో కొన్ని సవాళ్లు, నాణ్యత సమస్యలు, ఆర్థిక భారాలు ఉండవచ్చు. అవి పేదరికం నుంచి?విముక్తి పొందడంలో సహాయపడగలవు, కానీ వాడుకదారులు అర్హత ఉండే వారికి మాత్రమే ఈ సేవలు అందిపుచ్చుకోవడం సమంజసం. మరో వైపు ఎంతకాలం ఉచిత పథకాలు ఇస్తూ పోతారు...ఉపాధి కల్పించలేరా?'' అని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. కరోనా దగ్గర నుంచి వలస కార్మికులకు ఉచిత రేషన్ ఇస్తుండడాన్ని గుర్తు చేస్తూ వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించి, నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వాల్సి ఉందని తెలిపింది. జాతీయ ఆహార భద్రత చట్టం-2013 కింద 81 కోట్ల మందికి ఉచితంగాగానీ, రాయతీపైనగానీ రేషన్ పంపిణీ చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం చెప్పగా ఆశ్చర్యం వ్యక్తం చేసింది. "పన్ను చెల్లింపుదార్లనే విడిచిపెట్టారన్న మాట!" అని వ్యాఖ్యానించింది. కరోనా సమయంలో వలస కార్మికుల సమస్యలపై సుమోటోగా చేపట్టిన వ్యాజ్యంపై సోమవారం ధర్మాసనం విచారణ జరిపింది. ఓ స్వచ్ఛంద సంస్థ తరఫున న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపిస్తూ కరోనా సమయంలో 'ఈ-శ్రమ్' పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకున్న వలస కార్మికులకు కూడా ఉచితంగా రేషన్ ఇచ్చారని, దాన్ని కొనసాగించాలని కోరారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ ఎంతకాలం ఉచితాలు కొనసాగిస్తారు...ఉపాధి ఎందుకు కల్పించరని కేంద్రాన్ని ప్రశ్నించింది. ప్రభుత్వ ఆదాయంలో సగభాగం ఉచిత తాయిలాలకు మిగిలిన సగభాగం ఉద్యోగుల జీతాలకు పోతున్నది. అటువంటప్పుడు అభివృద్ధి జరిగే అవకాశం ఎక్కడ ఉంటుంది. అభివృద్ధికి సంక్షేమానికి తారతమ్యం లేకుండా పోతూ ఉంది. ప్రజలు గతంలో సమష్టి ప్రయోజనాల కోసం నాయకులను డిమాండ్ చేసే వారు. అది కాలక్రమేణా వ్యక్తిగత ప్రయోజనాల వైపు మరలిపోయింది. దీనిని గ్రహించిన నాయకులు అదే దిశగా ప్రయాణం చేసి ప్రజలను వ్యక్తిగతంగా సంతృప్తి పరచడంలో తలమునకలవుతున్నారు. అయితే ఇవన్నీ ఉపశమనాలు తప్ప శాశ్వత పరిష్కారం కాదని నాయకులకు తెలుసు. శాశ్వత పరిష్కారానికి దీర్ఘకాలిక లక్ష్యాలు ఉండాలి. అవి లేకపోతే ఎప్పటికీ పేదరికం అంతం కాదు. అయితే ఆర్థిక అసమానతలు అసాధారణంగా పెరుగుతున్న మన ఎగుడుదిగుడు సమాజంలో అట్టడుగు నుంచే బడుగు, బలహీన వర్గాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. పైగా, మనది సంక్షేమ రాజ్యమని రాజ్యాంగంలో రాసుకున్నాం.

# గేమ్ మొదలైనట్టేనా....

విజయవాడ, జనవరి 26, అనుకోని ఘటనలు ఏపీ రాజకీయాల్లో జరుగుతున్నాయి. ఊహించని ట్విస్ట్ లు చోటు చేసుకుంటున్నాయి. బిగినింగ్ లోనే ఇలా ఉంటే.. ఎండింగ్ ఎలా ఉంటుందన్నది ఇప్పుడు అందరినీ ఆశ్చర్యపరుస్తున్న అంశం. ఎందుకంటే కరడుగట్టిన వైసీపీ నేత విజయసాయిరెడ్డి రాజీనామాతో ఇక ఏం జరిగినా పెద్దగా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. దీనిపై సోషల్ మీడియాలో అనేక కామెంట్స్ వినపడుతున్నాయి. జగన్ మళ్లీ జైలుకు వెళ్లే సమయం దగ్గరపడిందన్న సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. కనిపిస్తున్నాయి కూడా. జగన్ ను జైల్లో వేస్తే వైసీపీ అస్సలు ఉండదన్న అంచనాలో ప్రత్యర్థి పార్టీల అగ్రనేతలున్నారు. కేవలం ఒక్కసారి ఓటమితోనే అనేక మంది నేతలు పార్టీని వీడుతుండటంతో ఇక ఈసారి జైలుకెళితే ఒక్కరూ మిగలరన్న అంచనాల్లో అధినాయకులు ఉన్నట్లే కనిపిస్తుంది. వైఎస్ జగన్ గతంలో జైలుకు వెళ్లినప్పుడు పరిస్థితులు వేరు. ఇప్పుడు వేరు అని లెక్కలు వేసుకుంటున్నారు. అప్పుడు వచ్చిన సింపతీ ఇప్పుడు రాకపోవచ్చన్న గణాంకాలతో సహా కొందరు చెబుతున్నారు. అంజనం వేసి మరీ చూడాల్సిన అవసరం లేదని, ప్రజలతో పాటు క్యాడర్ కూడా ఈసారి జగన్ వెంట నడిచే అవకాశం లేకపోవచ్చన్న ధీమా వారిలో కనపడుతుంది. జగన్ కేసులు చివరి దశకు చేరుకున్నాయి. అనేక కేసులు ఆయనను ఇబ్బంది పెట్టే విధంగా ఉన్నాయి.ఆ కేసులు న్యాయపరంగా నిలబడతాయా? లేదా? అన్నది పక్కన పెడితే కొంతకాలం జైలు జీవితం జగన్ గడపక తప్పదని అంటున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు యాభై మూడు రోజుల పాటు స్కిల్ డెవలప్ మెంట్ కేసులో రాజమండ్రి జైలులో ఉన్నారు. జగన్ ను జైలుకు పంపడంలో భాగంగానే ఈ రాజీనామాలంటూ పెద్దయెత్తున సోషల్ మీడియాలో చర్చ జరుగుతుంది. జగన్ పక్కన ఉన్న వారిని ముందు బయటకు పంపి, ఒంటరిని చేసిన తర్వాత జగన్ ను జైలుకు పంపితే రాజకీయంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురు కావన్న భావనలో ఉన్నారు. పార్టీని లీడ్ చేసే వారిని ఒక్కొక్కరిని పార్టీ నుంచి బయటకు పంపి తర్వాత జగన్ ను జైలు కు పంపాలన్న భావన కనపడుతుందని వైసీపీ సీనియర్ నేత ఒకరు వ్యాఖ్యానించారు. అయితే జనంలో వచ్చే సానుభూతి వెల్లువను ఎవరూ ఆపలేరంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. జగన్ జైలుకెళితే ఏపీలో రాజకీయ ముఖచిత్రం మారిపోతుందన్న అంచనాలు కూడా సోషల్ మీడియాలో పెద్దయెత్తున వినిపిస్తున్నాయి ఏపీలో బీజేపీ, జనసేన పార్టీ బలం పెంచుకోవడానికి ఇది ఒక మార్గమని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఇది కూటమి పార్టీలోని బీజేపీ ఆడుతున్న గేమ్ లో భాగమేనంటూ కొందరు పోస్టింగ్ లు పెడుతున్నారు. ఢిల్లీ స్థాయిలో జరుగుతున్న గేమ్ లో భాగంగానే విజయసాయిరెడ్డి రాజీనామా చేశారంటూ అనేక మంది అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ సెగ కేవలం జగన్ తోనే ఆగిపోదని, చంద్రబాబు పార్టీ కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కొందరు టీడీపీ సానుభూతి పరులు నెట్టింట సూచిస్తున్నారు. ఢిల్లీ టీం ను గుడ్డిగా నమ్మితే అంతకంటే పెద్ద జోక్ మరేదీ ఉండదని, దేశంలో జరుగుతున్న పరిణామాలను చూసైనా చంద్రబాబు జాగ్రత్తలు పాటించాలని పలువురు ఇప్పటికే తమ సూచనలు అందచేస్తున్నారు. మొత్తం మీద ఏపీలో ఏదో జరుగుతుందన్నది మాత్రం తెలుస్తుంది. కానీ అది ఏంటన్నది మాత్రం ఎప్పటికప్పుడు సస్పెన్స్ గానే కొనసాగుతుంది.

# ఎవరిది పై చేయి... లోకేష్ వర్సెస్ పవన్





విజయవాడ, జనవరి 27, ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. ఒక ఏడాది ఉన్న తీరుగా మరొక ఏడాది ఉండే అవకాశం లేదు. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన ఏడాది సమయంలోనే అనేక విషయాలు రాజకీయంగా చోటు చేసుకున్నాయి. ఉప ముఖ్యమంత్రి పదవిని లోకేష్ కు ఇవ్వాలంటూ డిమాండ్ పెద్ద సౌండ్ పార్టీ నేతల నుంచి వినిపించడం, దానిని చంద్రబాబు స్వయంగా ఆఫ్ చేయడంతో కొంత మేరకు వివాదం సద్దుమణిగిందనే అనుకోవాలి. ఎందుకంటే ఈ నినాదం సద్దుమణగడం తాత్కాలికమేనని అందరికీ తెలుసు. ఎందుకంటే నారా లోకేష్ ను ప్రతి టీడీపీ కార్యకర్త తమ భవిష్యత్ నేతగానే భావిస్తున్నారు. అలాగే ఎప్పటి నుంచో చూస్తున్నారు. అయితే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్నంత కాలం అది జరగదన్నది కూడా పార్టీ నేతలకు తెలుసు. ఎందుకంటే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఒకే వర్గానికి చెందిన వారికి ఇచ్చే సంప్రదాయం ఆంధ్రప్రదేశ్ లో లేకపోవడమే. పవన్ కల్యాణ్ కూడా అగ్రకుల సామాజికవర్గమే కావడంతో మరో ఉప ముఖ్యమంత్రి పదవి మాత్రం మరో అగ్రకులానికి ఇచ్చే అవకాశం లేదు. అందుకు చంద్రబాబు సుతారమూ అంగీకరించరు. అందుకే ఆ నినాదాన్ని ఆదిలోనే చంద్రబాబు సమర్థవంతంగా తుంచి వేయగలిగారు. అయితే ఎవరూ కాదనలేని వాస్తవం మాత్రం చంద్రబాబు తర్వాత పార్టీ పగ్గాలు చేపట్టేది లోకేష్ మాత్రమేనని అందరూ ఆ నినాదాన్ని అందుకున్నారన్నది అందరికీ తెలిసింది.. మరోవైపు పవన్ కల్యాణ్ కూడా ఈ ప్రతిపాదనకు ఒప్పుకునే అవకాశం లేదు. ఎందుకంటే రాజకీయాల్లో చంద్రబాబు తన కంటే చాలా సీనియర్. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబుతో పవన్ కల్యాణ్ తనను తాను పోల్చుకోను కూడా పోల్చుకోరు. అందుకే శాసనసభ సాక్షిగా పవన్ కల్యాణ్ మరో పదేళ్ల పాటు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకున్నారు. మరో ఉప ముఖ్యమంత్రి పదవిని వేరొకరికి ఇస్తే తన అభిమానులతో పాటు, సొంత సామాజికవర్గం నుంచి కూడా ఆయన పట్ల వ్యతిరేకత వ్యక్తమవుతుంది. అందుకే ఈ విషయంలో మౌనంగా ఉన్న పవన్ కల్యాణ్ చంద్రబాబు చేతనే ఆ నినాదాన్ని తాత్కాలికంగా ఆపగలిగారు. అయితే ఇద్దరూ వయసులో చిన్న వారే. రాజకీయంగా ఇద్దరికీ భవిష్యత్ ఉంది. రెండు పార్టీలూ ఆంధ్రప్రదేశ్ లో కలసి పోటీ చేయాల్సిన అవసరాన్ని కూడా ఇద్దరూ గుర్తించాల్సి ఉంది. అదే సమయంలో ఇద్దరూ పోటీ పడితే విడిపోయి పడిపోతామని కూడా ఇద్దరికీ తెలియంది కాదు. అందుకే పట్టుబట్టరు. అలాగని పట్టువిడుపులకు పోరు. ఎవరి పంథా వారిదే. ఎవరి ఆలోచనలు వారివే. వీరిద్దరినీ సమతూకంగా రాజకీయంగా ముందుకు తీసుకెళ్లే బాధ్యత చంద్రబాబు చేతుల్లోనే ఉంది. చంద్రబాబు ఎవరి పక్షమో వహించే వీలు లేదు. అయితే ఇది దీర్ఘకాలంగా పనిచేయదని, భవిష్యత్ లో ఈ ఇద్దరి నేతల మధ్య పోటీ తప్పదన్న విశ్లేషణలు సోషల్ మీడియాలో బాగా వినపడుతున్నాయి. జనసేన నేతలు కూడా ఇదేరకమైన పోస్టింగ్ లు నెట్టింట వైరల్ అవుతున్నాయి...

==========================

# విజయసాయిరెడ్డి స్థానంలో నల్లారి...



తిరుపతి, జనవరి 27, ( ఆంధ్రప్రదేశ్ లో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. విజయసాయిరెడ్డి రాజీనామాతో ఆయన స్థానంలో ఎవరిని ఎంపిక చేస్తారన్న దానిపై చర్చ జరుగుతుంది. అయితే మెగాస్టార్ చిరంజీవి పేరు ప్రముఖంగా వినపడుతున్నా అది ప్రచారం మాత్రమేనంటున్నారు. చిరంజీవి రాజకీయాలకు దూరంగా ఉండాలనుకుంటున్నారు. ఆయన సినిమాలకు మాత్రమే పరిమితమవుతున్నారు. ఆయన మోదీతో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నంత మాత్రాన రాజకీయాల్లోకి తిరిగి ఎంట్రీ ఇచ్చినట్లు కాదని జనసేన ముఖ్యనేతలే చెబుతున్నారు. చిరంజీవి కూడా రాజ్యసభ పదవిని తీసుకునేందుకు ఇష్టంగా లేరు. అస్సలు రాజకీయాల జోకి రాకూడదని ఆయన బలంగా నిర్ణయించుకున్నారని మెగా ఫ్యాన్స్ చెబుతున్నారు అయితే విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన స్థానంలో మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అయితే చంద్రబాబు నాయుడు నుంచి కూడా పెద్దగా అభ్యంతర పెట్టకపోవచ్చని అంటున్నారు. చిత్తూరు జిల్లాలో నల్లారి, నారా కుటుంబాలు కలిస్తే వచ్చే ఎన్నికల్లోనూ అత్యధిక స్థానాలను సాధించవచ్చని, దీంతో పాటు రెడ్డి సామాజికవర్గంలోనూ సానుకూలత కూటమి పార్టీలకు లభిస్తుందన్న అంచనాతో ఆయనను ఎంపిక చేసే అవకాశాలున్నాయంటున్నారు. మొన్నటి ఎన్నికల్లో రాజంపేట నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయిన తర్వాత నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గత కొంతకాలం మౌనంగా ఉంటున్నారు. ఇటీవల ఆయన యాక్టివ్ కావడంతో హస్తిన నుంచి వచ్చిన సంకేతాలే కారణమని చెబుతున్నారు. విజయసాయిరెడ్డి రాజీనామా తన వల్లనే జరిగింది కాబట్టి తమకే కేటాయించాలని బీజేపీ పట్టుబట్టిందని, ఇప్పటికే చంద్రబాబు దృష్టిలో ఉందని, ఇటీవల అమరావతి లో జరిగిన హైలెవెల్ మీటింగ్ లోనే ఈ విషయం చర్చకు వచ్చినట్లు పార్టీ వర్గాల్లో గుసగుసలాడుతున్నాయి. కేంద్రంలో కీలకమైన నేతను విజయసాయిరెడ్డి గత కొంత కాలం కలిసినప్పుడే రాజీనామా ఫిక్స్ అయిపోయిందంటున్నారు. అయితే వెనువెంటనే కాకుండా రాజీనామా నిర్ణయాన్ని కొంత ఆలస్యంగా విజయసాయిరెడ్డి వెల్లడించారని అంటున్నారు. ఈ స్థానంలో నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పేరు దాదాపు ఖాయమయినట్లేనని అంటున్నారుచంద్రబాబు కూడా అందుకే చిత్తూరు జిల్లా నుంచి మంత్రి లేకుండా తన కేబినెట్ ను విస్తరించడం కూడా అందుకు కారణమని చెబుతున్నారు. నల్లారి కుటుంబాన్ని పక్కనపెట్టారంటే అప్పుడే కొందరు సందేహించారు. అన్నదమ్ముల్లో ఒకరికి మంత్రి పదవి లభిస్తే మరొకరికి రాజ్యసభ పదవి దక్కదని భావించి పదవులకు దూరంగా ఉన్నారన్న టాక్ కూడా వినపడుతుంది. నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని 2014 టీడీపీ అధికారంలో ఉన్నప్పుడే పార్టీలో చేరిన వెంటనే నామినేటెడ్ పదవిని ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ పదవికి రెడ్డి కోటాలో నల్లారిని ఎంపిక చేస్తారన్న టాక్ బలంగా వినిపిస్తుంది. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని చిరుత మృతి

నెల్లూరు

నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం సింగణపల్లి వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ చిరుత పులి మృతి చెందింది. విజయవాడ జాతీయ రహదారిపై వచ్చిన చిరుతను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. తీవ్ర గాయాలతో గంట పాటు కొట్టుమిట్టు లాడిందని పలువురు వాహన దారుల సమాచారం. చిరుతకు భయపడి ఎవరూ దగ్గరికి పోకపోవడం, సరైన సమయంలో అటవీ శాఖ అధికారులకు సమాచారం లేకపోవడంతో వైద్యం అందకుండా చిరుత మృతి చెందింది.

## బస్సు బోల్తా.. 15 మందికి గాయాలు

కడప జనవరి 27,

దువ్వూరు మండలం గుడిపాడు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వస్తున్న బస్సు అదుపుతప్పి డివైడర్ను ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 15 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. హైదరాబాద్ నుంచి చిత్తూరు వెళ్తుండగా ఈ బస్సుకు ప్రమాదం జరిగింది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జిల్లాలో ఆ నేతల చూపు బీజేపీ వైపు

**బిఆర్ ఎస్ అది నాయకత్వంపై సన్నగిల్లుతున్న ఆశలు**

**- త్వరలో ఉమ్మడి కార్యచరణ అంటూ జోరుగా ప్రచారం...**

**- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎవరున్నా వారికి లాభామే...**

పెద్దపల్లి జనవరి 27,

ఓడలు బళ్ళు... బళ్ళు ఓడలవుతాయానే నానుడి వట్టిగా పుట్టలేదనిపిస్తున్నది బిఆరెఎస్ నాయకులను చూస్తుంటే... ఉద్యమం కోసం పుట్టిన తెలంగాణ రాష్ట్ర సమితి కాస్త తెలంగాణ రాష్ట్రం సిద్దించాక, పార్టీగా మారింది. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ప్రజల మధ్యలో పదేళ్లు పాలన చేసింది. అయితే ఉద్యమ సమయంలో దేనికోసం పోరాటం చేశారో నాయకులు పదవులు వచ్చిన తర్వాత పూర్తిగా మరిచిపోయారు. దీంతో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ప్రదర్శించిన విజ్ఞతకు రాజకీయ మేధావులు విస్తు పోయారు. ప్రజలు తలుచుకుంటే దేనికైనా సిద్దమే అనే సంకేతాన్ని ప్రస్తుత ప్రభుత్వానికి తెలియ జెప్పారు. ఇక అసలు విషయం లోకి వస్తే మళ్ళీ వచ్చే ఎన్నికల నాటికి రాజు ఎవరో బంటు ఎవరో తెలియని పరిస్థితి బీ ఆర్ ఎస్ పార్టీలో నెలకొంది. మొదట్లో పార్టీ నుండి పలువురు గెలిచిన ఎమ్మెల్యే అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వెళ్లినా, ఓడిపోయిన ఎమ్మెల్యేల పరిస్థితి ఎటూ పాలు పోవడం లేదు. ప్రస్తుతం కాంగ్రెస్ కు గట్టి పోటీగా ఉన్న బీజేపీ పార్టీ తమకు ప్రత్యామ్నాయంగా చేసుకోవాలనే ఆలోచనలో మాజీలు ఉన్నట్లు ప్రచారం జోరుగా సాగుతున్నది. అయితే ఇప్పటికే బిజిపిలో అంతర్గత పోరు కాస్త బయటకు పొక్కడంతో ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నట్లు సమాచారం. ఎలాగు కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండగా బిఆరెఎస్ మాజీ ఎమ్మెల్యేలు ఆ పార్టీలోని కీలక నేతలతో మంతనాలు కొనసాగుతున్నా యానే సంకేతాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో అయితే మున్ముందు ఏమైనా పదవులు దక్కే అవకాశాలు ఉంటాయని, ఆ తర్వాత పట్టించుకునే నాథుడు ఉండరని వారి కింది స్థాయి నాయకులు కూడా సూచిస్తుండటం గమనార్హం. ఇప్పటికి బిఆరెఎస్ నుండి గెలిచిన ఎమ్మెల్యేలు మరి కొంతమంది కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సమాలోచనలు సాగుతున్నాయని జాతీయ మీడియాలో కథనాలు వస్తూనే వున్నాయి. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు అంశంలో బిఆరెఎస్ నేతలకు చుక్కెదురయ్యిందనే చెప్పాలి. దింతో మిగతా వారికి కూడా బలం చేకూరినట్లయ్యింది. గెలిచిన ఎమ్మెల్యేలకు నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే సీఎంను కలవక తప్పని పరిస్థితి. పట్టుమంటే కప్పకు కోపం విడవమంటే పాముకు కోపంలా మారింది వీరి పరిస్థితి. ఇక తప్పని పరిస్థితుల్లో పార్టీ మారడమే శరణ్యం అనుకుంటున్నారు మరి కొంతమంది ఎమ్మెల్యేలు. ఇప్పటికే బిఆరెఎస్ అధినేతలపై పలు అవినీతి ఆరోపణలతో విచారణలు సాగుతున్నాయి. దీంతో పాలు పోని కింది స్థాయి నాయకులు, మాజీలు తమ తట్టాబుట్టా సదురుకునే ప్రయత్నంలో నిమగ్నమాయ్యారనే ప్రచారం జోరందుకున్నది... వీరి ప్రయత్నాలు ఏమేరకు సఫలం అవుతాయో వేచి చూడాలి.

## న్యూయార్క్ లో నైటా ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

### పెద్ద సంఖ్యలో హాజరైన తెలుగు ప్రవాసులు

న్యూ యార్క్ జనవరి 27

గుండెల నిండా దేశభక్తిని నింపుకున్న ప్రవాస తెలుగువారు న్యూయార్క్ తెలంగాణ తెలుగు సంఘం (నైటా) ఆధ్వర్యంలో 76వ గణతంత్ర వేడుకలు జరుపుకున్నారు. స్థానిక హిక్స్ విల్లే హిందూ టెంపుల్ లో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా న్యూయార్క్ కాన్సులేట్ జనరల్ నుంచి పబ్లిక్ ఎఫైర్స్ కాన్సుల్ శ్రీమతి ప్రజ్ఞా సింగ్ హాజరయ్యారు.

ఉత్సవాల్లో పాల్గొని నైటా కుటుంబ సభ్యుల సమక్షంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.

పెద్ద సంఖ్యలో హాజరైన తెలుగువారి మధ్య రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందని, అమెరికాలో స్థిరపడినా ప్రతీ భారతీయుడి గుండెల్లో దేశభక్తి అణువణువునా ఉంటుందని ఆమె అన్నారు.

కార్యక్రమానికి హాజరైన చిన్నారులు దేశభక్తితో కూడిన పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి అలరించారు. అందరు చిన్నారులకు నైటా అధ్యక్షురాలు వాణి ఏనుగు ప్రశంసా పత్రాలను అందించారు.

న్యూయార్క్ యూనివర్సిటీ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ ప్రొఫెసర్ రాజశేఖర్ వంగపాటి ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. అమెరికాలో ఎదుగుతున్న భారతీయ చిన్నారులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, దేశ ప్రతిష్ఠను ఇనుమడించటంలో వీరి పాత్ర రానున్న రోజుల్లో మరింతగా పెరగాలని ఆకాంక్షించారు.

నైటా కార్యవర్గ సభ్యులు, వారి కుటుంబాలు, న్యూయార్క్, న్యూజెర్సీ తదితర ప్రాంతాల్లో ఉన్న తెలుగువారు, తెలంగాణ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై రిపబ్లిక్ డే వేడుకలను విజయవంతం చేశారు. నైటా వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ ఏనుగు సమన్వయకర్తగా, వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## కలెక్టర్ స్టెప్పులదిరాయి?

మచిలీపట్నం జనవరి 27

కానీ ఈ కలెక్టర్ గారు మాత్రం ఉదయం దేశ భక్తి సేవలో తరించి.. సాయంత్రం డ్యూయెట్ సాంగ్స్ కు డ్యాన్స్ వేసి జిల్లా అధికారులను అలరించడం చర్చనీయాంశంగా మారింది..రిపబ్లిక్ డే సందర్భంగా ఆదివారం సాయంత్రం కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తన క్యాంప్ కార్యాలయంలో జిల్లా అధికారులకు 'ఎట్ హోం ' పేరిట తేనేట్ విందు ఇచ్చారు..ఈ వేడుకల్లో కలెక్టర్ బాలాజీ దంపతులు పలు డ్యూయెట్ సాంగ్స్ కు స్టెప్పులు వేశారు. కలెక్టర్ దంపతుల డ్యాన్స్ కు జిల్లా అధికారులు మైమరచిపోయారు. వాళ్లు కూడా కలెక్టర్ తో కలిసి ఆడిపాడారు. సమాచార శాఖాధికారులు ఫోటోలు, వీడియోలు తీసినా మీడియాకు రిలీజ్ చేయలేదు. కానీ జిల్లా అధికారుల్లోనే కొంత మంది కలెక్టర్ దంపతుల డ్యాన్స్ వీడియోలను లీక్ చేశారు.ఇప్పుడు ఆ వీడియోలు కాస్త సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

## మహిళను నడిరోడ్డుపై జుట్టు పట్టి ఈడ్చి కెళ్లిన తోటి మనుషులు

విశాఖ జనవరి 27

విశాఖలో దారుణం జరిగింది. ఏ తప్పు చేసిందో ఏమోగానీ ఓ మహిళను ముగ్గురు వ్యక్తులు జుట్టు పట్టుకుని మరీ నడిరోడ్డుపై ఈడ్చుకెళ్లారు. వివరాల్లోకి వెళ్తే.. మధురవాడ పీఎం పాలెంలోని మిథులపురి వుడా కాలనీలో టిఫిన్ బండి నిర్వహిస్తోన్న ఓ మహిళపై.. పక్కనే ఉన్న దుకాణదారులు కిరాతకం గా ప్రవర్తించారు. ఆమెను కొద్ది దూరం నడిరోడ్డుపై జుట్టు పట్టుకుని ఈడ్చు కెళ్లారు. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్గా మారాయి. కాగా, ఈ ఘటనపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. తిరిగి తననే బెదిరిస్తు న్నారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. ఎలాంటి విచారణ కూడా చేయకుండానే ఇరు వర్గాలపైనా ఎఫ్ఐఆర్లు నమోదు చేసి చేతులు దులుపుకొన్నారని వాపో యింది. హోటల్ సమయం మించి నిర్వహిస్తున్నందున తనపై కేసు నమోదు చేస్తామని పోలీసులు బెదిరిస్తున్నారని ఆరోపించింది. కేసును రాజీ చేసుకోవా లంటూ ఒత్తిడి తెస్తున్నారని తెలిపింది. ఈ క్రమంలో పోలీసులపై సీపీకి ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతోంది. కాగా, ఈ ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది

## ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఆత్మహత్య

పెద్దపల్లి జనవరి 27

కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టంపేట లో విషాదం నెలకొంది. ఇందిరమ్మ ఇళ్ల లిస్ట్ లో పేరులేదని పురుషోత్తం ప్రభాకర్ ఆత్మహత్య చేసుకున్నాడు. తమకు న్యాయం జరగలేదని ప్రభాకర్ మనస్తాపం చెందాడు. దాంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రభుత్వం న్యాయం చేయాలని కుటుంబసభ్యులు ఆందోళన కు దిగారు. ..

## ఎస్సీ బాయ్స్ హాస్టల్లో విద్యార్థి మృతి

వనపర్తి జనవరి 27

వనపర్తి జిల్లా గోపాల్ పేట మండల కేంద్రంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్లో ఉంటూ 8వ తరగతి చదివే భరత్ అనే విద్యార్థి మృతి చెందాడు. ఉదయం హాస్టల్లో ఫిట్స్ రావడంతో తోటి విద్యార్థులు వనపర్తి హాస్పిటల్కు తరలించగా, భరత్ అప్పటికే మృతి చెందాడని డాక్టర్లు తెలిపారు. 4 నెలల క్రితం తండ్రి చనిపోగా, చిన్న వయసులో భరత్ చనిపోవడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ఆ మంత్రులు ఎవరు...

గుంటూరు, జనవరి 27, ఆంధ్రప్రదేశ్ లో మంత్రులకు చెమటలు పట్టించే వార్త ఇది. ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యాలయం నుంచి మంత్రుల పనితీరుపై నివేదిక ఇవ్వాలని ఆదేశాలు అందాయి. అధికారులు ఈ నివేదికను తయారు చేసి పంపాలని కోరడంతో మంత్రుల గుండెల్లో గుబులు బయలుదేరింది. గత కొన్ని మంత్రి వర్గ సమావేశాల నుంచి చంద్రబాబు తమ పనితీరుపై నివేదికలు ఇవ్వాలని పదే పదే చంద్రబాబు కోరుతున్నారు. అయితే ముగ్గురు మంత్రులు మినహా ఎవరూ నివేదికలు అందించలేదు. దీంతో స్వయంగా ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. మంత్రుల పనితీరుపై తమ కార్యాలయానికి వెంటనే నివేదిక పంపాలని ముఖ్యమంత్రి కార్యాలయం కోరింది ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు తన మంత్రివర్గంలో తొలిసారి సీనియర్లను పక్కన పెట్టి యువతకు ప్రాధాన్యత కల్పించారు. అయితే ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఏడు నెలలు గడుస్తుండటంతో వారి పనితీరును అధ్యయనం చేయాలని చంద్రబాబు నిర్ణయించారు. పనితీరు ఆధారంగానే మంత్రి పదవిలో వారిని కొనసాగించాలా? లేదా? అన్ననిర్ణయం కూడా తీసుకోనున్నారు. అనేక విషయాల్లో మంత్రులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుండటం చంద్రబాబు దృష్టికి వచ్చింది. దీంతో పాటు కొందరు మంత్రులు తమకు అప్పగించిన శాఖలపై పట్టు సాధించకపోవడంతో పాటు జిల్లాల్లోనూ కూటమి నేతల మధ్య విభేదాలను చక్కబెట్టడంలో విఫమయ్యారన్న అభిప్రాయంతోనే చంద్రబాబు ఈ నివేదికను కోరినట్లు సమాచారం. ఏడు నెలల కాలంలో... ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి గత జులై నుంచి డిసెంబర్ వరకు మంత్రుల పనితీరుపై నివేదికలు పంపాలని ఆదేశాలు జారీ అయ్యాయి. మంత్రులు పాల్గొన్న అధికారిక కార్యక్రమాలతో పాటు శాఖాపరంగా అమల్లోకి తెచ్చిన సంస్కరణలు, ఇతర నిర్ణయాల అమలు, పరిశీలనలో ఉన్న ప్రతిపాదనలు వంటి వాటిపై ఆరు నమూనాల ద్వారా పంపాలని ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఒకే మంత్రి పర్యవేక్షిస్తున్న శాఖలు, ఒకటి కంటే ఎక్కువగా ఉంటే అందుకు తగ్గట్లు విడిగా సమాచారం ఇవ్వాలని ప్రభుత్వం సూచించింది. రిపోర్టుల ఆధారంగా మంత్రుల పనితీరుకు చంద్రబాబు రేటింగ్ ఇవ్వనున్నారు. గత రెండు కేబినెట్ మీటింగ్ లలోనూ మంత్రుల పనితీరుపై నివేదిక ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు చేసినా పట్టించుకోకపోవడంతో తాజాగా ఆదేశాలను ప్రభుత్వం నుంచి రావడంతో మంత్రుల్లో గుబులు బయలుదేరింది. మంత్రులు స్వయంగా నివేదిక ఇవ్వకపోవడంతో ప్రభుత్వం నుంచే ఆయా శాఖలకు నేరుగా సీఎంవో ఆదేశాలు జారీ చేసింది.

## హుస్సేన్ సాగర్ ఘటన బాధితులను పరామర్శించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్

హుస్సేన్ సాగర్ లో బోట్లకు మంటలు వ్యాపించిన ఘటనలో గాయపడిన వారిని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ నాయకులు సోమవారం ఉదయం పరామర్శించారు. ఘటనలో ఎనిమిది మందికి గాయాలు అయ్యాయి. మరోకరి పరిస్థితి విషమంగా వుంది.కేంద్ర మంత్రి హారతి ఇస్తున్న టైములో పాటకాలను పేల్చడానికి సిబ్బంది చేసారు. రెండు బోట్లలలో పటాకులు పెల్చుతుండగా నిప్పు రవ్వలు ఎగసిపడ్డాయి. దాంతో మంటలు ఒక్కసారిగా చెలరేగాయి. గాయాలు అయిన కొంతమంది ని యశోద హాస్పిటల్ కి మరికొంత మందిని గాంధీ హాస్పిటల్ కి, సరోజినీ హాస్పిటల్ కి తరలించారు. తూర్పు గోదావరి కి చెందిన గణపతికి తీవ్ర గాయాలయ్యాయి. గణపతి శరీరం 80 శాతం కాలిపోయినట్లు వైద్యులు చెప్తున్నారు. అంబర్పేట్ కి చెందిన చింతల కృష్ణ, హుజురాబాద్ కు చెందిన సాయి కి స్వల్ప గాయాలు అయ్యాయి. మరి కొంత మందికి ఐదు నుంచి పది శాతం శరీరం కాలినట్లు సమాచారం. ముగ్గరి కండల్లో నిప్పు రవ్వలు పడటంతో మెహది పట్నంలోని సరోజినీ దేవి ఆసుపత్రిలో లో చికిత్స అందిస్తున్నారు

# కొందరు సైలెంట్... మరి కొందరు నిష్క్రమణ... వైసీపీలో ఏం జరుగుతోంది..

నెల్లూరు, జనవరి 27, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో రాజీనామాల పరంపరకొనసాగుతోంది. కీలక నేతలు పార్టీకి గుడ్ బై చెబుతున్నారు. ఈ విషయంలో పార్టీ అధిష్ఠానం సైలెంట్ ఉ ందన్న విమర్శలు వస్తున్నాయి. కష్టాల్లో ఉంటే పార్టీ తమను పట్టించుకోవడంలేదని వలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాభవం... 11 సీట్లకే పరిమితమవ్వడం వైసీపీని కోలుకోలేని దెబ్బతీసింది. 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయిన గ్రాఫ్ ను చక్కదిద్దే పనులు వైసీపీ చేస్తుందా? అంటే లేదనే చెప్పాలి. ఇక తాజా పరిస్థితులు చూస్తుంటే మళ్లీ ఎన్నికల సమయానికి అసలు పార్టీలో ఎవరుంటారో? లేరో? అనే సందేహం కలుగుతుంది. ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీలో కీలక నేతలంతా సైలెంట్ అవ్వడం, ఒక్కొక్కరిగా పార్టీని వీడుతుండటంతో...పార్టీ పరిస్థితిపై అంతర్గత చర్చ మొదలైందని సమాచారం.వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు అత్యంత సన్నిహితుడు విజయసాయిరెడ్డి వైసీపీని వీడడం, రాజకీయాలకు గుడ్ బై చెప్పడం..ఆ పార్టీకి అతిపెద్ద దెబ్బ. ఆయన తర్వాత ఇంకెంత మంది పార్టీని వీడుతారో? అనే సందేహాలు మొదలయ్యాయి. వైసీపీలో ఒకప్పుడు విజయసాయి రెడ్డి నెంబర్ 2గా ఉండేవారు.పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శిగా, చాలా కీలకంగా వ్యవహరించారు. 2019 ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించడానికి విజయసాయిరెడ్డి కూడా ఒక కారణంగా చెబుతారు. వైఎస్ జగన్ కుటుంబానికి చాలా సన్నిహితుడైన విజయసాయిరెడ్డి సడెన్ గా రాజకీయాలకు గుడ్ బై చెప్పడం వెనుక పెద్ద కారణమే ఉందనే ప్రచారం జరుగుతోంది.మాజీ మంత్రులు బాలినేని శ్రీనివాసరెడ్డి, అవంతి శ్రీనివాస్, భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంథి శ్రీనివాస్, మాజీ ఐఏఎస్ ఇంతియాజ్ , వాసిరెడ్డి పద్మ... ఒక్కొక్కరిగా కీలక నేతలు వైసీపీకి గుడ్ బై చెబుతున్నారు. బయట నుంచి ఒత్తిళ్లు, పార్టీలో పరిస్థితులతో వీరంతా వైసీపీని వీడినట్లు తెలుస్తోంది.వైసీపీ రాజ్యసభ ఎంపీలు ఆర్. కృష్ణయ్య, బీద మస్తాన్ రావు, మోపిదేవి వెంకటరమణ తమ పదవులు, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి వేరే పార్టీల్లో చేరిపోయారు. రాజ్యసభలో 2024 ఎన్నికల సమయానికి 11 ఎంపీ సీట్లు ఉన్న వైసీపీ బలం క్రమంగా తగ్గుతోంది. విజయసాయి రెడ్డి రాజీనామాతో రాజ్యసభలో వైసీపీ ఎంపీల సంఖ్య 7కు తగ్గింది. త్వరలో మరికొంద మంది విజయసాయిరెడ్డి బాటలో నడుస్తారని తెలుస్తోంది.వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, పవన్ కల్యాణ్ పార్ట్ టైమ్ పొలిటీషియన్స్ అని వైఎస్ జగన్ విమర్శలు చేశారు. వారికి రాష్ట్రంలో కనీసం సొంత ఇల్లు లేదని, హైదరాబాద్ నుంచి రాజకీయాలు చేస్తు?న్నారని విమర్శించారు. వారు ప్రజలకు అందుబాటులో ఉండరని సెటైర్లు వేశారు. అయితే వైసీపీ ఓటమి తర్వాత జగన్ కూడా అదే బాటలో నడుస్తున్నారు. ఆయన తరచూ బెంగళూరు వెళ్లిపోతున్నారు.పార్టీ క్యాడర్, కీలక నేతలకు అందుబాటులో ఉండడంలేదనే విమర్శలు వస్తున్నారు. సంక్రాంతి తర్వాత ప్రజల్లోకి వెళ్తానన్న వైఎస్ జగన్.. ఇంకా తన పర్యటనపై స్పష్టత ఇవ్వలేదు. వైసీపీ కనీసం ప్రతిపక్షంగా కూడా పనిచెయ్యట్లేదనే విమర్శలు వస్తున్నాయి. అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనకపోవడం, ప్రధాన సమస్యలపై స్పందించకపోవడం, మీడియాకు ముఖం



చాటేయ్యడంతో పార్టీని మరింత బలహీనం చేస్తున్నాయని విశ్లేషకులు అంటున్నారు.వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు మైక్ కనిపిస్తే ప్రతిపక్షంపై విరుచుకుపడే నేతలంతా ఒక్కసారిగా సైలెంట్ అయిపోయారు. కొడాలి నాని, జోగి రమేష్, పేర్ని నాని, సజ్జల రామకృష్ణారెడ్డి, ఆర్కే రోజా, అంబటి రాంబాబు..ఇలా కీలక నేతలంతా మౌనం వహిస్తు?న్నారు. అంబటి రాంబాబు, ఆర్కే రోజా అడపాదడపా మీడియా ముందుకు వస్తున్నా...గతంలో ఉన్నంత వాడి, వేడి వీరి వ్యాఖ్యల్లో కనిపించడంలేదు..కొడాలి నాని, జోగి రమేష్, పేర్ని నాని అయితే పూర్తిగా సైలెంట్ అయ్యారు. పార్టీలో పరిస్థితులను అధిష్ఠానం నిశితంగా పరిశీలిస్తుందని ఆ పార్టీ నేతలు అంటున్నారు. త్వరలోనే జగన్ రంగంలోకి దిగుతారని పార్టీ నేతలు అంటున్నారు. జగన్ విదేశాల నుంచి తిరిగి రాగానే పరిస్థితులను చక్కదిద్దుతారని చెబుతున్నారు.

# నాగసాధువులు ఎక్కడ నుంచి వస్తారు... ఎక్కడికి వెళతారు

లక్నో, జనవరి 27, ( యాగ్రాజ్లో నిర్వహించే మహా కుంభమేళా ఫిబ్రవరి చివరి వరకు కొనసాగుతుంది. మహా కుంభమేళా 2025 జనవరి 13 నుండి ఫిబ్రవరి 26 వరకు నిర్వహించబడుతుంది. ఈ సమయంలో వివిధ ముఖ్యమైన స్నాన తేదీలకు ప్రత్యేక మతపరమైన ప్రాముఖ్యత ఉంటుంది. ఈ తేదీలలో భక్తులు ఆచరించే స్నానాన్ని అమృత స్నాన్ అంటారు. కానీ మహా కుంభ మేళాలో ఉన్న వేలాది మంది నాగ సాధువులు కుంభమేళా తర్వాత ఎక్కడికి వెళతారు అని ఎప్పుడైనా ఆలోచించారా?..మహా కుంభమేళాలో ప్రతిరోజూ దాదాపు 50 లక్షల మంది భక్తులు స్నానాలు ఆచరిస్తున్నారు. ఇప్పటివరకు 11 కోట్లకు పైగా ప్రజలు సంగంలో స్నానం చేశారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. నివేదికల ప్రకారం, స్నానం చేసే వారి సంఖ్య ప్రతిరోజూ పెరుగుతోంది. పౌష పూర్ణిమ నాడు మొదటి స్నానం నాడు 1 కోటి 75 లక్షలకు పైగా ప్రజలు స్నానం చేశారు. మరోవైపు, మకర సంక్రాంతి నాడు 3 కోట్ల 50 లక్షలకు పైగా ప్రజలు అమృత స్నానం ఆచరించారు..నాగ సాధువులు సనాతన ధర్మాన్ని పాటించేవారు. వీరిని అఖారా అని పిలుస్తారు. ఈ సాధువులు నగ్నంగా ఉన్నారు. వారు బట్టలు లేకుండా జీవించడం తను ప్రాపంచిక కోరికలను త్యజించాడనడానికి ప్రతీక. నాగ సాధువులు గంగా, యమునా, సరస్వతి సంగమంలో స్నానం చేయడం ద్వారా తమ ధ్యానాన్ని మరింత శక్తివంతం చేసుకుంటారు. వారి జీవితం తపస్సు, ధ్యానం, మోక్ష సాధనకు అంకితం చేయబడింది. నాగ సాధువులు రోజంతా ధ్యానం , సాధనలో గడుపుతారు. ముఖ్యంగా స్నానం , పద్మాసనాలతోనే సమయం గడిచిపోతుందిఇప్పుడు ప్రశ్న ఏమిటంటే కుంభమేళా తర్వాత నాగ సాధువులు ఎక్కడికి వెళతారు. కుంభమేళా తర్వాత, నాగ సాధువులు తపస్సు కోసం తిరిగి వస్తారు. వారు దేశంలోని కొన్ని రాష్ట్రాలను ఎక్కువగా ఇష్టపడతారు. సాధారణంగా కుంభమేళా తర్వాత, నాగ సాధువులు ప్రయాగ్రాజ్, నాసిక్, హరిద్వార్, ఉజ్జయిని వంటి ప్రధాన పుణ్యక్షేత్రాలలో నివసిస్తారు. ఇవి ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, హిమాచల్, ఉ త్తరాఖండ్ , మధ్యప్రదేశ్, రాజస్థాన్లలో ఎక్కువగా కనిపిస్తాయి. నాగ సాధువులు చాలా అరుదుగా చూస్తారు, కారణం వారు ఏకాంతంగా జీవించడానికి , తపస్సు చేయడానికి ఇష్టపడతారు. నాగ సాధువులు శివుని గురించి తపస్సు చేస్తారు..



వారు ఆయన భక్తులు. దేశంలో ఒకే ఒక్క కుంభమేళాలో మాత్రమే ఇంత పెద్ద సంఖ్యలో నాగ సాధువులు ఒకచోట చేరుతారు. ఇక్కడ దీక్ష తీసుకున్న తర్వాత వారు తిరిగి వెళ్లిపోతారు.

### 32 సల్వా జుడుం లో పని చేస్తున్నాడని గిరిజనుడిని హతమార్చిన మావోయిస్టులు

బీజాపూర్ జి

బీజాపూర్ జిల్లా భైరంగఢ్ పోలీస్ స్టేషన్ పరిధి లోని కేశముండి సొండీ గ్రామం లో సల్వాజుడుంలో పని చేస్తున్నాడని ఆరోపిస్తూ మావోయిస్టు లు ఆదివారం రాత్రి 7 గంటలకు ఇంట్లోకి ప్రవేశించి గొడ్డలితో అతి కిరాతకంగా నరికి చంపారు. సీపీఐ-మావోయిస్ట్ భైరాఘఢ్ ఏరియా కమిటీ తో జారీ చేసిన కరపత్రాన్ని అక్కడే వదిలి వెళ్లారు. అందులో సాల్వాజుడుం లో కేశముండి పని చేస్తూ మావోయిస్టు ల ఆచూకీ పోలీసులకు చెబుతున్నాడని అందుకే హతమార్చామని పేర్కొన్నారు. మావోయిస్టులకు ఎవరు వ్యతిరేకంగా ప్రవర్తించినా ఎవరికయినా ఇదే గతి పడుతుందని హెచ్చరించి వెళ్లారు. ఈ ఘటనతో ఆ గ్రామం తో పాటు చుట్టు ప్రక్క గ్రామాలలో భయందోళన వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న భైరంఘర్ పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు. జిల్లాలో నిర్వహిస్తున్న మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లో పోలీసులు నిరంతరం విజయం సాధించడంతోపాటు కోర్ ఏరియాలో కొత్త భద్రతా శిబిరాన్ని నిర్మించడం వల్ల మావోయిస్టు పార్టీ చాలా నష్టపోయిందని అందుకే ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని పోలీసులు అంటున్నారు.

## కరీంనగర్ లో రియల్ ఆశలు,,,

కరీంనగర్, జనవరి 27,రియల్ ఎస్టేట్ వ్యాపారం రోజు రోజుకూ పుంజుకుంటోంది. ఒకప్పుడు వేలల్లో పలికిన భూముల ధరలు మొన్నటి వరకు లక్షలు, కోట్లు పలికాయి. దీంతో చాలా మంది భూమిపై పెట్టిన పెట్టుబడి ఏడాది రెండేళ్లకే రెట్టింపు కావడంతో చాలా మంది రియల్ ఎస్టేట్లో పెట్టుబడి పెట్టారు. అయితే ఏడాది కాలంగా రియల్ వ్యాపారం బాగా తగ్గింది. గతంలో లక్షలు పెట్టి కొన్న భూములు అమ్ముడు పోకపోవడంతో పెట్టుబడులు స్ట్రక్ అయ్యాయి. అయితే రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ధర తక్కువగా ఉన్నప్పుడు పెట్టుబడి పెట్టి.. ధరలు పెరిగినప్పుడు అమ్మితే మంచి లాభాలు వస్తాయి. రియల్ ఎస్టేట్ ఎప్పుడూ ఒకే రకంగా ఉండదు. ప్రస్తుతం కరీంనగర్లో ఇదే పరిస్థితి ఉంది. ఏడాది క్రితం వరకు భారీగా ధర పలికిన భూములను ఇప్పుడు మార్కెట్లో కొనేవారు కరువయ్యారు. దీంతో పట్టుబడిదారులు ఆందోళన చెందుతున్నారు. అయితే ధర తక్కువ ఉన్నప్పుడు పెట్టుబడి పెట్టిన వారికి ఎలాంటి ఇబ్బంది లేదు. కానీ, ఇంకా పెరుగుతుందని భారీగా డబ్బులు పెట్టి కొన్నవారే ఇబ్బంది పడుతున్నారు.కరీంనగర్లో రియల్ ఎస్టేట్లో పెట్టుబడికి ఇది మంచి సమయం అంటున్నారు మార్కెట్ నిపుణులు. కొంతకాలంగా అంతటా లావాదేవీలు తగ్గిపోయాయి. కొత్త జిల్లా విభజన తర్వాత కృత్రిమమైన హైప్ రావడంతో పెద్ద ఎత్తున ధరలు పెంచారు. దీంతో చాలా మంది పెట్టుబడులు పెట్టారు. అవన్నీ ఇప్పుడు రీ సేల్ కావడం లేదు. పెట్టుబడి డబ్బులు స్ట్రక్ అయ్యాయి. అలాగని నష్టానికి అమ్ముకోలేని పరిస్థితి. మరోవైపు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టినవారు వడ్డీలు పెరుగుతుండడంతో ఆందోళన చెందుతున్నారు. దీంతో కొందరు వ్యాపారులు ఇళ్లు, భూములు, ఫ్లాట్స్ అమ్మేందుకు రేట్లు తగ్గించేందుకు సిద్ధపడ్డారు. దీంతో ఇప్పుడు పెట్టుబడి పెడితే మంచిదని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి.కరీంనగర్ పట్టణం విస్తృతంగా అభివృద్ధి చెందడానికి పుష్కలంగా అవకాశాలు ఉన్నాయి. ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. వచ్చే మూడు నాలుగేళ్లలో పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఎవరూ ఊహించనంతగా అభివృద్ధి చెందుతుందన్న అంచనాలు ఉన్నాయి. అయితే రెండేళ్ల క్రితమే గరిష్ఠ ధరలు ఉన్న భూములను ఇప్పుడు ఆ ధరకు కూడా కొనుగోలు చేసేవారు లేరు. ఈ తరుణంలో అమ్మేవారి నుంచి కొనుగోలు చేయడం మంచిదని నిపుణులు అంటున్నారు. ఇప్పుడు పెట్టుబడి పెడితే నాలుగేళ్ల తర్వాత మంచి ధర వస్తుందని అంటున్నారు. అందుకే ఇప్పుడు కరీంనగర్లో పెట్టుబడి పెట్టడం మంచిదని పేర్కొంటున్నారు.

=========================బీబీ

# అమరావతిలో ఎయిర్ పోర్టు, స్టేడియం

విజయవాడ, జనవరి 27, (న్యూస్ పల్స్)

ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే గన్నవరం (విజయవాడ), విశాఖపట్నం, తిరుపతి, కర్నూలు, రాజమండ్రిలో ఎయిర్‌పోర్టులు ఉన్నాయి. వీటి ద్వారా విమానాల రాకపోకలు సాగుతున్నాయి. అయితే.. ఎయిర్ కనెక్టివిటీని మరింత పెంచాలని కూటమి ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ఇందులో భాగంగానే మరో కొత్త విమానాశ్రయాన్ని నిర్మించాలని భావిస్తోంది.సీఆర్డీఏ పరిధిలో 3,000 నుంచి 5,000 ఎకరాల విస్తీర్ణంలో కొత్త విమానాశ్రయాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. మంత్రి నారా లోకేష్, ప్రభుత్వ అధికారులు ఎయిర్ ఇండియాతో సహా అనేక కంపెనీల ప్రతినిధులతో దావోస్‌లో సమావేశమయ్యారు. విమానాశ్రయ నిర్మాణ ప్రణాళికలపై చర్చించారు. దీంతో కొత్త ఎయిర్‌పోర్ట్ నిర్మాణం అంశం తెరపైకి వచ్చింది. ఈ కొత్త విమానాశ్రయాన్ని అమరావతికి అతి సమీపంలో నిర్మించడానికి ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో గన్నవరం విమానాశ్రయం ఉంది. ఇది విజయవాడ నుంచి 21.3 కిలోమీటర్ల దూరంలో ఉంది. విశాఖపట్నం వెళ్లే జాతీయ రహదారి పక్కనే ఎయిర్‌పోర్ట్ ఉంది. అయితే.. ఈ జాతీయ రహదారి నిత్యం రద్దీగా ఉంటోంది. ఇక్కడికి చేరుకోవడం కష్టంగా మారుతోంది. ఈ నేపథ్యంలో.. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది లేకుండా కొత్త ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది.కొత్త విమానాశ్రయాన్ని అమరావతికి సమీపంలో ప్లాన్ చేయడానికి చాలా కారణాలు ఉన్నాయి. ప్రస్తుతం అమరావతిలో మళ్లీ పనులు జరుగుతున్నాయి. ఇక్కడ భూములు సరిపడా అందుబాటులో ఉన్నాయి. ఎయిర్‌పోర్ట్ నిర్మిస్తే.. వివిధ కంపెనీలు తమ కార్యాలయాలను అమరావతిలో ఏర్పాటు చేస్తారని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. మరోవైపు భూముల ధరలు కూడా భారీగా పెరిగే అవకాశం ఉందిఅమరావతి ప్రాంతంలో ఎయిర్‌పోర్ట్‌ను నిర్మిస్తే.. ఇక్కడ ఎలాంటి రద్దీ ఉండదు కాబట్టి వేగంగా పనులు జరిగే అవకాశం ఉంది. పక్కా ప్రణాళికతో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నిర్మాణం చేపట్టవచ్చు. అలాగే రాజధానిలో విమానాశ్రయం ఉంటుంది. అమరావతికి వచ్చేవారు నేరుగా చేరుకోవచ్చు. అమరావతి అభివృద్ధి కూడా వేగంగా జరిగే




అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

భారీ స్టేడియం


తెలుగు రాష్ట్రాల్లో క్రికెట్ అభిమానులకు ఏపీ ప్రభుత్వం తీసుకున్న ఓ నిర్ణయం.. మంచి కిక్ ఇస్తోంది. సకల వసతులతో, అన్ని హంగులతో తీర్చిదిద్దాలని భావిస్తున్న రాజధాని అమరావతిలో దేశంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియం నిర్మించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ? ఏసీఏ అధ్యక్షు?, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ప్రకటించారు. ఇప్పటికే.. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అనేక ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపిన ఆయన.. కూటమి ప్రభుత్వం అధికారం ముగిసి ఎన్నికలకు వెళ్లే లోపుగానే జాతీయ స్థాయిలో అతిపెద్ద క్రికెట్ స్టేడియం రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఇప్పుడు ఈ వార్త తెలుగు రాష్ట్రాల్లో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లోని యువతకు ఆనందాన్ని కలిగిస్తోందిఏపీ రాజధాని అమరావతిని అంచనాలకు మించి రూపొందించాలని, అక్కడ అభివృద్ధి పనుల్ని పరుగులు పెట్టించాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన నిర్మాణాలతో పాటు మిగతా పనుల్ని ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా.. రెండు వందల ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీని నిర్మించాలని ప్రణాళికలు రచిస్తోంది. ఆ స్పోర్ట్స్ సిటీలోనే ఈ భారీ స్టేడియాన్ని నిర్మించాలని ఆలోచిస్తున్న ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్.. ఈ స్టేడియం కోసం 60 ఎకరాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందిస్తే.. విశాఖలోని ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియానికి దీటుగా తీర్చిదిద్దుతామని అంటున్నారు.దేశంలో ఇప్పటి వరకూ అతి పెద్ద క్రికెట్ స్టేడియం గుజరాత్ లోని అహ్మదాబాద్ లో ఉంది. దీని సిట్టింగ్ సామర్థ్యం 1.10 లక్షలు. కాగా.. ఈ స్టేడియం కంటే పెద్దగా, సిట్టింగ్ సామర్థ్యం 1.25 లక్షలతో అమరావతిలోని స్టేడియాన్ని తీర్చిదిద్దాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇటీవలే స్టేడియాన్ని పరిశీలించిన ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని (శివనాథ్).. స్టేడియంలో ప్రస్తుతానికి చేపట్టాల్సిన మౌలిక వసతుల కల్పనకు ఏసీఏ నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. అతిపెద్ద క్రికెట్ స్టేడియం నిర్మాణానికి బీసీసీఐ నుంచి సైతం ఆర్థిక సాయం కోరతామని తెలిపిన? ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ బోర్డు.. స్థానికంగా బోర్డు నుంచి కొంత మేర సమీకరిస్తామని తెలిపింది.అన్ని రకాల హంగులతో అమరావతిని నిర్మించాలని భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. క్రీడలకు సైతం మంచి అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. అమరావతిలో వేగం పుంజుకున్న పనులు.. కూటమి నేతల హయాంలోనే ఓ రూపుదిద్దుకుంటాయని ప్రకటించారు. అమరావతిలో 2029 జాతీయ క్రీడలు నిర్వహించడానికి బిడ్ వేయనున్నట్లు ఆంధ్రా క్రికెట్ అసోషియేషన్ ప్రకటించింది. రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి విశేష చర్యలు తీసుకుంటామని ప్రకటించిన ఎంపీ కేశినేని.. క్రికెట్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేకంగా మూడు అకాడమీలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల క్రికెట్ అభిమానులకు అందుబాటులో ఉండేలా.. ఉత్తరాంధ్ర, విజయవాడ, రాయలసీమలో ఈ అకాడమీలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అవసరమైతే.. వీటిని నిర్వహణకు మిథాలీ రాజ్, రాబిన్ సింగ్ వంటి ప్రముఖుల్ని తీసుకు వస్తామని తెలిపారు.వారి ఆధ్వర్యంలో క్రికెట్ శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు.

=================

## నేడు స్వతంత్ర సమరయోధుడు, పంజాబ్ కేసరి లాలా లజపత్ రాయ్ జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

లాలా లజపత్ రాయ్ భారత్ కు చెందిన రచయిత మరియు రాజకీయనాయకుడు. పంజాబ్ రాష్ట్రం మోఘా జిల్లా ధుడికే గ్రామంలో జనవరి 28, 1865 జన్మించి , నవంబరు 17, 1928న బ్రిటిష్ వారి దాడి కారణంగా చికిత్స పొందుతూ మరణించారు. భారత స్వతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ రాజ్యు వ్యతిరేకంగా పోరాడిన ధీరులలో ఒకడుగా చిరస్థాయిగా నిలిచిపోయాడు. ఇతడిని భారతీయులు పంజాబ్ కేసరి అనే బిరుదును ఇచ్చారు. ఇతను పంజాబ్ నేషనల్ బ్యాంకు మరియు



లక్ష్మీ ఇన్సూరెన్స్ కంపెనీల స్థాపకుడు.

లాల్ (లాలా లజపత్ రాయ్), బాల్ (బాలగంగాధర తిలక్), పాల్ (బిపిన్ చంద్రపాల్) త్రయం, ఆకాలంలో లాల్-బాల్-పాల్ గా ప్రసిద్ధి. వీరిలో ఆయన ఒకడు. 1928 లో భారతదేశ పర్యటనకు వచ్చిన సైమన్ విచారణ సంఘము (సైమన్ కమిషన్ ) ను వ్యతిరేకించుతు లలా లజపతిరాయి చేసిన ఆందోళన బ్రిటిష్ ఇండియా చరిత్రలో చాల ప్రముఖమైనది. 1920-30 దశాబ్దములో జాతీయకాంగ్రెస్సు వారి మెత్తదనపు మితవాద సిద్ధాంతమును విడనాడి తీవ్రజాతీయవాదు లలో లాలా లజపతిరాయ ప్రముఖుడు. లాలాలజపతిరాయ్ మరణానంతరం బ్రిటీష్ వారిని ఎలాగైన దెబ్బతీయాలని నిర్ణయించుకున్న భగత్ సింగ్ ఆ ప్రతీకారేచ్ఛతోనే భగత్ సింగ్ బృందం స్కాట్ అనుకుని శాండర్స్ అనే అధికారిని హత్య చేశారు. ఆయన స్ఫూర్తితో స్వాతంత్ర ఉద్యమం మరింత ఉధృతమై కొన్నేళ్లకు దేశాన్ని వదిలి బ్రిటీష్ పాలకులు వెళ్లతప్పలేదు. "నేను మరణించవచ్చు కానీ.. నానుంచి వెలువడే ప్రతీ నెత్తురు చుక్క నుంచి లక్షలాది స్వాతంత్ర సమరయోధులు ఉద్భవిస్తారు" అన్న లాలాజీ మాటలు అక్షర సత్యాలయ్యాయి.

## సచివాలయాలలో మార్పులు

కాకినాడ, జనవరి 27, ( రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయాల వర్గీకరణ, ఉద్యోగుల విభజనపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. జనాభా ప్రాతిపదికన వర్గీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యదర్శి భాస్కర్ కాటంనేని ఉత్తర్వులు విడుదల చేశారు.గ్రామ, వార్డు సచివాలయాను వర్గీకరిస్తూ జీవో నెంబర్ 1న విడుదల చేశారు. రాష్ట్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆమోదంతోనే ఈ ఉత్తర్వులు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం 11,162 గ్రామ సచివాలయాలు, 3,842 వార్డు సచివాలయాలు మొత్తం 15,004గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.ఒక్కో గ్రామ సచివాలయానికి 11 మంది, ఒక్కో వార్డు సచివాలయానికి 10 మంది ఉద్యోగులను నియమించింది. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో మొత్తం 1,30,694 మంది ఉద్యోగులు ఉన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను వర్గీకరించాలని నిర్ణయించారు. అందులో భాగంగానే ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది."గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను 1. మల్టీపర్పస్ ఫంక్షనరీస్, 2. టెక్నికల్ ఫంక్షనరీస్, 3. యాస్పిరేషనల్ సెక్రటరీలుగా వర్గీకరించింది.

సచివాలయాలను మూడు రకాలుగా వర్గీకరించింది.ఏ) 2,500 వరకు జనాభా ఉన్న సచివాలయాలను "ఎ" కేటగిరీబీ) 2,501 నుండి 3,500 వరకు జనాభా ఉన్న సచివాలయాలను "బి" కేటగిరీసీ) 3,500 కంటే ఎక్కువ జనాభా ఉన్న సచివాలయాలను "ఆ" కేటగిరీ(ఏ) 2,500 కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామ, వార్డు సచివాలయాలలో కనీసం 6 మంది ఉద్యోగులు ఉంటారు.బీ) 2,501 నుండి 3,500 కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామ, వార్డు సచివాలయాల్లో 7 మంది ఉద్యోగులు ఉంటారు.సీ) 3,501 కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామ, వార్డు సచివాలయాలలో 8 మంది ఉద్యోగులు బాధ్యతలు నిర్వర్తిస్తారు..డీ) సెక్రటేరియట్లలో జనాభా, ఆర్థిక కార్యకలాపాలు, పనిభారం ఆధారంగా ఉద్యోగుల సంఖ్య పెరగవచ్చు.ఆస్పిరేషనల్ ఫంక్షనరీలు పాలనలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ), ఏఐ, డ్రోన్లు, ఇతర డీప్-టెక్నాలజీల వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకురావాలి. సచివాలయాల్లో నియమించిన ఉద్యోగుల్లో ఐటీ, ఏఐ, ఎంఎల్ వంటి తాజా సాంకేతికతలపై మక్కువ ఉండి సాంకేతిక, సంబంధిత అర్హతలు ఉన్న ఒకరిని ఆస్పిరేషనల్ ఫంక్షనరీగా నియమించాలి.. ఉద్యోగుల వర్గీకరణ తరువాత, మిగిలిన ఉద్యోగులను ఇతర డిపార్ట్‌మెంట్లకు బదిలీ చేస్తారు.పంచాయతీ కార్యదర్శి గ్రామ సచివాలయానికి, అడ్మినిస్ట్రేటివ్ కార్యదర్శి వార్డు సచివాలయానికి అధిపతిగా నియమితులవుతారు.మూడంచెల గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేస్తారు. జిల్లా స్థాయిలో జిల్లా గ్రామ, వార్డు సచివాలయ కార్యాలయం, మండలం, మున్సిపాలిటీ స్థాయిలో ఎంపీడీవో/ మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలు, గ్రామ/వార్డు స్థాయిలో సచివాలయాలు ఉంటాయి.సచివాలయాలు నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ అక్షరాస్యత, ఏఐ, ఎంఎస్ఎంఈలకు సౌకర్యాలు, ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్, ఉపాధి కల్పన మొదలైన వాటిలో సచివాలయాలు నాలెడ్జ్ సొసైటీ క్రియేట్ చేయడానికి కేంద్రంగా పనిచేస్తాయి..స్వర్ణ ఆంధ్ర విజన్ ఏ 2047 సాధించడానికి, గ్రామ, వార్డు స్థాయిలో రియల్ టైమ్ గవర్నెన్స్ సమర్థవంతంగా అమలు చేయడానికి గ్రామ, వార్డు సచివాలయాలను, ఉద్యోగులను వర్గీకరించినట్లు" ప్రభుత్వం వెలువరించిన ఉత్తర్వుల్లో తెలిపింది.

## దొంగ స్వామి అరెస్టు

నూజివీడుత్వరలో మీ ఇంట్లో అశుభం జరుగుతుంది శాంతి పూజలు ప్రముఖ దేవాలయాల్లో చేస్తాను అని గ్రామస్తులకు మాయమాటలు చెప్పి మోసం చేసి డబ్బులు తీసుకుని పుడాయించే దొంగ స్వామీజీని ఎట్టకేలకు అరెస్ట్ చేసిన చాట్రాయి పోలీసులు వివరాలు ఎలా ఉన్నాయి ఏలూరు జిల్లా నూజివీడు సర్కిల్ పరిధిలోని చాట్రాయి మండలం ఆరుగొలను పేటలో ఆ దాబా ఇంట్లో వారి అల్లుడు చనిపోయాడని తెలుసుకొని ఆ ఇంటికి వెళ్లి మీ ఇంట్లో పెద్దమనిషి కూడా చేతబడులు చేశారు. దాని వలన మీ అల్లుడు చనిపోయాడని చెప్పి మరల కుమారుడికి గండం ఉందని చెప్పి అది తొలగిపోవాలంటే విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో పూజలు చేయాలని మాయమాటలు చెప్పి 61 వేల రూపాయలు నగదు తీసుకుని సంక్రాంతి పండుగకు అంత్రములు,పూజా సామాగ్రి పంపుతానని చెప్పి మోటార్ సైకిల్ పై పరారయ్యాడు. అంతేకాకుండా గతంలో 8 నెలల క్రితం నూజివీడు మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఓ ఇంటికి వెళ్లిన స్వామీజీ మీ చిన్న కొడుకు జీవితం బాగోలేదు. అతనికి శాంతి పూజలు చేయాలి సమ్మక్క సారక్క దేవాలయంలో చేస్తే అతని జీవితం బాగుంటదని మాయమాటలు చెప్పి 26,400 నగదు తీసుకుని పరారయ్యాడు.ఇరువురు బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు రెండు కేసులు నమోదు చేసిన పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో దొంగ స్వామీజీ అయిన తూరపాటి.బాలయ్య(37) కోసం గాలింపు చేపట్టి సోమవారం ఉదయం చాట్రాయి నుండి పోలవరం వెళ్లే రహదారిలో బైక్పై ప్రయాణిస్తూ పోలీసులు చూసి పారిపోయే ప్రయత్నం చేయగా అతనిని అదుపులోకి తీసుకుని అతని వద్ద రేకు బిళ్ళల పై బంగారు కోటింగ్ వేసిన బిళ్ళలను మరియు నగదును స్వాధీనం చేసుకున్నట్లు,ప్రజలు ఎవ్వరో కూడా దొంగ స్వామీజీలను నమ్మి మోసపోవద్దని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా అనుమానిత వ్యక్తులు గాని స్వామీజీలు గాని సంచరిస్తే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని ఈ దొంగ స్వామీజీని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరుస్తున్నట్లు నూజివీడు డిఎస్పి కె వి వి ఎన్ వి ప్రసాద్ తెలిపారు.

## జర్నలిస్టుల ఇళ్ల సమస్యను పరిష్కరించాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన, డిప్యూటీ తాహసిల్దార్ కు వినతి

హుజూరాబాద్ జనవరి 27,

హుజురాబాద్ జర్నలిస్టుల ఇళ్ల సమస్యలను పరిష్కరించాలంటూ టి యు డబ్ల్యు జే (ఐ.జె.యు) హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి, ర్యాలీ నిర్వహించి తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి డిప్యూటీ తాహసిల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దశలవారీగా చేపట్టనున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తూ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కన్వీనర్ గద్దం ధర్మారెడ్డి, కో -కన్వీనర్లు కాయిత రాములు, నిమ్మటూరి సాయికృష్ణలు మాట్లాడుతూ... గత 20 సంవత్సరాలుగా జర్నలిస్టులుగా పనిచేస్తూ గత ప్రభుత్వంలో ఇళ్ల పట్టాలు పొందినప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమకు న్యాయం జరుగుతుందని అనుకున్నప్పటికీ తమకు నిరాశే ఎదురైంద న్నారు. ప్రజా పాలనాన్ని అని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని ఆయన అన్నారు. నివేశన స్థలాలు విషయంలో ఇప్పటికే ఇద్దరు జర్నలిస్టులు మనో వేదనతో చనిపోయారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మాకు కేటాయించిన స్థలాల్లోనే ఇందిరమ్మ గృహ పథకం కింద పూర్తిస్థాయిలో ఇళ్లు కట్టించాలని విజ్ఞప్తి చేశారు. మా ఇళ్ల సమస్యల ను పరిష్కరించే వరకు దశలవారీగా ప్రజాస్వామ్య బద్ధంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ప్రజా ప్రతినిధులు, మంత్రులు, అధికారులు తమ గృహాల విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని సమస్య పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నంబి భరణి కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షుడు మక్బూద్ ,జిల్లా నాయకులు చిలుకమారి సత్యరాజ్, వెల్పుల సునీల్ కుమార్ , బొడ్డు శ్రీనివాస్ తో పాటు సీనియర్ జర్నలిస్టులు మామిడి రవీందర్, తిరునగరి ఆంజనేయస్వామి, అల్లి నరేందర్, సురు కంటి తిరుపతిరెడ్డి, ప్రెస్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ ఆర్టీసి లో సమ్మె సైరన్

హైదరాబాద్ జనవరి 27

నాలుగేళ్ల తర్వాత ఆర్టీసి కార్మికులు మళ్ళీ సమ్మె బాట పట్టారు. తమ సమస్యలు పరిష్కరించాలని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యానికి ఆర్టీసి కార్మిక సంఘాలు సమ్మె నోటీసు ఇవ్వనున్నారు.

## హైదరాబాద్లో విదేశీ గంజాయి కలకలం

హైదరాబాద్ జనవరి 27హైదరాబాద్లో విదేశీ గంజాయి సప్లైని అధికారులు రట్టు చేసారు. ఐటీ ఉద్యోగులే లక్ష్యంగా అమ్మకాలు జరుపుతున్న ముఠా గుట్టును ఆదివారం అర్థరాత్రి పోలీసులు ఛేదించారు. గచ్చిబౌలిలో ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ తనిఖీలు నిర్వహించారు.

## రాజీనామా... లేక డ్రామానా...

విశాఖపట్టణం, జనవరి 27, వైఎస్సార్ ఫ్యామిలీకి నమ్మిన బంటుగా విజయసాయిరెడ్డి పేరుంది. ఒక ఆడిటర్ గా తన ప్రస్థానం ప్రారంభించిన సాయిరెడ్డికి రాజకీయ స్థానం కల్పించింది మాత్రం వైఎస్ ఫ్యామిలీనే. దివంగత సీఎం వైఎస్సార్ బ్రతికి ఉన్నప్పుడే, ఆడిటర్ గా ఆస్తుల వ్యవహారాలను సాయిరెడ్డి చక్కబెట్టేవారు. ఆ పరిచయం చివరకు మాజీ సీఎం జగన్ కు ఆత్మలా మారేలా చేసింది. వైఎస్సార్ కు ఆత్మ అంటే కేవీపీ రామచంద్రరావు పేరు వినిపించడం మామూలే.

అలాగే జగన్ కు ఆత్మ అంటే విజయసాయిరెడ్డి పేరు వినిపిస్తుంది. అందుకే వైఎస్సార్ చనిపోవడంతోటే సాయిరెడ్డి జగన్ కు రైట్ హ్యాండ్ అయ్యారు. ఆ తర్వాత అక్రమాస్తుల కేసులు నమోదు కాగానే జగన్ జైలుకు వెళ్లారు. ఈ కేసులలో ఏ1 జగన్ కాగా, ఏ2 విజయసాయి రెడ్డి ఉన్నారు. అక్రమంగా ఆస్తులు కూడగట్టారనే అభియోగం కింద 2012 మే 27న సీబీఐ.. జగన్‌ను అరెస్టు చేసింది. ఈ కేసుకు సంబంధించి 16 నెలల పాటు జగన్ చంచల్ గూడ జైలులో ఉన్నారు. 2013 సెప్టెంబర్ 2 లో సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.అలా జగన్ బెయిల్ పై రాగానే, సాయిరెడ్డి అండగా నిలిచారు. 2011 మార్చి 11న వైసీపీని స్థాపించిన జగన్ రాష్ట్రమంతా పాదయాత్ర నిర్వహిస్తే, రూట్ మ్యాప్ అంతా తానై సాయిరెడ్డి నడిపించారు. ఆ తర్వాత ఆడిటర్ గా కంటే పార్టీ వ్యవహారాలు చక్కబెట్టడంలో సాయిరెడ్డి ప్రాధాన్యత పెరిగింది. పార్టీలో నెంబర్ ? 2 స్థానం సాయిరెడ్డిదేనని క్యాడర్ కూడ భావించేవారు. 2014 లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ కేవలం ప్రతిపక్ష హోదా మాత్రమే దక్కించుకుందిదీనితో సాయిరెడ్డికి రాజ్యసభ పదవి వరించింది. మళ్ళీ 2019లో ఎన్నికలు జరగడం వైసీపీ అధికారంలోకి రావడంతో చక్రం తిప్పారు సాయిరెడ్డి. ఎంపీగా నిరంతరం ఢిల్లీలో ఉంటూ.. జగన్ అక్రమాస్తుల కేసు ఊసు వచ్చినప్పుడల్లా, కేంద్రంతో కలవడం సాయిరెడ్డికి విధిగా మారిందని రాజకీయ విశ్లేషకులు అంటారు. అంతేకాదు అధికారంలో ఉన్నప్పుడు భూ ఆక్రమణలకు సాయిరెడ్డి పాల్పడ్డారన్న ఆరోపణలు కూడ ఉన్నాయి. ఈ తరుణంలో పలుమార్లు జగన్ కు సాయిరెడ్డికి విభేధాలు వచ్చాయని టాక్ నడిచింది. కానీ వారిద్దరి స్నేహం ఈనాటిది కాదు కదా.. అందుకే పార్టీకి విధేయుడిగా కొనసాగారు సాయిరెడ్డిఅయితే 2024 ఎన్నికలు మాత్రం వైసీపీకి భారీ షాకిచ్చాయి. కేవలం 11 సీట్లకు వైసీపీ పరిమితం కాగా, మళ్లీ పార్టీ కోలుకోవడం మాత్రం ఇక కల్లే అంటారు రాజకీయ విశ్లేషకులు. అందుకే ఒక్కొక్కరుగా పార్టీకి చెందిన సీనియర్ నేతలు ఒక్కొక్కరుగా పార్టీ వీడారు. ఎంత మంది వీడినా అగ్ర నాయకులు వీడరన్న ధీమా జగన్ లో కూడ ఉండేది. వాటిని పటాపంచలు చేస్తూ తాజాగా సాయిరెడ్డి రాజీనామా చేశారు. పార్టీకి రాజీనామా చేయడంతో పాటు, ఎంపీ పదవికి కూడ రాజీనామా చేసి భారీ షాకిచ్చారు. ఇకపై తాను వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తానని, రాజకీయాలు వదిలేస్తున్నట్లు సాయిరెడ్డి ప్రకటించారు. ఇదే ఇప్పుడు ఏపీలో పొలిటికల్ టాక్ కావడం విశేషం.సాయిరెడ్డి రాజీనామాపై టీడీపీకి చెందిన కొందరు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. జగన్, సాయిరెడ్డి ఇద్దరూ కలిసి పక్కా ప్లానింగ్ ప్రకారం అడుగులు వేస్తున్నారని, అందులో భాగంగానే రాజీనామా డ్రామా అంటూ విమర్శిస్తున్నారు. ఇటీవల జగన్ అక్రమాస్తుల కేసుపై సుప్రీం కోర్టు విచారణ వేగవంతం చేసిందని, ఆ కేసులను చక్కబెట్టే భాధ్యత సాయిరెడ్డి తీసుకున్నట్లు నాయకులు బాహాటంగానే చెబుతున్నారు. కేసు విచారణ సాగితే జగన్ జైలుకు వెళ్లడం ఖాయమని, ఒకవేళ పీఎం మోదీని జగన్ కలిస్తే బయట ప్రచారం మరోలా సాగే అవకాశం ఉంది. అందుకే సాయిరెడ్డి చేత రాజీనామా చేయించి, జగన్ తన కేసుల సంగతి చూడమని ఆదేశించినట్లు టీడీపీ ప్రచారం సాగిస్తోంది.జగన్ కు ఆత్మలా ఉన్న సాయిరెడ్డి రాజీనామా డ్రామా ఆడితే తమకు తెలియదా అంటూ కూటమి అంటోంది. పార్టీ స్థాపించిన సమయంలోనే కాక, వైఎస్సార్ ఆస్తుల వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన సాయిరెడ్డి రాజకీయాలకు గుడ్ బై చెబితే నమ్మే పరిస్థితిలో ఏపీ ప్రజలు లేరని, దీని వెనుక పెద్ద కథే ఉందంటున్నారు టీడీపీ ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న. అసలే ఇప్పుడే వైసీపీ పుంజుకొనే పరిస్థితి లేదు.అందుకే సాయిరెడ్డి పార్టీలో ఉన్నా ఒకటే.. లేకున్నా ఒకటే. అందుకే రాజీనామా చేయించి, విజయసాయి రెడ్డికి జగన్ పెద్ద భాధ్యత అప్పగించారని పొలిటికల్ టాక్. తన కేసులలో సాయిరెడ్డి పేరు కూడ ఉన్న నేపధ్యంలో ఇద్దరూ కలిసి కేసుల నుండి బయట పడేందుకు పక్కా ప్లాన్ వేసినట్లు టీడీపీ ఆరోపణ. ఏదిఏమైనా జగన్ ప్లాన్ ప్రకారం సాయిరెడ్డి రాజీనామా చేశారో లేక ఉద్దేశపూర్వకంగా తప్పుకున్నారో ఏమో కానీ, టీడీపీ మాత్రం ఏపీ ప్రజలు అంత అమాయకులు కాదు.. మీ డ్రామాలు నమ్మడానికి అంటూ స్పందిస్తోంది.

భారత శక్తి
మంగళవారం, 28 జనవరి 2025

# పోలీసుల అదుపులో దొంగలు

నరసాపురం జనవరి 27

పలు ఇళ్లలో దొంగతనాలకు పాల్ప డుతున్న దొంగలను అరెస్ట్ చేసిన ట్లు నరసాపురం టౌన్, రూరల్ సీఐలు బి.యాదగిరి, జి.దుర్గాప్ర సాద్ లు తెలిపారు. పట్టణ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా సీఐలు యాదగిరి, దుర్గాప్రసాద్ లు మాట్లాడుతూ మొగల్తూరు ,పట్టణ స్టేషన్లో పరిధిలో గత ఏడాది పలు ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న కాకినాడ జిల్లాకు చెందిన కొండపల్లి అరుణ్ కుమార్, తూర్పుగోదావరి జిల్లా మట్టపర్తి రాజ్ కుమార్ లు శనివారం రాత్రి పట్టణంలోని స్టీమర్ రోడ్ వైఎస్ఆర్ విగ్రహం వద్ద అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి 50 గ్రాములు బంగారం, 150 గ్రాముల వెండి,ఒక లాప్ ట్యాప్,5వేలు నగదును స్వాధీన పరుచుకున్నారు.వీరు తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా ఖానాపూర్ హవేలి పోలీసు స్టేషన్ పరిధిలో రాయల్ ఎన్ఫీల్డ్ మోటార్ సైకల్ కూడా వారు దొంగతనం చేసినట్లుగా దర్యాప్తులో అంగీకరించారని తెలిపారు.గతములో కొండపల్లి అరుణ్ కుమార్ ముద్దాయి పై మొగల్తూర్ ఖూ, కాకినాడ 2 టౌన్, కాకినాడ 3 టౌన్, నిడమర్రు స్టేషన్లో, ఆర్ పేట పోలీస్ స్టేషన్లో లలో తూర్పు గోదావరి జిల్లా, కృష్ణా జిల్లా, ఏలూరు జిల్లాలో 10 కి పైగా కేస్లు ఉన్నాయి.మరో ముద్దాయి మట్టపర్తి రాజ్ కుమార్ పై నిడమర్రు, మొగల్తూర్ పోలీస్ స్టేషన్లో లలో కేస్ లు ఉన్నాయని తెలిపారు.ఈ సమావేశంలో టౌన్ ఎస్సై సీహెచ్. జయలక్ష్మి, మొగల్తూరు ఎస్సై జి.వాసు,కానిస్టేబుల్స్ పి.పుల్లారావు, వేణు తదితరులు పాల్గొన్నారు.

# కేసుల పరిష్కరణకు మధ్యవర్తిత్వమే మేలు

ఏలూరు జనవరి 27

కేసుల త్వరితగతిన పరిష్కరించడానికి మధ్యవర్తిత్వం ఉపయోగపడుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి( ఎఫ్.ఎ. సి) ఎం. సునీల్ కుమార్ తెలియజేశారు.సోమవారం ఏలూరు కోర్టు ఆవరణలో ఉన్న బార్ అసోసియేషన్ భవనంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని రిటైర్డ్ న్యాయమూర్తులకు, ఎంపిక చేసిన న్యాయవాదులకు మరియు సోషల్ వర్కర్లకు 40 గంటల (5 రోజు ల) శిక్షణా తరగతులను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ప్రధాన మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ( ఎఫ్.ఎ.సి) ఎం. సునీల్ కుమార్ ప్రారంభించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ప్రతిపాదించిన రిసోర్స్ పర్సన్స్ లతో న్యాయవాదులకు శిక్షణ తరగతుల నిర్వహిస్తున్నారని తెలియజేశారు. రాజీకి అవకాశమున్న కేసులలో కక్షిదారులను శాస్త్రీయంగా కౌన్సిలింగ్ నిర్వహించడం వల్ల కేసులను త్వరితగతిన పరిష్కరించవచ్చని, నేటి సమాజంలో చిన్నచిన్న గొడవలకి న్యాయస్థానాలను ఆశ్రయించడం వల్ల న్యాయస్థానాలలో కేసుల సంఖ్య విపరీతముగా పెరిగిపోయినవని, దీనిని అధిగమించడానికి జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారు మధ్యవర్తిత్వాన్ని ఏ విధంగా ఉపయోగించుకోవాలి, కక్షి దారులకు ఏ విధముగా కౌన్సిలింగ్ నిర్వహించాలనే అంశం పైన న్యాయవాదులకు మరియు సోషల్ వర్కర్లకు తర్ఫీదు ఇచ్చే బృహత్ కార్యక్రమాన్ని చేపట్టారని, ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో మొదటిగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఎన్నుకోవడం హర్షించదగ్గ విషయమని, కావున న్యాయవాదుల అవకాశాన్ని ఉపయోగించుకుని కక్షిదారులకు నాణ్యమైన సేవలను అందించాలని సూచించారు.

కార్యక్రమంలో రెండవ అదనపు జిల్లా జడ్జి పి. మంగాకుమారి, ఐదవ అదనపు జిల్లా జడ్జి జి. రాజేశ్వరి, ఫోక్సో స్పెషల్ కోర్ట్ జడ్జి ఎస్. ఉమా సునంద, పర్మినెంట్ లోక్ ఆదాలత్ చైర్పర్సన్ ఎ. మేరీ గ్రేస్ కుమారి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్, ఏలూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోనే సీతారాం, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ రిసోర్స్ పర్సన్స్ పుష్ప గుప్తా, దీపక్ డింగరా మరియు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.---

# ప్రియుడుతో కలిసి భర్తను హతమార్చిన భార్య

## మూడు రోజుల క్రితం అనుమానాస్పదంగా మృతి చెందిన కేసును ఛేదించిన పిచ్చాటూరు పోలీసులు

చిత్తూరు జనవరి 27,


సుగంధి అనే మహిళకు తన ప్రియుడు అరుల్ రాజ్ తో కలిసి భర్త అంటోనీ నీ ఉరితాడు బిగించి 25వ తేదీ హత్య చేయడం జరిగింది. అరుల్ రాజ్ -సుగంధి లకు గత 12 సంవత్సరాల నుండి పరిచయం తో పాటు వివాహం తరువాత అక్రమ సంబంధం ఉంది. వీరి బంధానికి భర్త అడ్డు వస్తున్నాడని భర్త అడ్డు తొలగించుకోవాలని ముందుగానే హత్య చేయడానికి ప్రణాళిక రచించుకొని 25వ తేదీ అరుల్ రాజ్ ఆంటోనీని మద్యం సేవించడానికి రాత్రి 9 గంటలకు చరవాణి ద్వారా జి ఎస్ పురం సమీపంలో జనసంచారం లేని ప్రదేశాని తీసుకుపోయాడు. అక్కడ పీకల వరకు మద్యం తాగించిన అరుణ్ రాజ్... ద్విచక్ర వాహనంలో ఆంటోనీని ఎక్కించుకొని జిఎస్ పురం లోని ఆంటోనీ ఇంట్లో అతని భార్య సుగంధి వద్దకు తీసుకుని వెళ్లి ముందుగానే తెచ్చుకున్న తాడు అతని మెడకు చుట్టి ఊపిరి పోయేంతవరకు బిగించి చంపారు. విచారణలో భాగంగా ఆదివారం రాత్రి నిందితులు నారాయణవనం మండలం కైలాసకోన సమీపంలో వుండగా అరెస్ట్ చేసి సోమవారం రిమాండ్ కు తరలించామని పిచ్చాటూరు సిఐ రవీంద్ర వెల్లడించారు.

# ప్రయాగ్ రాజ్ నీటితో ఇంట్లో చేయవచ్చా



అలహాబాద్, జనవరి 27, ( ప్రపంచంలోనే అతిపెద్ద ఉత్సవాల్లో మహా కుంభమేళా ఒకటి. నేటి నుంచి మహా కుంభమేళా ప్రారంభం అయ్యింది. ఫిబ్రవరి 26 వరకు ఈ మహా కుంభమేళా జరగనుంది. దీన్ని ఘనంగా ఉత్తర ప్రదేశ్లోని ప్రయాగ్ రాజ్లోనిర్వహిస్తున్నారు. ఈ మహా కుంభమేళాకి లక్షలాది భక్తులు వెళ్తుంటారు. పవిత్ర నదులు అయిన గంగా, యమునా, సరస్వతి మూడు నదుల సంగమంలో స్నానం చేయడానికి భక్తులు ఎక్కువగా వస్తుంటారు. వెుత్తం నాలుగు ప్రదేశాల్లో ఈ మహా కుంభమేళాజరుగుతుంది. అలహాబాద్ ప్రయాగ్రాజ్ , హరిద్వార్, ఉజ్జయిని, నాసిక్ల జరుగుతుంది. ఎంతో అంగరంగ వైభవంగా జరిగే ఈ మహా కుంభమేళాను 12 ఏళ్లకు ఒకసారి నిర్వహిస్తారు. వివిధ దేశాల నుంచి కూడా ఈ కుంభమేళాకు భక్తులు వెళుంటారు. అయితే కొందరికి ఈ కుంభమేళాకు వెళ్లడానికి వీలు కుదరదు. వ్యక్తిగత సమస్యలు, దూరం వంటి కారణాల వల్ల చాలా మంది కుంభమేళాలో స్నానం చేయలేరు. దీంతో పుణ్యం రాదేమో అని బాధపడుతుంటారు. అయితే మీరు మహా కుంభమేళాకు వెళ్లకపోయిన కూడా స్నానం చేసే ప్రతిఫలం పొందాలంటే మాత్రం కొన్ని నియమాలు పాటించాలని పండితులు చెబుతున్నారు.మహా కుంభమేళాకు వెళ్లడానికి అందరికి కూడా వీలుపడదు. అలాంటి వారు ఎవరైతే వెళ్తారో వారిని నీరు తీసుకురమ్మని చెప్పండి. వారు తీసుకొచ్చిన నీటిలో మీరు కాస్త నీరు కలిపి ఆ నీటితో స్నానం చేయండి. కనీసం చుక్క నీరు అయిన కూడా మీకు పుణ్యం లభిస్తుందని పండితులు చెబుతున్నారు. మీరు తెలిసిన వారు కూడా ఎవరూ కుంభమేళాకు వెళ్లడం లేదు అనుకుంటే.. కొన్ని స్వచ్ఛంద సంస్థలు ఇక్కడి నీరు, ప్రసాదాలు పంపుతాయి. వాటిలో మీరు మీ డిటైల్స్ అన్ని కూడా నమోదు చేసుకుంటే మీకు తప్పకుండా అన్ని వస్తాయి. ఇలా చేయడం వల్ల కూడా మీకు పుణ్యం లభిస్తుందని పండితులు చెబుతున్నారు. ఈ పవిత్ర స్నానం చేయడానికి ఎందరో భక్తులు భారీ సంఖ్యలో తరలి వెళ్తుంటారు. 12 ఏళ్లకు ఒకసారి జరిగే ఈ మహా కుంభమేళాకి తప్పకుండా వెళ్లాలని చాలా మంది ప్లాన్ చేసుకుంటారు.ప్రయాగ్రాజ్లోని త్రివేణి సంగమంలో ఎక్కువగా పవిత్ర స్నానాలు చేస్తారు. ఇక్కడ స్నానం చేయడం వల్ల పాపాలు అన్ని కూడా తొలగిపోతాయని నమ్ముతారు. అయితే ఈ త్రివేణి సంగమం నుంచి నీరు ఇంటికి తీసుకొచ్చి చల్లితే ఇంట్లో ఉన్న గ్రహ, వాస్తు దోషాలు తొలగిపోతాయని పండితులు చెబుతున్నారు. త్రివేణి ఘాట్ నుంచి తీసుకొచ్చిన నీటిని స్నానం చేసే వాటర్లో కలపడం వల్ల మానసిక సమస్యలు అన్ని కూడా క్లియర్ అయి ప్రశాంతంగా ఉంటారు. ఈ మహా కుంభమేళా నీటిలో స్నానం మాత్రమే ఆచరించకుండా.. ఇంటికి తీసుకొచ్చి చల్లితే పాపాలు అన్ని కూడా తొలగిపోతాయని పండితులు చెబుతున్నారు.

# 55 లక్షలకు కిడ్నీ.... దాతకు 5 లక్షలతో సరి



హైదరాబాద్, జనవరి 27, ( దరాబాద్ కిడ్నీ రాకెట్ కేసులో సంచలన విషయాలు నమోదవుతున్నాయి. సరూర్నగర్లోని అలకనంద ఆసుపత్రిపై ఆకస్మిక దాడి చేసిన పోలీసులు తొమ్మిది మందిని అరెస్టు చేశారు. ముఠాలో కీలకంగా వ్యవహరించి పరారీలో ఉన్న ఇద్దరు వైద్యులు, నలుగురు బ్రోకర్ల కోసం గాలిస్తున్నారు. ఒక కారు, 5 లక్షల నగదు, పది ఫోన్లు, సర్జరీ సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిరుపేదలే టార్గెట్గా కిడ్నీ కాలాడీలు రెచ్చిపోయినట్లు పోలీసుల ఎంక్వైరీలో తేలింది. 2023 నుంచి ఇప్పటివరకూ దాదాపు 90 కిడ్నీమార్పిడి ఆపరేషన్లు చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి కిడ్నీదాతలు, గ్రహీతలతోపాటు వైద్యులు, సహాయకులను తీసుకొచ్చి ఈముఠా కిడ్నీ రాకెట్ నడిపినట్లు గుర్తించారు. ఒక్కో ట్రాన్స్ప్లాంటేషన్కు 55లక్షలకు పైగా తీసుకున్నట్లు పోలీసుల ఎంక్వైరీలో తేలింది.హైదరాబాద్కు జనని ఆస్పత్రికి చెందిన డాక్టర్ సిద్ధంశెట్టి అవినాశ్ కు విశాఖకు చెందిన లక్ష్మణ్ పరిచయమయ్యాడు. కిడ్నీరాకెట్కు సహకరిస్తే? ఒక్కో ట్రాన్స్ప్లాంటేషన్కు 2.5 లక్షలు ఇస్తామని, దాతలు, గ్రహీతలు, వైద్య బృందాన్ని తామే తీసుకొస్తామని ఆఫర్ ఇవ్వడంతో కిడ్నీ రాకెట్కు సహకరించాడు. అవినాశ్కు చెందిన జనని ఆసుపత్రిలో 2023 ఏప్రిల్ నుంచి 2024 జూన్ వరకు 40-50 వరకు కిడ్నీమార్పిళ్లు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. అయితే పలు సమస్యలతో జనని ఆసుపత్రిని 2024 జూన్లో మూసేసిన అవినాశ్.. తర్వాత సరూర్నగర్ లోని అలకనంద ఆసుపత్రి ఎండీ సుమంత్తో టైఅప్ పెట్టుకున్నాడు. తర్వాత ఒక్కో ట్రాన్స్ప్లాంటేషన్కు అవినాశ్ లక్ష, సుమంత్ లక్షన్నర చొప్పున పంచుకున్నారు. అలకనంద ఆస్పత్రిలో గతేడాది డిసెంబరులోనే దాదాపు 20కిపైగా కిడ్నీమార్పిడి ఆపరేషన్లు జరిగినట్లు తెలుస్తోంది.అంతేకాదు నగరంలోని జనని, అలకనంద, అరుణ ఆస్పత్రులతో పాటు పలు ఆస్పత్రుల్లో మొత్తంగా 90 ఆపరేషన్లు చేసిన పోలీసులు నిర్ధారించారు. కిడ్నీల దందాలో ఆరితేరిన విశాఖకు చెందిన పవన్, అతడి అనుచరుడు పూర్ణ సహాయంతో వేరు రాష్ట్రాల నుంచి వైద్యులు, సహాయకులను తీసుకొచ్చి కిడ్నీ రాకెట్ నిర్వహించారని పోలీసులు చెబుతున్నారు. ప్రధాన ముద్దాయి పవన్ కనుసన్నల్లో దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లోనూ కిడ్నీ ట్రాన్స్ప్లాంటేషన్లు చేసినట్లు తేల్చారు. మరోవైపు పవన్ ముఠా ఒక్కో మార్పిడికి కిడ్నీ గ్రహీతల నుంచి 55 లక్షలకుపైగా వసూలు చేసి.. దాతకు 5 లక్షలు, జనని ఆస్పత్రి నిర్వాహకుడు అవినాశ్కు రెండున్నర లక్ష, ఆపరేషన్ చేసిన వైద్యులకు 10 లక్షలు, థియేటర్ సహాయకులు ఐదుగురికి 30 వేల చొప్పున పంచేవారని పోలీసులు ఎంక్వైరీలో తేలింది. పరారీలో ఉన్న పవన్ కోసం గాలిస్తున్న పోలీసులు కిడ్నీ రాకెట్ కేసును ఛాలెంజ్గా తీసుకున్నారు. మరిన్ని వివరాలు రాబట్టేందుకు స్పెషల్ టీంతో దర్యాప్తు చేస్తున్నారు.

# ఇస్రో... సెంచరీ ప్రాజెక్ట్...

శ్రీహరికోట, జనవరి 27, ( 2025లో తొలి ప్రయోగం కమ్ వందో రాకెట్ ప్రయోగానికి ఇస్రో?రెడీ వన్ టూ త్రీ అంటోంది. ఈ కీలక రాకెట్ ప్రయోగానికి ఇస్రో సైంటిస్టులు ఏర్పాట్లు చేశారు. దీనిలో భాగంగా ఊఎం ఈ-15 రాకెట్తో ఔమీ-02 నావిగేషన్ ఉపగ్రహాన్ని?జియో ట్రాన్స్మిషన్ ఆర్బిట్లోకి పంపనుంది. దీనికోసం శ్రీహరికోటలోని షార్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.ఈ నెల 29న వందో రాకెట్ ప్రయోగాని రెడీ అయింది. -ఊఎం



ఈ-15 రాకెట్ ద్వారా కక్ష్యలోకి ఔమీ-02 శాటిలైట్ పంపనుంది. 36వేల కి.మీ. దూరంలో ఉన్న కక్ష్యలోకి చేరనుంది ఈ శాటిలైట్. ఉపగ్రహం బరువు 2,250 కిలోలు. పదేళ్ల పాటు ఈ శాటిలైట్ సేవలు అందించనుంది.

ఇక ఈ ఉపగ్రహ ప్రయోగంతో భారత్కు ఎలాంటి ఉపయోగాలు ఉంటాయో తెలుసుకుందాం?

-ఔమీ-02?సెకండ్ జనరేషన్ నావిగేషన్ శాటిలైట్

-నావిగేషన్ వ్యవస్థను మరింత మెరుగు పరుస్తుంది

-5 ఉపగ్రహాల సిరీస్లో ఇది రెండోది

-అమెరికా గ్లోబల్ పొజిషన్ శాటిలైట్ వ్యవస్థ లాగా సేవలు అందిస్తుంది

-అందుబాటులోకి పొజిషనింగ్, నావిగేషన్, టైమింగ్ సేవలు

-ఈ సేవలు భారత ఉపఖండానికి మాత్రమే పరిమితం

-మన సరిహద్దులు దాటి 1500 కి.మీ. దూరం వరకు దీని పరిధి

-ఈ శాటిలైట్లో దేశీ తయారీ రుబిడియం ఆటమిక్ క్లాక్స్

-ఆర్మీ,నేవీ, ఎయిర్ఫోర్స్కు నావిగేషన్ సేవలు

-సముద్రంలో మత్స్య సంపద ఉన్న ప్రాంతాలను గుర్తిస్తుంది

1980లో విజయవంతంగా తొలి శాటిలైట్ ప్రయోగం చేసింది ఇస్రో. గత ఏడాది, డిసెంబర్ 30 న ప్రయోగించిన ఖూఎం- అ 60 రాకెట్ ప్రయోగం ద్వారా 99 రాకెట్ ప్రయోగాలు పూర్తి చేసుకున్న ఇస్రో, మరో మూడు రోజుల్లో వందో ప్రయోగంతో సరికొత్త మైలురాయిని చేరుకోనుంది. 2025లోనూ అస్సల్ తగ్గేదేలే అంటోంది ఇస్రో. కొత్త ఏడాది ప్రారంభంలోనే మరో చరిత్ర సృష్టించింది. ఇటీవల నింగిలోకి పంపించిన రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానం చేసింది. స్పేడెక్స్ డాకింగ్ ప్రక్రియను విజయవంతంగా పరీక్షించి, ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా అవతరించింది భారత్.

# ఆదిత్య సూపర్ మార్ట్ ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట జనవరి 27

పట్టణం మల్లంపల్లి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆదిత్య సూపర్ మార్ట్ ను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు.అనంతరం సూపర్ మార్ట్ యాజమాన్యం ఎమ్మెల్యే కు పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, నర్సంపేట సొసైటీ చైర్మన్ బొబ్బాల రమణారెడ్డి, ఓబీసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు వేముల సాంబయ్య గౌడ్, ములుకల వినోద-సాంబయ్య, ఎలకంటి విజయ్ కుమార్, గంధం నరేందర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, బీరం భరత్ రెడ్డి, పట్టణ ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్, జన్ను మురళీ, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు మోటం రవికుమార్, నాడెం నాగేశ్వర్లు, చిప్ప నాగ, బీరం భాస్కర్ రెడ్డి, గోపు మహేందర్ రెడ్డి, బైరి మురళీ, వేల్పుల కృష్ణ, దండెం రతన్ కుమార్, మైదం రాకేష్, మచ్చకంటి మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టుకు హజరయిన మంత్రి లోకేష్

విశాఖపట్నం జనవరి 27

మంత్రి నారా లోకేష్ విశాఖలో కోర్టుకు వెళ్లారు.ఓ పత్రిక పరువు నష్టం కేసు లో విచారణకు హాజరయ్యారు. మూడోసారి క్రాస్ ఎగ్జామినేషన్కు ఆయన హాజర య్యారు. కాగా ఆ పత్రిక తరఫున న్యాయవాది కోర్టుకు హాజరుకాక పోవడంతో తదుపరి విచారణను న్యాయస్థానం ఫిబ్రవరి 8వ తేదీకి వాయిదా వేసింది. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మీడియాతో మాట్లా డుతూ.. 2019లో బ్లూ మీడియా పత్రిక తనపై ఒక కథనం రాసింద ని.. తాను గతంలో మంత్రిగా ఉన్న సమయంలో విశాఖ పర్యటనకు వచ్చినప్పుడు టీడీపీ ప్రభుత్వం తన కోసం సుమారు 25 లక్షలు ఖర్చు చేసిందని వార్త రాసిందని.. దీనికి సంబంధించి అప్పుడు తాను ఆధారాలు చూపించాలంటూ పత్రిక పై లీగల్ నోటీసు జారీ చేశానని లోకేష్ తెలిపారు.

# ట్యాంక్ బండ్ ఘటనలో యువకుడు మిస్సింగ్

హైదరాబాద్ జనవరి 27

ట్యాంక్ బండ్ లో అగ్ని ప్రమాదం రెండు బోట్లు దగ్ధంలో ఓ యువకుడు మిస్సింగ్ అయ్యాడు. నాగారం కు చెందిన అజయ్ (21) తన ఫ్రెండ్స్ తో వచ్చి బోటులో ఎక్కాడు. ఘటన తరువాత రాత్రి హుస్సేన్ సాగర్ లో అజయ్ తో ఉన్న ఫ్రెండ్స్ అందరు సురక్షితంగా వున్నారు. అజయ్ (21) మాత్రం రాలేదు. దాంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. పోలీసులు అజయ్ ఏ హాస్పిటల్ లో లేదు అంటున్నారు.

# అదృశ్యమైన బాలికను కొద్ది గంటల్లోనే కనుగొన్న పోలీసులు

విజయనగరం జనవరి 27

కొత్తవలస మండలం మంగళపాలెంకు చెందిన బాలిక అదృశ్యం కేసును కొత్తవలస పోలీసులు కొద్ది గంటల్లోనే ఛేదించి, ట్రేస్ చేసిన బాలికను బంధువులకు అప్పగించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సోమవారం తెలిపారు.

వివరాల్లోకి వెళ్ళితే.. కొత్తవలస మండలం మంగళపాలెం గ్రామానికి చెందిన వెలమ చరిష్మా (11) లక్కవరపు కోట ఎ.పి.మోడల్ స్కూలులో 5వ తరగతి చదువుతుంది. జనవరి 26న స్కూలులో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు గాను వెళ్ళి, వేడుకల అనంతరం తన స్నేహితురాలితో కలిసి జమ్మాదేవి పేటలోని వారింటికి ఇంటికి వెళ్ళారు. సాయంత్రం వారింటి నుండి ఆర్టీసి బస్సులో బయలుదేరి మంగళపాలెం బస్టాప్ వద్దకు వచ్చి, ఒక మెడికల్ షాపు వద్ద నుండి తన తండ్రితో ఫోనులో మాట్లాడి, స్కూలు నుండి వచ్చేసినట్లుగా తెలపగా, అందుకు తండ్రి ఆమెను ఇంటికి వెళ్ళమని చెప్పారు. అయినప్పటికీ, ఆమె సాయంత్రం వరకు ఇంటికి చేరక పోవడంతో ఆందోళన చెంది, కొత్తవలస పోలీసులకు ఫిర్యాదు చెయ్యగా, పోలీసులు తక్షణమే స్పందించి, కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారన్నారు.

కొత్తవలస సిఐ షణ్ముఖరావు తప్పిపోయిన బాలిక ఫోటోలను విశాఖపట్నం సిటీ పోలీసులకు పంపి, బాలికను వెతికే ఏర్పాట్లు చేసారు. అదే విధంగా ఎస్ఐ సుదర్శనరావుతో ప్రత్యేకంగా ఒక బృందాన్ని ఏర్పాటు చేసి, బాలికను కనుగొనేందుకు చర్యలు చేపట్టారు. ఎస్ఐ సుదర్శనరావు అదృశ్యమైన బాలిక స్నేహితులు, మెడికల్ షాపు, తోపుడు బండ్ల వ్యాపారులను, స్థానికులను విచారణ చేసి, అదృశ్యమైన బాలికకు సంబంధించిన కొంత సమాచారం రాబట్టారు. అనంతరం, సిసి కెమెరాల ఫుటేజులను పరిశీలించి, బాలికను ట్రాక్ చేసి, పెందుర్తి వైపు వెళ్ళినట్లుగా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు పెందుర్తి మరియు చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో బాలిక గురించి విచారణ చేపట్టి, చివరకు పెందుర్తి బస్టాప్ వద్ద చరిష్మాను గుర్తించి, కొత్తవలస తీసుకొని వచ్చి, ఆమె బంధువులకు అప్పగించడంతో కథ సుఖాంతం అయ్యిందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

# పురుగులమందు సేవించి వ్యక్తి ఆత్మహత్య

## - తన చావుకు ఆ ముగ్గురే

## - వైరల్ అవుతున్న సెల్ఫీ వీడియో

డోర్నకల్: , జనవరి 27,

పురుగుల మందు సేవించి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం మండలంలో చోటుచేసుకుంది.మృతుడి సెల్ఫీ వీడియో కథనం ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం తోడేళ్లగూడెం గ్రామానికి చెందిన పగడాల సతీష్ (30)తన చావుకు అదే గ్రామానికి చెందిన వెంకన్న,పవన్,చరణ్ కారకులని ఆరోపించాడు.!తనను అనేక ఇబ్బందులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశాడు.స్టేషన్లో తన ఫిర్యాదు పట్టించుకోలేదని కారకులు దౌర్జన్యంగా తనపై కేసు నమోదు చేయించారని ఆరోపించాడు. తనకు ఇద్దరు పిల్లలు కుటుంబానికి న్యాయం చేయాలని పురుగుల మందు తాగి చనిపోతున్నట్లు పేర్కొన్నాడు.అట్టి వీడియో సామాజిక మాధ్యమంలో వైరల్ అవుతుంది.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అమల్లోకి ప్రత్యేక అధికారుల పాలన

వరంగల్, జనవరి 27

తెలంగాణలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పాలక మండళ్ల పదవీ కాలం జనవరి 26తో ముగిసింది. దీంతో.. ఆయా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారుల్ని నియమిస్తు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో..సోమవారం నుంచి వీటిలో ప్రత్యేక అధికారుల పరిపాలనలోకి వెళ్లనున్నాయి.మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ విడుదల చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల్లో ఈ వివరాల్ని వెల్లడించింది. దీని ప్రకారం..2020లో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించారు. వాటి పదవీ కాలమైన ఐదేళ్లు పూర్తయ్యింది. వాస్తవానికి ఐదేళ్ల పదవీ కాలం ముగియడానికి ముందే స్థానిక సంస్థల ఎన్నికల్ని నిర్వహించి, నూతన పాలక వర్గాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కానీ వివిధ కారణాలతో ప్రభుత్వ ఇప్పటి వరకు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించలేదు. దాంతో.. ఆయా పాలక వర్గాల స్థానాల్లో ప్రత్యేక అధికారుల్ని నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు.. జనవరి 26తో 129 మున్సిపాలిటీలకు పదవీ కాలం ముగిసింది. రెండు రోజుల తర్వాత అంటే 28 జనవరి నాటికి కరీంనగర్ కార్పొరేషన్ పాలక వర్గం పదవీ కాలం ముగిసిపోనుంది. ప్రస్తుతానికి వీటి పరిపాలనను ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలోకి వెళ్లనుండగా, కొత్త పాలక మండళ్లు ఏర్పడే వరకు వీరు నేతృత్వం వహించనున్నారు. ఇందుకోసం.. 128 మంది ప్రత్యేక అధికారుల్ని ప్రభుత్వం ఎంపిక చేసి బాధ్యతలు అప్పగించింది. కాగా.. నర్సాపూర్ మున్సిపాలిటీని మంచిర్యాల, కొత్తపల్లి మున్సిపాలిటీని కరీంనగర్ మున్సిపాలిటీలో విలీనం చేయడం ద్వారా రెండు స్థానాలు తగ్గిపోయినట్లు వెల్లడించింది.

# నూతన డి ఎం ఈ డాక్టర్ నరేంద్ర కుమార్ కు శుభాకాంక్షలవెల్లువ

హైదరాబాద్ జనవరి 27,

తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ నూతన డి ఎం ఈ డాక్టర్ నరేంద్ర కుమార్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ఎన్ ఎం ఓ జనరల్ సెక్రెటరీ డాక్టర్ సురేంద్ర బాబు.హైదరాబాద్ లోని కోఠి ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఆయనను కలిసిజ్ఞాపిక అందించి, పలువురుశుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా డీ ఎం ఈ డాక్టర్ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజలకు సంతృప్తికరమైన వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలు, ప్రభుత్వ దవాఖానాలను బలోపేతానికి కృషి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తనపై నమ్మకంతో తొలి రెగ్యులర్ డి ఎం ఈ గా నియమించడం పట్ల ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. వైద్య విద్యార్థుల్లోఆత్మస్థైర్యం పెంచడంతో పాటు వైద్య బోధన సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.అనంతరం డాక్టర్ సురేంద్రబాబు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 10 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా డాక్టర్ నరేంద్ర కుమార్ ను రెగ్యులర్ డిఎంఈ గా నియమింపబడడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఇప్పడివరకు ఇన్చార్జి డిఎంఈ లు మాత్రమేఉన్నారన్నారు.తెలంగాణ ఏర్పడినప్పుడు కేవలం 5 ప్రభుత్వ కళాశాలలు, టీచింగ్ హాస్పిటల్స్ఉండేవని...ప్రస్తుతం 34 ప్రభుత్వ కళాశాలు,టీచింగ్ హాస్పిటల్ లు వున్నాయన్నారు.అంతే కాకుండా రెగ్యులర్ డిఎంఈ లేకపోవడం వలన చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నమన్నారు.రెగ్యులర్ డిఎం ఈ రావడంశుభపరిణామం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కి, వైద్య ఆరోగ్యం మంత్రి దామోదర్ రాజనర్సింహ కు తెలంగాణ నేషనల్ మెడికల్ ఆర్గనైజేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

# కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందుకోవడం చాల ఆనందం

## ఎంపీడీవో జీవీ సుబ్బరాజు

కౌతాళంమండల పరిధిలో అధికారులు, సచివాలయం సిబ్బంది కి. గ్రామ సర్పంచ్ లకు,రైతులకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్న శుభ సందర్భంగా ఆదివారం గణతంత్ర వేడుకల్లో ఉత్తమ పురస్కారం అవార్డు లభించింది. కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కార అందుకోవడం చాలా చాలా ఆనందకర విషయం అని నా సేవలు గుర్తించినందుకు సదా వారికి నేను రుణపడి ఉంటాను అని అతని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# రాజకీయాల్లోకి నిశాంత్...

పాట్నా, జనవరి 27, ( బీహార్ రాజకీయాల్లో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్. నితీష్ కుమార్ తన కుమారుడు నిశాంత్ కుమార్‌ను రాజకీయాల్లోకి తీసుకురావాలని నిర్ణయించుకున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. హోలీ తర్వాత ఆయన అధికారికంగా రాజకీయాల్లోకి వస్తారని.. ఆ మేరకు ముహుర్తం నిర్ణయించినట్లు బీహార్ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోందినిశాంత్ కుమార్ రాజకీయాల్లోకి రావడాన్ని బీజేపీకి చెందిన మంత్రి ప్రేమ్ కుమార్ స్వాగతించారు. నిశాంత్ కుమార్ రాజకీయాల్లోకి వస్తే స్వాగతిస్తానని అన్నారు. ఇది ప్రజాస్వామ్యమని, రాజకీయాల్లోకి వచ్చే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. నిశాంత్ కుమార్ నవ యువకుడు.. ఆయన రాక బీహార్ అభివృద్ధికి ఊపునిస్తుందన్నారు. ఆయన రాజకీయ రంగ ప్రవేశాన్ని స్వాగతిస్తానని చెప్పారు.బీహార్ సీఎం నితీష్ కుమార్, ఆయన ధివంగత భార్య మంజు సింగ్‌ల ఏకైక కుమారుడు నిశాంత్ కుమార్. ఆయన వయసు 38 ఏళ్లు. ప్రస్తుతం ఆయన రాజకీయాలు, టీవీ డిబేట్లు, సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ వస్తున్నారు. బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి ఇంజినీరింగ్ డిగ్రీ చదివారు.జనవరి 8న, నిశాంత్ కుమార్ తన స్వస్థలమైన భక్తియార్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో తన తండ్రితో కలిసి కనిపించాడు. ఆ సమయంలో, ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వచ్చే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మరోసారి ఏఆజ, తన తండ్రికి ఓటు వేయాలని కోరారు. తద్వారా రాష్ట్రంలో మళ్లీ తమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.భక్తియార్‌పూర్‌లో జరిగిన కార్యక్రమం తర్వాత, నిశాంత్ కుమార్ రాజకీయాల్లోకి రావచ్చని జేడీయూ సీనియర్ నాయకుడు, బీహార్ మంత్రి శ్రవణ్ కుమార్ అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంపై నిశాంత్‌కుమార్‌కు పూర్తి అవగాహన ఉందని, ఆయన ప్రగతిశీల యువకుడని చెప్పారు. ఆయనలాంటి ఆలోచనలు ఉన్న యువత



రాజకీయాల్లోకి రావాలని అన్నారు. అదే సమయంలో.. నిశాంత్ కుమార్‌ను రాజకీయాల్లోకి తీసుకురావాలని జేడీయు పార్టీ కార్యకర్తలు చాలా కాలం నుంచి కోరుతున్నారు.దీనికి ముందు, నిశాంత్ కుమార్ చివరిసారిగా 2015లో తన తండ్రి ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు. అప్పట్లో ఆయన రాజకీయాల్లోకి వచ్చే యోచన లేదని స్పష్టంచేశారు. తనకు రాజకీయాలపై ఆసక్తి లేదని, ఆధ్యాత్మిక మార్గాన్ని అనుసరించాలని ఎంచుకున్నట్లు తెలిపాఅయితే ఇప్పుడు నిశాంత్ కుమార్ రాజకీయ అరంగేట్రానికి రంగం సిద్ధమయ్యిందన్న ఊహాగానాలు బీహార్ రాజకీయాల్లో జోరుగా సాగుతున్నాయి. వచ్చే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన చురుకైన పాత్ర పోషిస్తారని ప్రచారం జరుగుతోంది. నిశాంత్‌ను రాజకీయాల్లోకి తీసుకురావాలని నితీష్ కుమార్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై జేడీయు లేదా నితీష్ కుమార్ నుంచి దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.బీహార్ అసెంబ్లీకి ఈ ఏడాది అక్టోబర్ లేదా నవంబర్ నెలలో ఎన్నికలు జరగనున్నాయి. ఆ రాష్ట్రంలో మొత్తం 243 స్థానాలు ఉండగా.. మరోసారి అక్కడ అధికార పగ్గాలు సొంతం చేసుకోవాలని ఎన్డీయే ఉవ్విళ్లూరుతోంది.

# రిటైర్మెంట్ మళ్లీ.... పెంచుడేనా

హైదరాబాద్, జనవరి 27,

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త టెన్షన్ పట్టుకుంది. ప్రభుత్వం రిటైర్‌మెంట్ వయస్సును మళ్లీ పెంచే ఆలోచన చేస్తుందనే టాక్ ప్రభుత్వ ఆఫీసుల్లో బిగ్ సౌండ్ చేస్తుంది. పరిస్థితి చూస్తుంటే నిజమే కావొచ్చనే అనుమానాలు కలుగుతున్నాయి.రిటైర్డ్ ఉద్యోగుల అంశం తెలంగాణ ప్రభుత్వానికి భారంగా మారిపోయింది. ఇప్పటికే రేవంత్ సర్కార్.. ఆర్థిక కష్టాలతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఆరు గ్యారెంటీలకు, సంక్షేమ పథకాలకు నిధుల కొరత వేధిస్తోంది. వీటికి తోడు అప్పులకు చెల్లిస్తున్న వడ్డీలు తడిసి మోపెడు అవుతున్నాయట.మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు ఇప్పుడు ఉద్యోగుల రిటైర్మెంట్ అంశం కూడా సర్కార్‌కు సవాల్‌గా మారిందని తెలుస్తోంది. ఈ ఏడాది మార్చి నాటికి సుమారు 8వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్ కాబోతున్నారు. అంతే కాదు వచ్చే నాలుగేళ్లలో సుమారు 38 వేల మందిపైగా ఉద్యోగ విరమణ స్టేజ్‌లో ఉన్నారట. అయితే వీరందరికి బెనిఫిట్స్ చెల్లించడం సర్కార్‌కు పెను భారమనే చర్చ జరుగుతోంది..ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్‌మెంట్ తర్వాత సర్కార్ చెల్లించాల్సిన బెనిఫిట్స్ చాలానే ఉంటాయి. వారి మూల వేతనం ప్రకారం ఊఖీం, అఅం, ఆంలను కలుపుకొని మొత్తం వేతనానికి 10 రెట్లు లీవ్ శాలరీ రూపంలో ఇవ్వాల్సి ఉంటుంది. రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఒక్కొక్కరికి సగటున 30 నుంచి 50 లక్షల రూపాయలు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది. ఈ మార్చి చివరి నాటికి 8 వేల మంది ఉద్యోగులు రిటైర్ కానున్నారని అధికారిక వర్గాలు చెబుతున్నాయి. 2025 డిసెంబర్ నాటికి సుమారు 10 వేల మంది ఉద్యోగులు పదవీ విరమణ చేయనున్నట్లు తెలుస్తోంది.ఇదే క్రమంలో 2026, 2027 లోనూ దాదాపు 10 వేల మంది చొప్పున ఉద్యోగులు రిటైర్ కానున్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. 2028లో మరో 8 వేల మంది విరమణ చేస్తారు. వీరందరికి బెనిఫెట్స్ చెల్లించాలంటే ప్రభుత్వానికి అదనంగా ప్రతి ఏడాది సుమారు 5వేల కోట్ల రూపాయలు ఖచ్చితంగా అవసరమవుతాయి. అంటే నెలకు తక్కువలో తక్కువ 400 కోట్లు ఉద్యోగ విరమణ చేసే ఉద్యోగులకే కేటాయించాలన్నమాట.గత ఏడాది రిటైర్‌మెంట్ అయిన ఉద్యోగులతో పాటు, ఈ ఏడాది రిటైర్ అవుతున్న ఉద్యోగులకు దాదాపు 3వేల 200 కోట్ల రూపాయల వరకు అవసరం అవుతాయని అంచనా వేస్తున్నారు అధికారులు. అసలే ఆర్థిక కష్టాలను ఎదుర్కొంటున్న తెలంగాణ ప్రభుత్వం రిటైర్ ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లించే పరిస్థితుల్లో లేదని సచివాలయ వర్గాలు చెబుతున్నాయిఐతే ఇదంతా బీఆర్‌ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమే అని కాంగ్రెస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. ఉద్యోగుల ఏజ్ లిమిట్‌ను గత ప్రభుత్వం పెంచింది. ప్రభుత్వ ఉద్యోగ విరమణ వయస్సును 58 నుంచి 61 సంవత్సరాలకు పెంచారు. 2021లో తీసుకున్న ఈ నిర్ణయంతో 2024 మార్చి 31 వరకు తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్‌మెంట్లు దాదాపు జరగలేదు.దీంతో గత ప్రభుత్వం వీరికి ఎలాంటి చెల్లింపులు చేయాల్సిన అవసరం రాలేదు. ఇక రేవంత్ సర్కార్ వచ్చిన 3 నెలల నుంచే పదవీ విరమణలు మొదలవ్వడంతో ఒక్కసారిగా భారం పడుతోంది. రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ పే చేయడం సర్కార్‌కు సవాల్‌గా మారిందట.రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ కోసం వచ్చే నాలుగేళ్ల కాలంలో 20వేల కోట్ల రూపాయల భారం పడొచ్చని అంచనా వేస్తోంది ఆర్థిక శాఖ. ఈ భారం నుంచి తప్పించుకునేందుకు ఈ ప్రభుత్వం కూడా రిటైర్‌మెంట్ ఏజ్‌ను పెంచే ఆలోచన చేస్తోందని టాక్ వినిపిస్తోంది. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగుల రిటైర్మెంట్ ఏజ్ 62 ఏళ్లుంటే.. తెలంగాణలో 61 ఏళ్లుగా ఉంది. ఈ క్రమంలోనే ప్రస్తుతం ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంచితే ఎలా ఉంటుందనే ప్రతిపాదనను పరిశీలిస్తోందటఐతే పదవీ విరమణ వయస్సు పెంపుతో ఉద్యోగుల్లోనూ పని చేసే శక్తి ఉండదని టాక్ కూడా వినిపిస్తోంది. ఆరుపదుల వయస్సు దాటినా.. సేవలు అందించడం కష్టమే అంటున్నారు. ఇటు ప్రభుత్వ ఆలోచనను నిరుద్యోగులు, ప్రతిపక్షాలు సైతం తప్పుబడుతున్నాయి. దీంతో ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను బాండ్స్ లేదా మంత్లీ ఇన్‌స్టాల్‌మెంట్ రూపంలో చెల్సించే అవకాశాలను సైతం తెలంగాణ ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి ఉద్యోగ విరమణ వయస్సుపై సర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది అటు ఉద్యోగుల్లో, ఇటు నిరుద్యోగుల్లో ఉత్కంఠగా మారింది.

# బీసీ మంత్రంపైనే బీజేపీ ఆశలు

హైదరాబాద్, జనవరి 27, సౌత్‌పై పట్టుకోసం బీజేపీ ప్రయత్నిస్తోంది. ముఖ్యంగా తెలంగాణపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఈ సమయంలోనే తెలంగాణ బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎంపిక తెరపైకి వచ్చింది. చాలామంది నేతలు అధ్యక్ష పదవిని ఆశిస్తున్నారు. కాషాయ పార్టీ అధిష్టానం మాత్రం ఈటెల రాజేందర్ వైపే మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది.రాజకీయ వ్యూహాలు రచించడం, వాటిని పకడ్బందీగా అమలు చేయడంలో ప్రస్తుత బీజేపీ పెద్దలు ఎక్స్‌పర్ట్. బీజేపీ ఓ ప్లాన్ చేస్తుంది.. దానికి కౌంటర్ ఇవ్వాలనే ఆలోచన కూడా రాజకీయ ప్రత్యర్థులకు రాకుండా జాగ్రత్తపడతారు. గతంలో అలా ఎన్నో వ్యూహాలు రచించి అమలు చేశారు. రాజకీయ లబ్ధి పొందారు. వేరే రాష్ట్రాల సంగతి ఎలా ఉన్నా.. ఇప్పుడు బీజేపీ పెద్దల దృష్టి తెలంగాణపై పడింది. రాష్ట్రంలో పట్టుకోసం కమలదళం ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలోనే కొత్త అధ్యక్షుడి ఎంపిక అంశం తెరపైకి వచ్చింది.ప్రస్తుతం తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా కిషన్ రెడ్డి ఉన్నారు. అటు కేంద్రంలోనూ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ రెండు బాధ్యతలతో కిషన్ రెడ్డికి పని భారం పెరుగుతోంది. దీంతో తెలంగాణ బీజేపీ కొత్త సారథిని నియమించాల్సి వస్తోంది. అయితే.. అధ్యక్ష పదవి కోసం చాలామంది నేతలు గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్నవారు, ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలు ప్రెసిడెంట్ పోస్టు కోసం పోటీ పడుతున్నారు. కానీ.. బీజేపీ పెద్దలు మాత్రం మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ వైపే మొగ్గు చూపుతున్నట్టు పొలిటికల్ సర్కిల్‌లో చర్చ జరుగుతోంది.ఈటెల రాజేందర్ తెలంగాణ రాజకీయాల్లో పరిచయం అక్కర్లేని నేత. తెలంగాణ ఉద్యమంలో ఈటెల పాత్ర మరువలేనిది. తొలి తెలంగాణ ప్రభుత్వంలో ఈటెల మంత్రిగా పనిచేశారు. రెండోసారి కూడా కేసీఆర్ మంత్రివర్గంలో కీలక శాఖలు నిర్వహించారు. అన్ని పార్టీల నేతలతో ఈటెలకు మంచి సంబంధాలు ఉన్నాయి. ముఖ్యంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలతోనూ సత్సంబంధాలు ఉన్నాయి. వివాదాలకు దూరంగా ఉంటారనే పేరుంది. ఏ విషయంపై అయినా జాగ్రత్తగా మాట్లాడతారు. అందుకే బీజేపీ ఈటెల వైపు మొగ్గుచూపుతోందని తెలుస్తోంది.బీజేపీ తెలంగాణలో బీసీ మంత్రాన్ని నమ్ముకున్నట్టు తెలుస్తోంది. అందుకే ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన ఈటెలకు బాధ్యతలు అప్పగిస్తే.. రాజకీయంగా లబ్ధి జరగవచ్చని కమలం పార్టీ పెద్దలు భావిస్తున్నట్టు సమాచారం. అంతేకాకుండా ఈటెల సతీమణిది రెడ్డి సామాజికవర్గం. ఇది కూడా తమకు కలిసొస్తుందని బీజేపీ నమ్ముతున్నట్టు తెలుస్తోంది. అటు ఇతర బీసీ కులాల్లోనూ ఈటెలకు మంచి ఫాలోయింగ్ ఉంది. దీన్ని తమకు అనుకూలంగా మార్చుకోవాలని కాషాయదళం భావిస్తున్నట్టు బీజేపీలో చర్చలు జరుగుతున్నాయి.ఇటీవల కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కొత్త అధ్యక్షుడి ఎంపికపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీజేపీ అధ్యక్షుడు కావాలంటే ఆర్ఎస్ఎస్ నేపథ్యం అవసరం లేదని స్పష్టం చేశారు. ఆయన చేసిన ఈ కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి. ఈటెలను దృష్టిలో పెట్టుకొనే ఈ వ్యాఖ్యలు చేసినట్టు చర్చ జరిగింది. అటు బీజేపీలో ప్రస్తుతం నంబర్ 2గా ఉన్న అమిత్ షా.. ఈటెల రాజేందర్ పట్ల సానుకూలంగా ఉన్నట్టు తెలిసింది. వేరే నాయకులతో పోలిస్తే.. ఈటెల కు బాధ్యతలు అప్పగిస్తే లాభం జరగవచ్చని బీజేపీ భావిస్తున్నట్టు చర్చ జరుగుతోంది.తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి రేసులో ముగ్గురు నేతలు ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. షార్ట్ లిస్ట్‌లో ఈటెల రాజేందర్, డీకే అరుణ, రామచంద్రరావు పేర్లు ఉన్నట్లు తెలుస్తోంది. వీరితోపాటు.. రఘునందన్ రావు, ధర్మపురి అర్వింద్, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, రాజాసింగ్, చింతల రామచంద్రారెడ్డి కూడా అధ్యక్ష పదవి రేసులో ఉన్నట్టు ప్రచారం జరిగింది.

# శ్రీచైతన్య విద్యాసంస్థల సెంట్రల్ కిచెన్ లైసెన్స్ రద్దు

హైదరాబాద్

మాదాపూర్లోని శ్రీచైతన్య విద్యాసంస్థలకు సంబంధించిన సెంట్రల్ కిచెన్ లైసెన్సును ఫుడ్ సేఫ్టీ డిపార్ట్మెంట్ రద్దు చేసింది. ఇటీవల ఈ కిచెన్లో ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు జరిపారు. ఈ కిచెన్ నుంచే గ్రేటర్ హైదరాబాద్లోని చైతన్య కాలేజీల హాస్టళ్లకు ఫుడ్ సరఫరా చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు. వేల మందికి భోజనం తయారుచేస్తున్న కిచెన్ అపరిశుభ్రంగా ఉండడంపై ఫుడ్ సేఫ్టీ అధికారులు మండిపడ్డారు. కిచెన్లో పాడైపోయిన ఆహార పదార్థాలు నిల్వ ఉన్నట్టు గుర్తించారు. ఈ మేరకు అధికారులు మాదాపూర్(ఖానామెట్)లోని చైతన్య విద్యాసంస్థల సెంట్రల్ కిచెన్ లైసెన్సును రద్దు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

## తాండూర్ సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్

;తాండూర్

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కోరుతూ ట్రాఫిక్ నిబంధనలపై తాండూర్ సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ అవగాహన కల్పించారు.సోమవారం రోజున ఐ.బి కేంద్రంలో నిర్వహించిన జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవల్లో భాగంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా తమ వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను లైసెన్స్ ఇన్సూరెన్స్ తప్పకుండా కలిగి ఉండాలని తెలిపారు. అలాగే మైనర్లకు వాహనాలను ఇవ్వవద్దని నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలను నడుపవద్దని అలా చేసినట్లయితే కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఆటో డ్రైవర్లు మితిమీరి ప్రయాణికులను ఎక్కించరాదని నాలుగు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలని ద్విచక్ర వాహనంపై ముగ్గురు వెళ్లరాదని హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు .అలాగే ఐబీ కేంద్రంలో శనివారం అంగడి బజార్ నుండి తాండూర్ బస్టాండ్ వరకు రహదారి ప్రక్కన ఉన్న దుకాణం యజమానులందరూ రోడ్డుకు అడ్డంగా వాహనాలను నిలుపకుండా చూడాలని కోరారు.శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

# బిఅర్ఎస్ తిరిగి అధికారంలోకి రావాడం ఖాయం

సూర్యాపేట జిల్లా, జనవరి 27: బిఅర్ఎస్ తిరిగి అధికారంలోకి రావాడం ఖాయం అని కోదాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం అనంతగిరి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ,పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా అని అన్నారు.స్థానిక ఎన్నికలలో సత్తాచాటాలి అని పిలుపునిచ్చారు.ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం అయింది అని తెలిపారు. సంవత్సరం కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలిపే పరిస్థితి వచ్చింది అన్నారు. బడికి పోయే పిల్లల నుండి పింఛన్లు అందుకునే అవ్వా ,తాతల దాకా రోడ్లు ఎక్కారంటే ఆ ఘనత రేవంత్ రెడ్డిదే అని తెలిపారు.కేసీఆర్ బతుకమ్మ పండుగ వేల చీరెలు ఇచ్చిండు, కేసీఆర్ కిట్లు, న్యూట్రీషన్ కిట్లు ఇచ్చిండు, చెరువుల్లో చేపలు వేసిండు. గొర్రెలు ఇచ్చిండు

కేసీఆర్ ప్రభుత్వం పోయాక అన్నీ పోయాయి అని అన్నారు. నేడు 10వేలు, రేపయితే 15వేల రైతు భరోసా అన్నారు.మహిళలకు 2500 అన్నడు. ప్రతి మహిళకు 25వేల బాకీ పడ్డడు అని తెలిపారు.బతుకమ్మ చీరెలు అన్నడు, 500 ఇస్తడు అన్నడు ఎగ్గొట్టిండు అని అన్నారు వృద్ధులకు 4వేల పింఛన్ ఇస్తా అని మాట తప్పిండు,

ఇచ్చే రెండు వేల పింఛన్ కూడా రెండు నెలలు ఎగ్గొట్టిండు అని గుర్తు చేశారు.పింఛన్లు దగారైతులకు బోనస్ దగా,రుణమాఫీ దగా,తులం బంగారం దగా,విద్యార్థులకు జాబ్స్ దగా,మహిళలకు 2500 దగా,

అన్నీ దగా ఎనుముల రేవంత్ రెడ్డి కాదు, ఎగవేతల రెడ్డిచీఫ్ మినిస్టర్ కాదు, చీటింగ్ మ్యాన్అన్ని పంటలకు బోనస్ అని మోసం చేసిండు అని ఆయన తెలిపారు.ఓట్ల ముందు డిసెంబర్ 9 తారీఖు రుణమాఫీ అన్నడు,పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఆగస్టు 15నాటికి పూర్తి చేస్తా అన్నడు అని గుర్తు చేశారు.దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారు.రుణమాఫీ డిసెంబర్ 9, 2024 వరకు చేస్తానని ఇప్పుడు అంటున్నారు, అది కూడా 3లక్షల మందికే అట ఈ రుణమాఫీ పైసలన్నా పడ్డయి అంటే బీఆర్ఎస్ పార్టీ నిలదీయడం వల్లనే అని ఆయన గుర్తు చేశారు.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అనేది పెద్ద మోసంనిరుద్యోగ యువత పై అరాచకం చేస్తున్నారు.ఆరు గ్యారెంటీల బాధ్యత నాది అని చెప్పిన సోనియా గాంధీ ఎక్కడున్నారు. అధికారం వచ్చాక పత్తా లేకుండా పోయారు.కాంగ్రెస్ వికృత వైఖరి పట్ల గ్రామ గ్రామాన చర్చలు పెట్టాలి. ప్రజలు, రైతులు, యువత అందరికీ అర్థమయ్యేలా వివరించాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గులోత్ శ్రీనివాస్ నాయక్, మాజీ సొసైటీ చైర్మన్ ఉషారాణి హనుమంతరావు, పార్టీ నాయకులు మట్టపల్లి పుల్లయ్య గౌడ్, పూర్ణచందర్, అఫ్జల్, బిక్షం, మట్టపల్లి సైదులు, అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు, సింగల్ విండర్ డైరెక్టర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆ గ్రామంలో మందు బ్యాన్

నిజామాబాద్, జనవరి 27, ( ''తెలంగాణలో మందు తాగటమంటే.. అదేదో వ్యసనం కాదు.. అలవాటుపడిన సంప్రదాయం..'' అని ఓ సినిమాలో హీరో డైలాగ్ చెప్తాడే కానీ.. నిజానికి చాలా ప్రాంతాల్లో మద్యానికి బానిసలై చాలా మంది తమ జీవితాలు నాశనం చేసుకుంటున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. పండుగకో పబ్బానికో ఆనందంగా ఉన్నప్పుడో బాధ పలకరించినప్పుడు.. స్నేహితుడు కలిశాడనో.. ఇలా కొన్ని సందర్భాలున్నప్పుడు తాగితే ఓకే కానీ.. తాగేందుకే సందర్భాలు క్రియేట్ చేసుకుంటుంటారు కొందరు. మరికొందరికైతే.. సందర్భమూ అవసరం లేదు.. సోపతీ అక్కర్లేదు.. మందు తాగాలన్న యావ ఒక్కటే. అలాంటి వాళ్లు ఎంతో మంది.. తాగి తాగి వారి లివర్లను పాడు చేసుకోవటమే కాదు.. జీవితాలను కూడా రోడ్డున పడేస్తున్నారు. ఈ క్రమంలో.. కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం పోతాయిపల్లి గ్రామస్థులు సంచలన నిర్ణయం తీసుకున్నారు. పోతాయిపల్లి గ్రామస్థులు తమ గ్రామంలో మద్యనిషేధం విధిస్తున్నట్లు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గ్రామంలో బెల్టుషాపులు ఎక్కువటం వల్ల యువకులు, రైతుకూలీలు మద్యానికి బానిసలై ఆర్థికంగా నష్టపోతున్నారని.. కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్న విషయాలను పరిగణలోకి తీసుకుని.. మద్యనిషేధం విదిస్తున్నట్లు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ప్రకటించారు. ఈ మద్యనిషేధ తీర్మానం.. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి అమల్లోకి రానుందని తెలిపారు.అయితే.. ఫిబ్రవరి ఒకటో తారీఖు నుంచి గ్రామంలో ఎవరైనా మద్యం విక్రయిస్తే వారికి రూ.60 వేల జరిమానా విధిస్తామని తీర్మానం చేశారు. అంతే కాదండోయ్.. మద్యం విక్రయిస్తున్న వారిని గుర్తించి గ్రామపెద్దలకు సమాచారమిచ్చిన వారికి.. రూ.10 వేల నజరానా కూడా అందించనున్నట్టు ప్రకటించారు. కేవలం తమ గ్రామంలో మద్యనిషేధమే కాదు.. సమీప గ్రామాలకు చెందిన వ్యక్తులు పోతాయిపల్లితో పాటు గ్రామ శివార్లలో మద్యం సేవించటాన్ని



కూడా అంగీకరించమని తెలిపారు. అలా ఎవరైనా మద్యం సేవిస్తే వారికి కూడా రూ.5 వేల జరిమానా వేయాలని తీర్మానించారు.తీర్మానం అయితే.. వినేందుకు బాగానే ఉంది కానీ.. అమలు ఎలా జరుగుతుందన్నది చూడాలి. ఇలా గతంలోనూ చాలా గ్రామాల్లో మద్యనిషేధ తీర్మానాలు చేసిన దాఖలాలు ఉన్నాయి. అయితే.. తీర్మానం చేసిన కొన్ని రోజులు చాలా సీరియస్‌గా తీసుకుని ఎవ్వరూ మద్యాన్ని ముట్టకుండా జాగ్రత్తగా ఉంటారు. కానీ.. కొద్దిరోజుల తర్వాత మందుబాబులు మెల్లిగా.. తమ పని తాము కానిచ్చేస్తుంటారు. ఊర్లో అమ్మకుండా అయితే జాగ్రత్తలు తీసుకుంటారు కానీ.. తాగకుండా ఎవరు మాత్రం ఎలా ఆపగలరు. గ్రామపెద్దలో, ఇంకెవరో ఎంత చెప్పినా, ఇంకెంత కట్టడి చేసినా.. మనలో ఆ మార్పు వచ్చే వరకు ఎలాంటి లాభం ఉండదు. పట్టి పట్టి పంగనామాలు పెడితే.. పక్కకుపోయి తుడిచేసుకున్నారన్న సామెతలా మారిపోతుంది.

# కళాతోరణానికి అంతా రెడీ

వరంగల్, జనవరి 27,వరంగల్ కాకతీయ కళాతోరణం.. తెలంగాణ చరిత్రలో దీనికి ప్రత్యేక స్థానం ఉంది. ఈ అద్భుత నిర్మాణం కేవలం ఒక కట్టడం మాత్రమే కాదు.. కాకతీయ రాజవంశం ఘన చరిత్ర, కళాత్మక నైపుణ్యం, శిల్పకళా వైభవానికి నిదర్శనం. అంతటి ప్రాధాన్యం గల కాకతీయ కళాతోరణం గురించి 7 ఆసక్తికరమైన విషయాలు ఇలా ఉన్నాయి.వరంగల్ కాకతీయ కళాతోరణం.. 12వ శతాబ్దంలో కాకతీయ రాజుల కాలంలో నిర్మించారు. ఈ కళాతోరణం వరంగల్ కోటలోని శివాలయానికి ప్రవేశ ద్వారంగా ఉండేది. కాకతీయ రాజులు తమ శక్తి, సామర్థ్యాలను ప్రదర్శించడానికి ఈ అద్భుతాన్ని నిర్మించారు. వరంగల్ కోట నాలుగు దిక్కులా ఉన్న ప్రధాన ద్వారాలను కలుపుతూ.. గణపతి దేవుడు ఖిల్లా వరంగల్ చుట్టూ 15 మీటర్ల ఎత్తయిన రాతి గోడను నిర్మించారు. ఈ గోడపై బురుజులు కూడా ఉన్నాయి. ఈ ద్వారాలను కాకతీయ కళాతోరణాలు, కీర్తి తోరణ శిల్పాలుగా పిలుస్తున్నారు. కాకతీయ కళాతోరణాలు కేవలం అలంకారం కోసం చేసిన డిజైన్ కాదు. దాని మీద కాకతీయుల పాలనా వైభవమంతా పూసగుచ్చినట్టుగా ఉంటుంది. వాళ్ల ఏలుబడిలో ఏయే అంశాలకు ప్రాధాన్యమిచ్చారో ఈ తోరణాలు తెలియజేస్తాయి. నిలబడ్డ నాలుగు పిల్లర్లు వాళ్ల పాలనలో ధర్మం నాలుగు పాదాల మీద నడిచిందనడానికి నిదర్శనం. హంసలు, మొసళ్లు, పద్మాలు, మొకలు, తలకిందులుగా వేలాడినట్టుండే తామెర మొగ్గల వంటి ఆకృతులు.. ఇలా ఎన్నో అంశాల కలబోత వరంగల్ కాకతీయ తోరణాలు. ఈ శిల్పాలు కాకతీయ శిల్పుల కళా నైపుణ్యానికి నిదర్శనంకాకతీయుల ధైర్య సాహసాలకు నిదర్శనంగా ఈ కళాతోరణాలు నిలుస్తాయి. ఢిల్లీ సుల్తానులపై కాకతీయ సేనలు చేసిన యుద్ధం గురించి.. గొడిశాలలో ఉన్న కాకతీయుల కళాతోరణం తెలుపుతోంది.

# బండి సంజయ్ వర్సెస్ పొన్నం,,,

కరీంనగర్, జనవరి27, లంగాణలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఒక్కో రోజు ఒక్కో ఆసక్తికర పరిణామంతో.. ప్రజలు ఆశ్చర్యపోతున్నాయి. నిన్నవరకు తిట్టుకున్నవాళ్లు.. తెల్లారేసరికి భూజాల మీద చేతులేసుకుని నవ్వుకుంటూ మాట్లాడుకుంటారు.. అప్పటివరకు నవ్వుకుంటూ మాట్లాడుకున్నవాళ్లు కూడా కాసేపట్లో విమర్శలు చేసుకునే విచిత్ర సందర్భాలు ఎదురవుతుంటాయి. కాగా.. ప్రస్తుతం తెలంగాణలోని కరీంనగర్‌లో నడుస్తున్న రాజకీయం చూస్తుంటే.. అలాంటి పరిణామాలే కనిపిస్తున్నాయి.గణతంత్ర దినోత్సవం సందర్భంగా రేవంత్ రెడ్డి సర్కార్ 4 పథకాలు ప్రారంభించగా.. అందులో ఇందిరా గాంధీ ఇండ్ల పథకం, కొత్త రేషన్ కార్డులపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీపై నోరుపారేసుకుంటే సహించేది లేదని బండి సంజయ్‌ని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు, ఇండ్లకు ఇందిరమ్మ పేరు పెడితే ఎందుకు డబ్బులు ఇవ్వరో చూస్తామని హెచ్చరించారు. పథకాలకు డబ్బులు బండి సంజయ్ తన ఇంట్లో నుంచి ఇవ్వడం లేదని విమర్శించారు. ఇందిరమ్మ పేరు పెడితే డబ్బులు ఇవ్వరా.. ఎలా ఇవ్వరో చూస్తామన్నారుఇందిరా గాంధీని బీజేపీ ప్రధాని అయిన వాజ్‌పాయి కాళీమాతతో పొల్చారని పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. 10 నెలల కాలంలో జీఎస్టీ రూపంలో రూ.37 వేల కోట్లను కేంద్రం వసూలు చేసిందని తెలిపారు. మరి తెలంగాణకు కేంద్రం ఎంతిచ్చిందని ప్రశ్నించారు. దీన్ దయాల్ అంత్యోదయ, దీన్ దయాల్ గృహజ్యోతి లాంటి పేర్లు పథకాలకు కేంద్రం ఎందుకు పెట్టిందని ప్రశ్నించారు. వాళ్లు ఏమైనా దేశం కోసం ప్రాణత్యాగం చేశారా.. అని మండిపడ్డారు. భారతీయులు ఇందిరమ్మను ఇంకొక్క



మాట అన్న ఊరుకోమని వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణ నుంచి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు ఒక్క రూపాయైనా రాష్ట్రానికి అదనంగా తెచ్చారా.. అన్న ప్రశ్నకు ముందుగా బండి సంజయ్ సమాధానం చెప్పాలని పొన్నం ప్రశ్నించారు.అయితే.. మొన్ననే కరీంనగర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావు.. పాల్గొన్నారు. ఈ సభలో ప్రసంగించిన బండి సంజయ్.. ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. పొన్నం ప్రభాకర్‌తో తనకు ఎలాంటి గ్యాప్స్ లేవని.. అన్ని పోయాయన్నారు. గంగుల కమలాకర్‌తో కూడా ఎలాంటి గ్యాప్స్ లేవని.. ఉన్న చిన్న చిన్న గ్యాప్స్ కూడా పోతాయని చెప్పుకొచ్చారు. కానీ.. ఆ మాట చెప్పిన తెల్లారే.. మేయర్ సునీల్ రావు కార్పొరేటర్లను పట్టుకుని బీజేపీలో చేరిపోయారు. కాగా.. ఇప్పుడు ఎలాంటి గ్యాప్స్ లేవన్న పొన్నం ప్రభాకర్.. బండి సంజయ్‌కి వార్నింగ్ ఇవ్వటం గమనార్హం.

# జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత ....

జమ్మికుంట జనవరి27,

ప్రమాదవశాత్తు గాయపడి క్షతగాత్రునిగా మిగిలిన పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం చిన్న రాత్పల్లి

గ్రామానికి చెందిన బందేల రాజశేఖర్ ఈనెల 4వ తారీఖు నా విధులు నిర్వర్తించుటకు పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోకి వెళు తుండగా తన ద్విచక్ర వాహనం నుండి క్రిందపడి తీవ్ర గాయాలు అవడంతో శస్త్ర చికిత్స ద్వారావైద్యులు ఆయన కుడి కాలు తొలగించారు .విషయం తెలుసుకున్న హుజురాబాద్ నియోజకవర్గం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్ష , కార్యదర్శులు సౌడమల్ల యోహాన్ ,ఏబూసి సంపత్, ఆధ్వర్యంలో రాజశేఖర్, కుటుంబానికి ఆదివారం రోజున ఆర్థిక సహాయాన్ని అందించి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు .ఆ తర్వాత ఎస్ ఆర్ కే డైరీ చైర్మన్ బండారి మారుతి కూడా తమ సంస్థ ద్వారా గాయపడిన జర్నలిస్టు కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు .ఫోన్ ద్వారా క్షతగాత్రుడిని పరామర్శించిన మారుతి మాట్లాడుతూ భవిష్యత్తులో ఏ జర్నలిస్టుకు ఏ ఆపద ఎదురైన అందుబాటులో ఉ ండి ఆదుకుంటానని హామీని ఇచ్చారు . అనంతరం టిడబ్ల్యు జెఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తిస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా ఉండి తోడ్పాటు అందించాలని ,అలాగే జర్నలిస్టు సంఘాలు కూడా శక్తి వంచన లేకుండా ఆర్థిక సహాయాన్ని అందించి చేయూతనివ్వాలని వారు అన్నారు .ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులతోపాటు , సంఘం సభ్యులు వలిపిరెడ్డి శ్రీనివాస్ , ఎండీ రఫీక్ ఎండి ఖాజఖాన్ ,రచ్చ రవి కృష్ణ , లతోపాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు..

======================చీచీచీ

# పంచాయితీ ప్లాన్..

## గెలుపు కోసం పార్టీల కసరత్తులు

హైదరాబాద్, జనవరి27, లోకల్ ఫైటింగ్‌కు టైమ్ దగ్గరపడుతోంది. గ్రామంలో సంగ్రామానికి సమయం ఆసన్నమైంది. రణమే మిగిలింది. అవును ఇప్పుడు తెలంగాణలో పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల చుట్టూ రాజకీయం వేడెక్కుతోంది. ఇప్పటికే గ్రామపంచాయతీలు స్పెషల్ ఆఫీసర్ల పాలనలో సాగుతున్నాయి. అన్ని ఎన్నికలు ఒకెత్తు.. స్థానిక ఎన్నికలు మరో ఎత్తు అన్నట్లుగా సాగుతుంటాయి. ఆ స్థాయిలో విలేజ్ లో పాలిటిక్స్ నడుస్తుంటాయి. కొన్ని చోట్ల సర్పంచ్ ఎన్నికలు ఏకగ్రీవం అవుతుంటాయి. ఇంకొన్ని చోట్ల హోరాహోరీ పోరు నడుస్తుంటుంది. పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తులపై జరగకపోయినా పార్టీల సానుభూతి పరుల చుట్టూ ఓట్ల మ్యాటర్ నడుస్తుంటుంది. చెప్పాలంటే ఊరు ఊరంతా ఓ పొలిటికల్ వైబ్రేషన్ నడుస్తుంటుంది.ఆ వైబ్రేషన్ షురూ అయ్యే టైమ్ రానే వచ్చింది. తెలంగాణలో ఇప్పుడు స్థానిక సమరానికి సమయం ఆసన్నమవుతోంది. ఇప్పటికే స్పెషల్ ఆఫీసర్ల పాలనలో ఉన్న గ్రామ పంచాయతీల్లో ఎన్నికల నగారా మోగబోతోంది. అటు మున్సిపల్ సమరానికి కూడా సమయం వచ్చేసింది. ఈనెల 26తో మున్సిపాలిటీల గడువు కూడా ముగియబోతోంది. దీంతో రెండూ ఒకేసారి జరుగుతాయన్న సమాచారంతో అటు గ్రామాలు, ఇటు పట్టణాల్లో పొలిటికల్ పార్టీలు స్పీడ్ పెంచుతున్నాయి.పంచాయతీ ఎన్నికల కోసమే తెలంగాణ క్యాబినెట్ ప్రత్యేకంగా భేటీ అవబోతోంది. ఆ లెక్కన గ్రీన్ సిగ్నల్ ఇచ్చేందుకే రంగం సిద్ధమవుతోందన్న చర్చ జరుగుతోంది. ఫిబ్రవరిలో 3 దశల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నట్లుగా తెలుస్తోంది. ఇటీవలే ప్రభుత్వం చేసిన కులగణన వివరాలు బీసీ డెడికేటెడ్ కమిషన్ కు చేరడంతో ఈనెలాఖరుకు సర్కారుకు రిపోర్టు ఇవ్వనుంది. ఆ ప్రకారం బీసీ రిజర్వేషన్లపై సర్కారు ప్రకటన చేయగానే పంచాయతీ ఎన్నికల ప్రక్రియ షురూ అవబోతోంది. పంచాయతీల పదవీకాలం గతేడాది ఫిబ్రవరిలోనే ముగిసింది. అయితే బీసీ రిజర్వేషన్లపై నిర్ణయం పెండింగ్ లో ఉండడం వల్లే ఎన్నికలు లేటవుతూ వచ్చాయి. దీనిపై ఏదో ఒకటి డిసైడ్ చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారుసో పంచాయతీ ఎన్నికల్లో హిట్ కొట్టేందుకు కాంగ్రెస్ పార్టీ అన్ని అస్త్రాలు రెడీ చేసుకుంటోంది. తాజాగా గ్రామసభలు నిర్వహిస్తోంది. జనవరి 26 నుంచి 4 కొత్త స్కీములు ఇచ్చేందుకు అంతా రెడీ చేసింది. రైతు భరోసా ఎకరానికి 6 వేలు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నారు. గ్రామాల్లో పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకునే క్రమంలో కాంగ్రెస్ భారీ ముందడుగు వేసింది. పంచాయతీ సహా లోకల్ బాడీ ఎన్నికలు పార్టీ గుర్తుపై జరగనప్పటికీ పార్టీ మద్దతు దారులే కీలకంగా ఉంటారు. సో అన్ని రకాల అస్త్రాలతో ఎన్నికలకు రంగం సిద్ధం చేస్తున్న పరిస్థితి.నిజానికి పంచాయతీల్లో ఎప్పుడో సర్పంచ్ ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే కాంగ్రెస్ ఎన్నికలకు ముందు బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించింది. ఆ ప్రకారం హామీ నెరవేర్చాలనుకుంటోంది. అందుకోసమే కులగణన సర్వే చేపట్టింది. ఇది 98 శాతం పూర్తయిందంటున్నారు. మరోవైపు బీసీ డెడికేటెడ్ కమిషన్ కూడా ఏర్పాటైంది. ఆ కమిషన్ కూడా రిపోర్ట్ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో కులగణన సర్వే ప్రాథమిక వివరాల ప్రకారం 50 శాతం కంటే ఎక్కువ బీసీలు ఉన్నట్లు చెబుతున్నారు. ఆ ప్రకారం 42 శాతం బీసీ రిజర్వేషన్లు స్థానిక ఎన్నికల్లో అమలు చేస్తే మొత్తం రిజర్వేషన్లు 68 శాతానికి చేరుతాయి. అంత కాకపోయినా 33 శాతం పెంచినా 50 శాతం లిమిట్ దాటుతుందిసుప్రీం తీర్పు ప్రకారం కోటా 50 శాతం దాటొద్దు. అయితే హైకోర్టు ఉత్తర్వులతోనే డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేసి.. సైంటిఫిక్ పద్ధతిలో బీసీ రిజర్వేషన్ల పెంపుపై నిర్ణయం తీసుకుంటున్నందున కోర్టులు అడ్డుకోవనే ఆశతో ఉన్నారు. ఒకవేళ కోర్టుల్లో స్టే వస్తే పరిస్థితి మొదటికే వస్తుంది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై డెడికేటెడ్ కమిషన్ ఇచ్చే నివేదికను అసెంబ్లీలో చర్చించి.. తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని ఆలోచన కూడా ఉంది. రాజ్యాంగం రూల్స్ ప్రకారం కోటా ఇవ్వలేకపోతే కాంగ్రెస్ పార్టీ తరఫున బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించి సర్పంచ్ ఎన్నికలకు వెళ్లే అవకాశాన్ని కూడా పరిశీలిస్తున్నారు.పరిస్థితి ఎలా ఉందంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కోటా హామీ నిలబెట్టుకోవాలని విపక్షాలు డిమాండ్ చేసే అవకాశం ఉంది. సో లెక్కలు పక్కాగా ఉన్నా ఎవరైనా బీసీగణన సరిగా జరగలేదని చెప్పి కోర్టుల్లో కేసులు వేసే అవకాశం ఉంటుంది. సో పొలిటికల్ గా మ్యాటర్ ఎలా ఉన్నా పంచాయతీ ఎన్నికలైతే పెట్టాల్సిన పరిస్థితి. ఒకవేళ ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించాల్సి వస్తే వారం, పది రోజుల్లోనే కసరత్తును పూర్తి చేసి 20 రోజుల్లో ఎన్నికల ప్రక్రియను ముగించాలని ప్రభుత్వం భావిస్తోంది. మార్చి 5వ తేదీ నుంచి ఇంటర్ ఎగ్జామ్స్, ఆ తర్వాత టెన్త్ పరీక్షలు ఉ ండనున్నాయి. దీంతో ఎన్నికల నిర్వహణకు ఇబ్బంది



అవుతుంది.తెలంగాణలో 141 మున్సిపాలిటీలు, 13 కార్పొరేషన్లు ఉన్నాయి. ఇటీవలే కొత్తగా 12 మున్సిపాలిటీలను, మహబూబ్ నగర్, మంచిర్యాల కార్పొరేషన్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇందులో 129 మున్సిపాలిటీల టర్మ్ ఈనెల 26తో ముగిసింది. మరో 7 మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల టర్మ్ ఈ ఏడాది మే వరకు ఉంది. జీహెచ్ఎంసీ టర్మ్ వచ్చే ఫిబ్రవరి వరకు ఉన్నప్పటికీ ఈ ఏడాది డిసెంబర్ లేదా వచ్చే ఏడాది జనవరిలో ఎన్నికలు నిర్వహించే చాన్స్ ఉంది. సో ఏ రకంగా చూసినా ఉఊఓఅ నుంచి స్థానిక సమరం దాకా మ్యాటర్ హీటెక్కడం ఖాయంగా కనిపిస్తోంది.ప్రభుత్వం ఇటీవల 12 మున్సిపాలిటీలు, 2 కార్పొరేషన్ల ఏర్పాటుతో పాటు కరీంనగర్ కార్పొరేషన్ పరిధి పెంచింది. ఈ మేరకు అసెంబ్లీలో ప్రకటన కూడా చేసింది. 12 మున్సిపాలిటీల్లో కోహీర్, గుమ్మడిదల, గడ్డ పోతారం, ఇస్నాపూర్, చేవెళ్ల, మొయినాబాద్, మద్దూర్, దేవరకద్ర, కేసముద్రం, స్టేషన్ ఘన్ పూర్, అశ్వారావుపేట, ఏదులాపురం ఉన్నాయి. వీటిలో జనాభా, ఓటర్ల ప్రకారం డివిజన్ల ఏర్పాటుపై అధికారులు కసరత్తు మొదలు పెట్టేశారు. నెలరోజుల్లో ఈ ప్రాసెస్ జరుగుతుందంటున్నారు. మరో వైపు హైదరాబాద్ శివారులో ఉన్న 58 గ్రామ పంచాయతీలను సైతం శివారు మున్సిపాలిటీల్లో సర్కారు విలీనం చేసింది. ఇక్కడ కూడా వార్డుల విభజన సాగుతోంది. ఇవన్నీ త్వరలోనే కొలిక్కి రానుండగా, పంచాయతీల వెంటే మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఎలాంటి సమస్య ఉండదనే అభిప్రాయం ఉంది.గడువు ముగిసిన స్థానిక సంస్థలకు ఆరు నెలల్లో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. వీటికి ఎన్నికలు నిర్వహించకుండా.. జీహెచ్ఎంసీలో విలీనం చేయడానికి, అనంతరం పరిపాలన సౌలభ్యం కోసం విడగొట్టడానికి ఉన్న సాధ్యాసాధ్యాలను స్టడీ చేసేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నారు. కమిటీ ఏర్పాటు చేస్తే ఈ మున్సిపాలిటీలకు గడువు లోపు ఎన్నికలపై న్యాయవివాదాలు తప్పుతాయంటున్నారు. సో స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టాలంటే సవాలక్ష సవాళ్లు చుట్టుముడుతున్నాయి. ఇవి ఒక పట్టాన వీడే అవకాశాలు కూడా కనిపించడం లేదు. అయితే ఎన్నికలను మరింత ఆపే అవకాశాలు కూడా లేవు. అలా చేస్తే కేంద్రం నుంచి పంచాయతీలకు వచ్చే గ్రాంట్లు, నిధులు ఆగిపోతాయి.సో స్థానిక సంస్థల ఎన్నికలు అంటే సహజంగా ఏ పార్టీ అధికారంలో ఉంటే అటువైపే ఎడ్జ్ ఉంటుంది. ఎందుకంటే నిధులు, పథకాలు, కార్యక్రమాలు, పనులు సాఫీగా జరుగుతాయన్న ఉద్దేశం జనంలో కూడా ఉంటుంది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో స్థానిక సంస్థలు చాలా వరకు అవిశ్వాస తీర్మానాలతో హస్త వశమయ్యాయి. ఆఖరికి ఉఊఓఅ మేయర్ కూడా కాంగ్రెస్ లో చేరారు. ఇక వచ్చే స్థానిక ఎన్నికల్లోనూ పాగా వేసేందుకు కాంగ్రెస్ అన్ని అస్త్రాలు రెడీ చేసుకుంటోంది. అటు బీఆర్ఎస్ కూడా యాక్టివేట్ అవుతోంది. జనంలో ఉండేందుకు ప్రయత్నాలన్నీ చేస్తున్నారు. అయితే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రం ఫాంహౌజ్ నుంచి బయటకు రాకపోవడం ఆ పార్టీకి పెద్ద మైనస్ గా మారుతోంది. ఓడిస్తే రెస్ట్ తీసుకుంటం అని గతంలో అసెంబ్లీ ప్రచారాల సమయంలో చెప్పినట్లుగానే ఫాంహౌజ్ కే పరిమితమయ్యారా అన్న చర్చ జనంలో జరుగుతోంది.మొన్నటికి మొన్న లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఒక్క స్థానం కూడా గెలవలేకపోయింది. దీంతో స్థానిక ఎన్నికలను ఆ పార్టీ సీరియస్ గా తీసుకుంటోంది. అయితే విపక్షంలో ఉండడంతో మ్యాటర్ ఎంత వరకు కలిసి వస్తుందన్న లెక్కలు వేసుకుంటున్నారు. మరోవైపు గ్రౌండ్ లో పరిస్థితులను తమవైపు తిప్పుకునేందుకు ఎంత ప్రయత్నం చేస్తున్నా పరిస్థితులు అనుకూలంగా కనిపించడం లేదన్న టాక్ నడుస్తోంది.దీంతో బీఆర్ఎస్ ఆశలన్నీ కేసీఆర్ పైనే ఉన్నాయి. ఆయన ఫాంహౌజ్ నుంచి బయటికొస్తే పరిస్థితిలో ఏమైనా మార్పు ఉండే అవకాశాలున్నాయని లెక్కలు వేసుకుంటున్నారు. అటు బీజేపీ గ్రౌండ్ లో ఏ మేరకు ప్రభావం చూపుతుందన్న చర్చ జరుగుతోంది. పార్టీకి కొత్త అధ్యక్షుడు వస్తాడని చెబుతున్నా ఇంకా ఫైనలైజ్ కావడం లేదు. నేతలంతా ఒక్కతాటిపైకి వస్తారా లేదా అన్నది కూడా ఎన్నికల్లో కీలకం కాబోతోంది.=

# కేంద్రమంత్రి కట్టర్ ప్రకటన పట్ల హర్షం వ్యక్తం చేసిన కోతి రాంపూర్ ప్రజలు

కరీంనగర్ కోతి రాంపూర్ ప్రజలకు జీవన్మరణ సమస్యగా మారిన డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరిస్తామని కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ హామీ ఇవ్వడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలను ఇబ్బంది పెడుతూ, వేధిస్తున్న డంపింగ్ యార్డ్ కు సమస్యకు పరిష్కారం లభించేలా కృషి చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కి, ఎంత ఖర్చయినా కేంద్రమే భరిస్తుందని ఇటీవల కరీంనగర్ బహిరంగ సభ వేదికగా హామీ ఇచ్చిన కేంద్రమంత్రి కట్టర్ కి కృతజ్ఞతలు తెలుపుతూ సోమవారం రోజున కోతి రాంపూర్ బిజెపి నేత మాసం గణేష్ ఆధ్వర్యంలో స్థానికగాంధీ విగ్రహం వద్ద సంబరాలు చేపట్టి, కేంద్ర మంత్రులు కట్టర్, బండి సంజయ్ కుమార్ ల చిత్రపటాలకు పాలాభిషేకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు కళ్లెం వాసుదేవ రెడ్డి, మాసం గణేష్ లు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా డంపింగ్ యార్డ్ వల్ల కోతి రాంపూర్ ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులు పడ్డారని , ముఖ్యంగా అనారోగ్యాల బారిన పాడిన ప్రజలు ఎంతోమంది ఉన్నారని తెలిపారు. డంపింగ్ యార్డ్ తో కోతి రాంపూర్ భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారిందని, ఈ సమస్యపై అనేకసార్లు పోరాటాలు, విజ్ఞప్తులు చేసిన ఏ ఒక్కరూ పట్టించుకోలేదన్నారు. ఇటీవల కరీంనగర్ పట్టణంలో జరిగిన బహిరంగ సభ వేదికగా కేంద్రమంత్రి కట్టర్ డంపింగ్ యార్డ్ సమస్యపై ప్రకటన చేసిన నేపథ్యంలో కోతి రాంపూర్ ప్రజలంతా సంతోషంగా ఉన్నారని తెలిపారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ డంపింగ్ యార్డ్ సమస్యను కేంద్రమంత్రి కట్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేసినందుకు కోతి రాంపూర్ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, సౌత్ జోన్ కన్వీనర్ గాయత్రి, జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్ శివానందం, మోహన్, కిరణ్, రమేష్ ,సాగర్ సాయిరాం ,లింగమూర్తి ,సందీప్ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 27: నిర్మల్ జిల్లా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు.ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందిన, ప్రత్యేకాధికారులంతా ప్రభుత్వ పాఠశాలలను సందర్శిస్తూ, పదవతరగతి పరీక్షలు రాయబోవు విద్యార్థుల సామర్థ్యాలను పరిక్షించాలన్నారు. విద్యార్థులకు నిర్వహించిన పరీక్షా ఫలితాల వివరాలను అందజేయాలన్నారు. కలెక్టరేట్ కార్యాలయ అధికారులు , సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ప్రతి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. మండల స్థాయి అధికారులతో పాటు వివిధ శాఖల ఉద్యోగులందరూ ఈ ప్రజావాణి కార్యక్రమానికి హాజరై ప్రజల ఫిర్యాదులను స్వీకరించి సత్వరమే సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు, సిబ్బంది శనివారాలు శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మండలాల్లో పిహెచ్ సి లు, సబ్ సెంటర్ల నిర్మాణానికి స్థలాలను గుర్తించాలని తహసీల్దార్లు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# -నేతాజీ గ్రౌండ్లో మొదటిసారిగా రెపరెపలాడిన జాతీయ జెండా
## -ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆడిన వాకర్స్ టీమ్



మణుగూరు జనవరి 27 (భారతశక్తి): గత కొన్ని సంవత్సరాలుగా ఎటువంటి కార్యక్రమాలకు నోచుకోని (మణుగూరు ఏరియా స్టోర్ (గ్రౌండ్) నేతాజీ సుభాష్ చంద్రబోస్ క్రీడా మైదానంలో వాకర్స్ టీమ్ ఆధ్వర్యంలో మొదటిసారిగా జాతీయ జెండా రెపరేపలాడింది. ముందుగా 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ గ్రౌండ్లో నేతాజీ వాకర్స్ టీమ్ మహాత్మా గాంధీ, డాక్టరు బి ఆర్ అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నేతాజీ వాకర్స్ టీమ్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్ లెనిన్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం గ్రౌండ్లో ఉన్న యువకులకు,పిల్లలకు మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు.

లిసరదాగా ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆడిన వాకర్స్లి

గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేతాజీ వాకర్స్ టీం, ఏ అండ్ బి టీమ్ లుగా ఏర్పడి సరదాగా ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆడారు. ఏ టీమ్ కెప్టెన్ గా జెంటిల్ మెన్ సతీష్, బి టీమ్ కెప్టెన్ గా హీరో హోండా భాస్కర్ రెడ్డి సారథ్యం వహించారు. ఈ రెండు టీమ్ లకు టాస్ వేయగా ఏ టీమ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. మొదటగా జెంటిల్ మెన్ సతీష్ బి టీమ్ 12 ఓవర్లకు బ్యాటింగ్ చేసి 6 వికెట్ల నష్టానికి 75 పరుగులు చేసింది. తర్వాత 75 పరుగులను ఛేదించేందుకు బరిలోకి దిగిన భాస్కర్ రెడ్డి ఏ టీమ్ 12 ఓవర్లకు 7 వికెట్ల నష్టానికి 60 పరుగులకే ఆల్ అవుట్ అయింది. ఈ మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా భద్రు దక్కించుకున్నాడు. ఆయనకు చిరు సత్కారం చేసి బహుమతి అందజేశారు. క్రికెట్ ఆడిన వాకర్స్ టీమ్ లకు బిటిపిఎస్ కాంట్రాక్టర్ రామకృష్ణ అందించిన చిరు బహుమతులను మైత్రి వెంకట రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఫ్రెండ్లీగా ఆడిన క్రికెట్ మ్యాచ్ ను ద్విగ్విజయంగా నిర్వహించిన రావులపల్లి రామూర్తిని వాకర్స్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సామా శ్రీనివాసరెడ్డి, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, వడ్డాణం రమేష్, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, దొబ్బల శేషగిరిరావు, శ్యామల రామిరెడ్డి, శంకర్ రెడ్డి, దేశబోయిన తిరుపతిరావు, ప్రసాద్, కనుకు రమేష్, బొసెట్టి రవి, బాంబే వెంకటేశ్వరరావు, గోల్డ్ షాప్ శంకర్, కురిమెల్ల శ్రీనివాసరావు, వాగబోయిన నాగేశ్వరరావు, కొండి శ్యామ్ కుమార్, రామిరెడ్డి, వినీల్, వంగా సంతోష్, ఆర్ సుమన్, ఏ కిరణ్, జగదీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 12,15 వార్డుల ఇన్చార్జ్ ల క్యాలెండర్ లను ఆవిష్కరించిన దొంతగాని శ్రీనివాస్ గౌడ్,కోతిసంపత్ రెడ్డి



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జనవరి 27:12,25 వార్డుల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లు వెలిదండ వీరారెడ్డి సులవ చంద్రశేఖర్లు తామ వార్డు ప్రజలకు 2025 అందించేందుకు ముద్రించిన క్యాలెండర్లను మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,మాజీ వైస్ చైర్మన్ కోతిసంపత్ రెడ్డి లు ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కీలక మంత్రిత్వ శాఖలో 24 గంటల పాటు అవిశ్రాంతంగా పనిచేస్తున్న సివిల్ సప్లై మరియు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చేసిన అభివృద్ధికి సంబంధించినా విషయాలను క్యాలెండర్ లో పొందుపరచడం అభినందించదగ్గ విషయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు దగ్గుపాటి బాబురావు, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రెడ పంగు రాము ,ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షులు కస్తాల సైదులు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కస్తాల రవీందర్ ,చింతలపాలెం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కోడిమెల లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ రజాక్ బాబా, గొట్టేముక్కల రాములు,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పిల్లి శివ, దగ్గుపాటి రమేష్, పగిడి నాగేంద్రబాబు ,ఓర్స్ వెంకన్న, తోట ఉపేందర్ ,కలం సంపత్, పట్టేటి శ్రీకాంత్, డాక్టర్ సిద్దు, ఉండేటి కిషోర్, మాదాసు గోపి బొల్లెద్దు అరుణ్, కామల్ల రాజా, బండి భాస్కర్, ఉదారి రంజిత్, , బొల్లెద్దు అంబేద్కర్, బొప్పని రాజు,కోల్లపూడి ప్రవీణ్, మంద గురు స్వామి, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# టిజీవో ల డైరీ ని ఆవిష్కరించిన కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)జనవరి27:తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ 2025 డైరీ ని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఐఏఎస్ ఆవిష్కరించారు.సోమవారం టిజీవో భవన్లో జరిగిన కార్యక్రమంలో డైరీని ఆవిష్కరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాల అమలులో గెజిటెడ్ అధికారుల పాత్ర కీలకమైనదన్నారు. సంక్షేమ ఫలాలను పేదలకు అందించడం కోసం చిత్తశుద్ధితో, సమన్వయంతో పనిచేసి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు, హనుమకొండ జిల్లాను రాష్ట్రంలో ముందువరుసలో ఉంచేందుకు అధికారులందరి సహకారం అందించాలన్నారు.

జిల్లాలోని అధికారులకు ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరిస్తానని తెలియజేసారు. టిజీవో భవన నిర్మాణానికి స్థలం కేటాయించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.టిజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు ఉన్న పెద్ద సంఘం తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అని అందులో అన్ని శాఖల అధికారులు ఉన్నారని, వారందరి సహకారం ప్రభుత్వం చేపట్టే అన్ని అభివృధి, సంక్షేమ పతకాలను జిల్లా కలెక్టర్ మార్గదర్శనం లో ప్రజలకు చేరవేసేందుకు టిజీవో అసోసియేషన్ ఎల్లప్పుడూ ముందు ఉంటుందని తెలియజేసారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జిల్లాలోని అధికారులు ఏ ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు కావడానికి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులు పూర్తిస్థాయిలో సహకరిస్తామని, నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.అధ్యక్షులు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ గెజిటెడ్ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరిస్తున్న కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రావీణ్య , అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి , రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్మోహన్ రావు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇ.వి. శ్రీనివాస రావు , జిల్లా ఆర్టీవో రమేష్ రాథోడ్ , హనుమకొండ జిల్లా అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, కోశాధికారి రాజేష్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శీను, సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర అసోసియేషన్ బాధ్యులు కోలా రాజేష్, కిరణ్మయి, అస్నాల శ్రీనివాస్, వరంగల్ జిల్లా కార్యదర్శి ఫణి కుమార్, జిల్లా అధికారులు, గెజిటెడ్ అధికారుల సంఘ సభ్యులు రఘుపతి రెడ్డి, చేతన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా మూడు మున్సిపాలిటీ ల ప్రత్యేక అధికారిగా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 27: నిర్మల్ జిల్లాలోని నిర్మల్, బైంసా, ఖానాపూర్ పురపాలక సంఘాల ప్రత్యేక అధికారిగా జిల్లా అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం సాయంత్రం ఉత్తర్వులను జారీ చేసింది.

పురపాలక సంఘ సర్వసభ్యుల కాలపరిమితి ముగియడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రత్యేక అధికారులుగా ఆర్డీవోలను నియమిస్తున్నట్లు వార్తలు వచ్చిన అదనపు కలెక్టర్లనే ఈ బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది.

# ఘనంగా ఎలక్ట్రిషన్ దినోత్సవం



మందమర్రి టౌన్, జనవరి 27(భారతశక్తి):మందమర్రి ప్రయివేట్ ఎలక్ట్రిషన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎలక్ట్రిషన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం పట్టణంలోని ప్రధాన మార్కెట్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో థామస్ అల్వా ఎడిషన్ చిత్రపటానికి నివాళ్లు అర్పించి ఎలక్ట్రిషన్లు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ నేడు విద్యుత్ దీపకాంతులతో పగలు రేయి అనే బేధం లేకుండా అన్ని పనులనూ సులువుగా చేసుకునేందుకు కారణం థామస్ అల్వా ఎడిసన్ విశేష కృషి అని తెలిపారు.

థామస్ అల్వా ఎడిషన్ బల్బుని కనిపెట్టిన జనవరి 27న ఎలక్ట్రిషన్ దినోత్సవంగా పరిగణిస్తూ ఎలక్ట్రిషన్లు అంతా పండగ లాగా ఘనంగా జరుపుకుంటామని తెలిపారు. ఎలక్ట్రిషన్స్ అందరం ఐకమత్యంతో సంఘం బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎలక్ట్రిషన్లు, ప్లంబర్లు పాల్గొన్నారు.

# రేగూరి వెంకట్ రెడ్డి కి నివాళులర్పించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



భారతశక్తి ప్రతినిధి, హనుమకొండ, జనవరి 27:పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రేగూరి విజయపాల్ రెడ్డి తండ్రి రేగూరి వెంకట్ రెడ్డి సోమవారం ఉదయం మరణించగా విషయం తెలిసిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరకాలలోని వెంకట్ రెడ్డి నివాసానికి చేరుకొని ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వప్న మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్స్ సేవలు: డాక్టర్ స్వప్న శశికాంత్ నాలం.



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 27: నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలో గజ్జలమ్మ టెంపుల్ ఆవరణంలో స్వప్న మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్స్ , వైద్యం ఉచిత మందుల పంపిణీ, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన స్థానిక శాసనసభ్యులు పవార్ రామారావు.

డాక్టర్ స్వప్న శశికాంత్ మాట్లాడుతూ కుంటాల మండల పరిసర ప్రాంతాల సౌకర్యం కోసం ఉచిత అంబులెన్సు సౌకర్యం స్వప్న మల్టి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడింది, ఎలాంటి విపత్కర పరిస్థితుల్లోనైనా కుంటల మండల చుట్టు పక్కల గ్రామాల ప్రజలు మండల వాసులు ఇబ్బంది పడొద్దు అనే ముఖ్య ఉద్దేశ్యంతో అంబులెన్సు సౌకర్యం కల్పించబడిందనీ అన్నారు. కాబట్టి సమస్త మండల వాసులు ఈ యొక్క సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. అత్యంత ఉన్నత ప్రమాణాలతో అత్యాధునిక సౌకర్యాలతో అనుభవజ్ఞులైన డాక్టర్ ల పర్యవేక్షణలో 24 గంటల వైద్య సౌకర్యం ఉందన్నారు .ఈ కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే పవర్ అమరా పటేల్, హరి ప్రసాద్, డా .స్వప్న శశికాంత్ నాలం స్వప్న మల్టి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ , యజమాన్యం మరియు మండల ప్రజలు మరియు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండలో ఐశ్వర్య బియ్యం బ్రాండ్
## ఐశ్వర్య స్టోర్స్ ప్రారంభించిన గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్



భారతశక్తి ప్రతినిధి, హనుమకొండ, జనవరి 27:హనుమకొండ సర్కిల్ గెస్ట్ హౌస్ రోడ్లో శ్రీ శ్రీనివాస ఏజెన్సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐశ్వర్య రైస్ బ్రాండ్ స్టోర్ ను ముఖ్య అతిధులుగా విచ్చేసిన హనుమకొండ గ్రంథాలయ చైర్మన్ అజిత్ ఖాన్ ఐశ్వర్య గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్ సంయుక్తంగా ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా హనుమకొండ గ్రంథాలయ చైర్మన్ అజిజ్ ఖాన్ మాట్లాడుతూ ఐశ్వర్య బ్రాండ్ దంపుడు బియ్యం క్వాలిటీ కలిగిన బియ్యం స్టోర్స్ ను హనుమకొండలో ప్రారంభించడం సంతోషకరమన్నారు.ఐశ్వర్య గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ తయారు చేసేటువంటి వివిధ రకాల బియ్యం ప్రోడక్ట్స్ ప్రజలకు ఎంతో మేలు చేస్తాయన్నారు.ఈ బియ్యం వాడటం వల్ల మనిషి శరీరానికి కావలసిన పోషక విలువలు,బి కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్స్,ప్రోటీన్స్ సమృద్ధిగా అందుతాయని, దీనివల్ల మనుషులు ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు.ఐశ్వర్య గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ ఐశ్వర్య గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ 40 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలలో బియ్యం వ్యాపారాన్ని కొనసాగిస్తూ సంవత్సరం పాటు నిల్వ ఉంచిన బియ్యాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నారు.మారుతున్న కాలానికనుగుణంగా ఐశ్వర్య గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీరీస్ నూతనమైన పద్ధతుల ద్వారా బియ్యాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నారు. అంతేకాకుండా ఈ కంపెనీ వారు డయాబెటిక్ స్పెషల్ రైస్ బాలింత బియ్యంలో జి.ఐ.రైస్ వరి నూక ఇడ్లీ రవ్వ,పెసరవ్వ తో పాటు దంపుడు బియ్యం క్వాలిటీ కలిగిన వివిధ రకాల రైస్ ప్రొడక్ట్స్ మార్కెట్లోకి అందుబాటులోకి తీసుకొస్తున్నారు.ఐశ్వర్య ఫుడ్ ఇండస్ట్రీ వారు అందించే బియ్యం వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉండగలుగుతారని ఆశిస్తూ ఈ ఐశ్వర్య బియ్యం సరసమైన ధరలకు శ్రీ శ్రీనివాస ఏజెన్సీ స్టోర్స్ లో అందుబాటులో ఉంచుతున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్,ఐశ్వర్య గ్రూప్ కంపెనీ ప్రతినిధులు కృష్ణ శ్రీకాంత్,శీను,నవీన్,నాగరాజ్, భాస్కర్,పవన్,బంధుమిత్రులుపాల్గొన్నారు.

# భైంసా పట్టణ ప్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 27: భైంసా పట్టణ ప్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మహనీయుల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణానికి నిధుల మంజూరు చేయడాన్ని సీఎం కు కృతజ్ఞతలు తెలిపిన ముధోల్ ఎమ్మెల్యే .



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 27: నిర్మల్ జిల్లా ముధోల్ పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ముధోల్ నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి 7కోట్ల 80 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఒక ప్రకటన లో తెలిపారు. తానూర్ మండలంలో తానూరు టు హుండా రోడుకు 5కోట్ల 90 లక్షల రూపాయల నిధులు, కుంటాల మండలంలో కుంటాల నుండి దౌనెల్లి మహారాష్ట్ర సరిహద్దు వరకు 1 కోటి 90 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖ మంత్రికి, ముఖ్య మంత్రి కి ధన్యవాదములు తెలిపారు.

# చిదుర సురేష్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం




భారత శక్తి ప్రతినిధి, హన్మకొండ, జనవరి 27: చిదుర సురేష్ జన్మదిన సందర్భంగా వైశ్య భవన్లో రక్తదాన శిబిరంలో 35 మంది రక్తదానం చేశారు.

ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పెండ్యాల కేశవరెడ్డి, పోరెడ్డి శ్రీహరి రెడ్డి, పెద్ది విద్యాసాగర్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ఎలగందుల మునీందర్, డాక్టర్ ఎం ఎల్ ఎన్ రెడ్డి, కొండ రాంబాబు, చింతల కిషన్ పటేల్, ముక్క శరత్ కృష్ణ, మ్యాడం శివకాంత్, బట్టు వినోద్, తుడుపునూరి కార్తీక్, ప్రసాద్ మెతుకు, చైతన్య మాంగల్య సిబ్బంది తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నిర్మల్ పురపాలక ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 27: నిర్మల్ మున్సిపల్ ప్రతినిధుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సోమవారం నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా బాధ్యతగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులతో ఆయన మాట్లాడుతూ, నిర్మల్ మున్సిపాలిటిని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు సహకరించాలన్నారు. పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, నిర్మల్ మున్సిపాలిటీను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సమయానికి అన్ని రకాల పన్నుల వసూలును పూర్తి చేయాలని అన్నారు. నిర్మల్ మున్సిపాలిటీకి ప్రగతికి సంబంధించి నివేదికలను ఎప్పటికప్పుడు తమకు అందజేయాలని తెలిపారు. ఉద్యోగులకు విధి నిర్వహణలో ఇటువంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ హరిభువన్, పట్టణ ప్రణాళిక అధికారి హరీష్, ఆర్వో అనూఫ్, మెప్మా పీడీ సుభాష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 3న జరిగే మంద కృష్ణ మాదిగ సభను విజయవంతం చేయాలి.



మందమర్రి టౌన్ భారత శక్తి ప్రతినిధి, జనవరి 27: లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 3న మంచిర్యాలలో జరిగే మందకృష్ణ మాదిగ సభను విజయవంతం చేయాలని మందమర్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, మంచిర్యాల ఇంచార్జి కాసిపేట లింగయ్య తెలిపారు. ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డబ్బులు వేయి గొంతుకలు కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 3న మంచిర్యాలలో జరిగే మందకృష్ణ మాదిగ సభలో చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున మాదిగ, మాదిగలను అభిమానించే అగ్రవర్ణాలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని, సభను విజయవంతం చేయాలని కోరారు. వర్గీకరణను వ్యతిరేకిస్తున్న స్థానిక ఎమ్మెల్యేకు మాదిగ సోదరుల ఐక్యత బలం చూపెట్టవలసిన సమయం ఆసన్నమైనది.

ఎస్సీ వర్గీకరణ చేస్తానని తెలంగాణ ప్రభుత్వం మాట తప్పిన అందున ఫిబ్రవరి 7న లక్ష డబ్బులు వెయ్యి గొంతుకుల కార్యక్రమంతో ప్రభుత్వం కళ్ళు తెరిచేలా, ఎంతో న్యాయబద్ధమైన వర్గీకరణను వ్యతిరేకిస్తున్న శక్తులకు చెంపపెట్టుల ఈ కార్యక్రమం గుణపాఠం కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మంతెన పోశం జీడి సారంగం, రేగుంట చంద్రశేఖర్, శనిగారపు కుమార్, కంబాల రాజనర్సు, దాసరి రాజనర్సు, ఏనుగురాళ్ల వెంకన్న, మంతెన సుమన్,వేల్పుల కిరన్, ముల్కల రాజేంద్రప్రసాద్ బచ్చలి భీమయ్య, గొల్లపల్లి భీమయ్య సప్పిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భైంసా ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎంపిడిఓ.



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 27: నిర్మల్ జిల్లా భైంసా ముధోల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

భైంసా పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మహనీయులు చేసిన సేవలను కొనియాడారు.

అలాగే ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయ శాఖల అధికారులు, ఆయా పార్టీ కార్యాలయాల్లో పార్టీల నాయకులు జాతీయ జెండాలను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో. ఎంపీఓ మొహమ్మద్ మొజామ్ హుస్సేన్.ఏపీఓ. కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా పోలీస్.. మీ పోలీస్: ఎ స్పి డా.జి.జానకి షర్మిల



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 27: నిర్మల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పి. డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేశారు.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పి. తెలిపారు.

ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు.

# సిపిఎం రాష్ట్ర మహాసభల్లో వేదికపై మాట్లాడుతున్న కామారెడ్డి జిల్లా కార్యదర్శి కే.చంద్రశేఖర్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జనవరి 27: తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సిపిఎం మహాసభలు సంగారెడ్డిలో మూడవ రోజు జరుగుతున్న మహాసభలో కామారెడ్డి జిల్లా రాజకీయ పరిస్థితులు పార్టీ కార్యక్రమాల గురించి ప్రతినిధుల అభిప్రాయాన్ని మహాసభకు వివరించడం జరిగింది.కామారెడ్డి జిల్లాలో గతం కంటే ప్రజాసంఘాల ఉద్యమం పెరిగిందని జిల్లాలో పోడు భూములు ఇండ్ల స్థలాలు పోరాటాలు ప్రజా సంఘం ఆధ్వర్యంలో విజయాలు సాధించమన్నారు. ఇంకా కామారెడ్డి జిల్లాలో బలమైన ఉద్యమం నిర్మించాల్సిన అవసరం ఉందని కామారెడ్డి జిల్లాలో వేల ఎకరాల ఆసైండ్ భూమి అన్యాక్రాంతమైందని ఇంకా జిల్లాలో రైతులు కార్మికులు కర్షకుల సమస్యలపై ప్రధానంగా జిల్లాలో బీడీ పరిశ్రమలో దోపిడీ చేస్తున్న దేశాయి బీడీ కంపెనీ,దీనితో పాటు అన్ని కంపెనీలపై రాజిలేని పోరాటాలను రూపకల్పన చేసుకుంటామన్నారు. ఈ సభలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ వెంకట్ గౌడ్, కొత్త నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.




# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఉపయోగించే సామాగ్రిని, బ్యాలెట్ బాక్స్ లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జనవరి 27: రానున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సామాగ్రి సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా ఎస్పీ కార్యాలయం సమీపంలోని గోదాములో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఉపయోగించే సామాగ్రిని, బ్యాలెట్ బాక్స్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం నుండి సరఫరా అయిన పంచాయతీ ఎన్నికలకు వినియోగించే కవర్లు, వివిధ రకాల ఫారాలు, బ్యాలెట్ బాక్స్ లు, ఇతర సామాగ్రిని భద్రంగా ఉంచాలని, మండలాల వారీగా సరఫరా చేయుటకు సిద్ధం చేయాలనీ తెలిపారు. అదేవిధంగా బ్యాలెట్ బాక్స్ లకు పెయింటింగ్ వేయించాలని, అవసరం అయితే మరమ్మతులు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, పంచాయతీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి వాక్యాల్లో ఆంతర్యం ఏమిటి

## పార్టీల్లో నెలకొన్న వర్గపోరే దీనికి కారణమా?

చెన్నూర్, జనవరి 27,(భారతశక్తి ప్రతినిధి): గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు పథకాలను ప్రవేశపెట్టడం తోపాటు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గ్రామసభలు ముగియడం, వీటిపై ఆదివారం చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి సెల్ఫీ వీడియోను విడుదల చేశారు. కాగా ఆ వీడియోలోని వాక్యాలు నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గ్రామసభలు, వార్డు సభలలో అర్హుల పేర్లు రాకపోవడం, కొంతమందికే పథకాలు అమలవుతున్నాయని సమావేశంలో ప్రజలు అధికారులను నిలదీయగా, అర్హులైన లబ్ధిదారులను మరల దరఖాస్తు చేసుకోవాల్సిందిగా అధికారులు సూచించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఎమ్మెల్యే వివేక్ సెల్ఫీ వీడియో విడుదల చేస్తూ, లబ్ధిదారులు నేరుగా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి, దరఖాస్తు చేసుకోవాలని, మధ్యవర్తులను నమ్మవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. కాగా ఎమ్మెల్యే చేసిన వాక్యాలు నియోజకవర్గం వ్యాప్తంగా దుమారం లేపాయి. కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న వర్గపోరుతోనే అయిన ఈ విధంగా వాక్యాలు చేయాల్సి వచ్చిందని నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు గుసగుసలాడుతున్నారు.



# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

**-అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

కడప, జనవరి,27 (భారత శక్తి ): ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారి నే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. తొలుత పిజిఆర్ఎస్ నోడల్ అధికారి, జడ్పి సీఈవో ఓబులమ్మ పిజిఆర్ఎస్ దరకాస్తు లపై ఆయా జిల్లా అధికారులతో సమీక్షించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..చాపాడు మండలం చిన్నగురువలూరు గ్రామానికి చెందిన ఎం. అనిత వితంతు పెన్షన్ మంజూరు చేయసలని అభ్యర్తించారు. కడప పాలెంపల్లి గ్రామానికి చెందిన డి. లక్ష్మీ తనకు ప్రభుత్వం వారిచే ఇంటి స్థలం ఇప్పించవలసిందిగా అభ్యర్తించారు.ఒంటిమిట్ట మండలం మాధవరం కు చెందిన కైప శ్రీధర్ తాము బ్రాహ్మణ కులమునకు



చెందిన వారమని కర్మకాండములు జరుపుకొనుటకు 2 సెంట్ల స్థలం ఇవ్వవలసిందిగా కోరారు.బద్వేలు మండల కేంద్రానికి చెందిన పి. చిన్న మౌలాలి బాషా అట్లూరు మండలంలో వారుకోట గ్రామంలో మిస్ అయిన మా ఇండ్లను ఇంజినీరింగ్ అధికారులు తనిఖీ చేసి రిపోర్ట్ ప్రకారం భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వవలసిందిగా అభ్యర్తించారు.అట్లూరు మండలం వరికుంటకు చెందిన బి. వెంకట రమణ తమ వ్యవసాయ భూములు సోమశీల ముంపుకు గురైనవని ప్రభుత్వం నుండి ఇంటి స్థలం మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర్ నాయుడు, జడ్పి సీఈవో ఓబులమ్మ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి నాగేశ్వరరావు, ఎస్డీసి వెంకటపతి, శ్రీనివాసులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భారీ నష్టాల్లో సూచీలు.. 23 వేల దిగువకు నిఫ్టీ.. 10 లక్షల కోట్లు ఉఫ్

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ( భారీ నష్టాల్లో ముగిశాయి. బలహీన కార్పొరేట్ త్రైమాసిక ఫలితాలు, విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగుతుండడం, అమెరికా వాణిజ్య విధానంపై అనిశ్చితి వంటి కారణాలతో సూచీలు భారీగా పతనమయ్యాయి. ఇన్ఫోసిస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ షేర్లలో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 900 పాయింట్లు కోల్పోగా.. నిఫ్టీ 23 వేల పాయింట్ల దిగువకు చేరింది. దాదాపు అన్ని రంగాల షేర్లు నష్టాల్లో ముగిశాయి. ఓ దశలో బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ 3 శాతం, బీఎస్‌ఈ స్మాల్ క్యాప్ 4 శాతం చొప్పున కుంగాయి. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.10 లక్షల కోట్ల మేర ఆవిరై.. రూ.410 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 75,700.43 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,190.46) నష్టాల్లో ప్రారంభమైంది. అదే నష్టాల పరంపర రోజంతా కొనసాగింది. ఇంట్రాడేలో 75,267.59 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 824.29 పాయింట్ల నష్టంతో 75,366 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 263.05 పాయింట్లు కోల్పోయి 22,829.15 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 11 పైసలు బలహీనపడి 86.33 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌సీఎల్, జొమాటో, టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా మోటార్స్ షేర్లు నష్టాల్లో ముగియగా.. ఐసీఐసీఐ బ్యాంక్, హిందుస్థాన్ యూనిలీవర్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బీఐ, మారుతీ సుజుకీ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 78.74 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2769 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

కారణాలు ఇవే..

అమెరికాలోని అక్రమ వలసదారులకు తిప్పి పంపే విషయంలో తొలుత కొలంబియా వ్యతిరేకించడం, దానికి ప్రతిగా 25 శాతం సుంకం విధిస్తామని ట్రంప్ బెదిరించడం, దాంతో కొలంబియా తన నిర్ణయాన్ని మార్చుకోవడం వంటి పరిణామాలు జరిగాయి. దేశాలను దారికి తెచ్చుకునే విషయంలో ట్రంప్ ఇలా బెదిరింపులకు దిగుతుండడంతో ఎప్పుడు ఏ దేశంపై ఉరుముతారోనన్న భయాందోళనలు నెలకొన్నాయి. ఇప్పటికే ఇలాంటి హెచ్చరికలు కెనడా, మెక్సికోకు ఆయన జారీ చేసిన విషయం తెలిసిందే.

త్రైమాసిక ఫలితాల సీజన్‌లో వెలువడుతున్న కార్పొరేట్ ఫలితాలు ఏమాత్రం ఆశాజనకంగా లేకపోవడంతో మదుపర్లు నిరాశగా ఉన్నారు. దీనికి తోడు ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌పై కూడా మదుపర్లకు పెద్దగా ఆశల్లేకపోవడం మార్కెట్లలో నిరాసక్తతకు కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు.

అమెరికా ఫెడరల్ రిజర్వ్ బుధవారం వడ్డీ రేట్ల కోతపై నిర్ణయం వెలువరించనుంది. ఈ సారి ఎలాంటి కోతా ఉండకపోవచ్చన్న అంచనాలు ఉన్నాయి. అయితే, మున్ముందు ఎలా వ్యవహరిస్తారనే విషయంలో ఫెడ్ నుంచి ఎలాంటి కామెంట్లు వెలువడతాయనే దానిపై మార్కెట్లు చలించే అవకాశం ఉందని అనలిస్టులు చెబుతున్నారు.

దేశీయ ఈక్విటీ మార్కెట్లలో విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. గత ట్రేడింగ్ సెషన్ నాటికి (జనవరి 24) సుమారు రూ.64 వేల కోట్ల ఈక్విటీలను వారు విక్రయించడం గమనార్హం. సమీప భవిష్యత్‌లో ఈ మొత్తాలు తగ్గుతాయని గానీ, మళ్లీ కొనుగోళ్లకు దిగుతారన్న అంచనాలు గానీ లేకపోవడం మార్కెట్లో ఈ పరిస్థితికి కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు.

# బడ్జెట్‌లో పాత పన్ను విధానానికి మంగళం? నిపుణులు ఏమంటున్నారు?



ఫిబ్రవరి 1 సమీపిస్తున్న వేళ.. బడ్జెట్‌పై (%ఖఅఱశీఅ ఎబఎస్త్రవ్%) మధ్యతరగతిలో అంచనాలతో పాటు ఊహాగానాలు అంతకూ పెరుగుతున్నాయి. ఆర్థిక వ్యవస్థకు ఊతం ఇచ్చేందుకు పన్ను మినహాయింపులు కల్పిస్తారని, తద్వారా వేతన జీవులకు ఊరట కల్పిస్తారన్న అంచనాలు ఉన్నాయి. అది శ్లాబుల రూపంలోనా? స్టాండర్డ్ డిడక్షన్ రూపంలోనా అన్నవి ప్రస్తుతానికి ఊహాగానాలు మాత్రమే. ఇదే సమయంలో ఆదాయపు పన్నుకు సంబంధించి కొత్త ప్రచారం ఒకటి తెరపైకి వచ్చింది. ఈసారి బడ్జెట్‌లో పాత పన్ను విధానం రద్దుకు సంబంధించి కీలక ప్రకటన వెలువడే అవకాశం ఉందన్న ప్రచారం ఊపందుకుంది. ఈ మేరకు ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి.

వ్యక్తిగత ఆదాయపు పన్నుకు సంబంధించి ప్రస్తుతం కొత్త, పాత పన్ను విధానాలు అమలవుతున్నాయి. 2020 బడ్జెట్‌లో కొత్త పన్ను విధానాన్ని కేంద్రం ప్రవేశపెట్టింది. కొత్త విధానం తీసుకొచ్చినప్పటి నుంచి పాత పన్ను విధానంలో ప్రభుత్వం ఎలాంటి మార్పులూ చేపట్టలేదు. శ్లాబుల మార్పు, ప్రాథమిక పన్ను మినహాయింపు పరిమితి పెంపు, స్టాండర్డ్ డిడక్షన్ పరిమితి పెంపు వంటి మార్పులన్నీ కొత్త పన్ను విధానంలోనే చేపట్టారు. కొత్త పన్ను విధానంవైపు ఎక్కువ మందిని ఆకర్షించడం దీని ముఖ్య ఉద్దేశం. దీన్ని బట్టి ప్రభుత్వ వైఖరి ఏంటన్నది చూసే వారికి స్పష్టమవుతోంది. ఈ నేపథ్యంలోనే ఈసారి బడ్జెట్‌లో కొత్త పన్ను విధానంలో మార్పులు చేయడంతో పాటు పాత పన్ను విధానానికి స్వస్తి పలికే విషయంపైనా ఏదో ఒక ప్రకటన ఉండొచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

అయితే, పాత పన్ను విధానం తొలగింపు అంశంపై చార్టర్డ్ అకౌంటెంట్లు, నిపుణుల్లోనూ భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. వ్యక్తిగత ఆదాయపు పన్ను చెల్లింపుదారులు తమకేది సరైన విధానమో లెక్కించి ఎంచుకోవడం క్లిష్టతరమైన వ్యవహారమని, కాబట్టి సులువుగా లెక్కించి ఫైల్ చేసేందుకు వీలున్న కొత్త పన్ను విధానమే కొనసాగించడం మేలని టాక్స్ నిపుణుడొకరు అభిప్రాయపడ్డారు. కొత్త పన్ను విధానాన్ని దాదాపు 70 శాతం మంది ఎంపిక చేసుకున్నారని, పెద్ద సంఖ్యలో ఉన్న వారిని కొత్త పన్ను విధానానికి మరల్చాలంటే ఇంకొన్ని మార్పులు అవసరం అని అభిప్రాయపడ్డారు. అయితే, ఒకేసారి పాత పన్ను విధానం రద్దు చేస్తే రియల్ ఎస్టేట్ రంగంతో పాటు, పన్ను ఆదా పథకాలపై ప్రభావం పడుతుందని మరో నిపుణుడు ఒకరు అభిప్రాయపడ్డారు. అంతేకాదు పాత పన్ను విధానం ఎంచుకున్న వారు ఇప్పటికే దీర్ఘకాలానికి పన్ను ప్రణాళిక వేసుకుని ఉంటారని, కాబట్టి కనీసం మూడేళ్ల వ్యవధి ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటికిప్పుడు రద్దు చేయకపోయినా, పాత పన్ను విధానానికి ముగింపు పలుకుతామన్న సంకేతాన్నయితే ఇవ్వొచ్చని మరికొందరు నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతానికి ఇవన్నీ ఊహాగానాలు మాత్రమే. నిజంగానే కేంద్రం ఆ దిశగా నిర్ణయం తీసుకుంటుందా? లేదా? అనేది తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే!!

# మీ ఫోన్‌కు అప్‌డేట్లు ఆగిపోయినా వాడుతున్నారా? ఇవి తెలుసుకోవాల్సిందే



"ఫోన్ కొని 4 ఏళ్లు దాటింది. ఒక్క గీత కూడా పడలేదు. బ్యాటరీ బ్యాకప్ కూడా పర్లేదు. మరో ఏడాది లాగించేస్తే.. ఎంచక్కా ఏ ఆఫర్ల సమయంలోనో కొత్త ఫోన్ కొనుక్కోవచ్చు" వేల రూపాయలు పెట్టి కొనుగోలు చేసిన స్మార్ట్‌ఫోన్ విషయంలో చాలామంది యూజర్ల అభిప్రాయం దాదాపు ఇలానే ఉంటుంది. కేవలం చూడ్డానికి, వాడ్డానికి మాత్రం స్మార్ట్‌ఫోన్ ఉంటే సరిపోతుందా? మరి అప్‌డేట్స్ మాటేంటి? అసలు అప్‌డేట్స్ పూర్తిగా నిలిచిపోతే వచ్చే ఇబ్బందులేంటో కూడా తెలుసుకోవాల్సిందే. అంతేకాదు ఎప్పటికప్పుడు స్మార్ట్‌ఫోన్‌ను మార్చే ఉద్దేశం లేనివారైతే ఏం చేయాలో ఈ కథనంలో తెలుసుకుందాం.

స్మార్ట్‌ఫోన్ వాడే వారికి రెండు రకాల అప్‌డేట్స్ వస్తుంటాయి. ఒకటి ఆండ్రాయిడ్ అప్‌డేట్స్. రెండోది సెక్యూరిటీ అప్‌డేట్స్. స్మార్ట్‌ఫోన్ కంపెనీలు దాదాపు ఏడాదికోసారి ఓఎస్ అప్‌డేట్స్ విడుదల చేస్తుంటాయి. దీనికి ఒకటి కంటే ఎక్కువ %+దీ% డేటా అవసరం అవుతుంది. సెక్యూరిటీ అప్‌డేట్స్ అనేవి నెల నెలా వస్తుంటాయి. వీటికి కొన్ని ఎంబీల డేటా అవసరం పడుతుంది. యాపిల్ కూడా ఎప్పటికప్పుడు అప్‌డేట్లను రిలీజ్ చేస్తూ ఉంటుంది. స్మార్ట్‌ఫోన్ కంపెనీలు ఓఎస్ అప్‌డేట్స్‌ను ఆపేసిన కొన్నాళ్లకు సెక్యూరిటీ అప్‌డేట్లను నిలిపివేస్తాయి. అప్‌డేట్లు వస్తున్నా డేటా ఖర్చయిపోతుందన్న కారణంతో కొందరు తమ స్మార్ట్‌ఫోన్‌ను అప్‌డేట్ చేయకుండా వదిలేస్తుంటారు. అలాంటి వారూ ఈ విషయాలు తెలుసుకోవాల్సిందే.

ఆండ్రాయిడ్ అప్‌డేట్స్

కొత్త కొత్త ఫీచర్లతో గూగుల్ సంస్థ.. ఓఎస్ అప్‌డేట్స్‌ను విడుదల చేస్తుంటుంది. ప్రస్తుతం ఫోన్లన్నీ ఆండ్రాయిడ్ 15తో వస్తున్నాయి. చాలా ఫోన్లలో ఆండ్రాయిడ్ 14 నడుస్తోంది. అప్‌డేట్ చేసుకున్న ప్రతిసారీ కొత్త లుక్, ఫీచర్లు యూజర్లను పలకరిస్తుంటాయి. గూగుల్ రిలీజ్ చేసిన ఓఎస్ అప్‌డేట్‌ను.. మొబైల్ తయారీ కంపెనీలు తమ యూఐకి అనుగుణంగా చిన్న చిన్న మార్పులతో యూజర్లకు విడుదల చేస్తుంటాయి. శాంసంగ్ అయితే వన్‌యూఐ, వన్‌ప్లస్ అయితే ఆక్సిజన్ ఓఎస్, షావోమి అయితే హైపర్ ఓఎస్.. ఇలా అన్నమాట.

ఒకప్పుడు ఒకట్రెండు అప్‌డేట్స్ మాత్రమే అందించేవి. ఇప్పుడు చాలావరకు కంపెనీలు నాలుగైదు ఓఎస్ అప్‌డేట్స్ ఇస్తామని హామీ ఇస్తున్నాయి. పిక్సల్ ఫోన్లకు దాదాపు ఏడేళ్ల పాటు గూగుల్ ఓఎస్ అప్‌డేట్స్‌ను ఇస్తోంది. శాంసంగ్, యాపిల్ సంస్థలు సైతం (ఫోన్లను బట్టి) ఐదారేళ్ల పాటు ఓఎస్ అప్‌డేట్స్ ఇస్తామని చెబుతున్నాయి. ప్రస్తుతం మీ ఫోన్‌లో ఏ వెర్షన్ రన్ అవుతోందో తెలియాలంటే మీ ఫోన్ సెట్టింగ్స్‌లోని అబౌట్ ఫోన్‌లోకి వెళితే అక్కడ చూపిస్తుంది.

ఆగిపోతే నష్టం ఏంటి?

ఇంతకుముందు చెప్పుకున్నట్లు కంపెనీ హామీ ఇచ్చిన ఓఎస్ అప్‌డేట్స్ అయిపోయాక ఇకపై కొత్తగా ఎలాంటి అప్‌డేట్స్ ఇవ్వవు. అంతమాత్రాన ఫోన్ పనిచేయకుండా ఏమీ ఆగిపోదు. కానీ, ఆండ్రాయిడ్‌లో వచ్చే కొత్త కొత్త ఫీచర్లు నిలిచిపోతాయి. ఇంకా కొన్నాళ్లు ఆగితే యాప్ డెవలపర్లు పాత ఫోన్లకు తమ సపోర్టును నిలిపివేస్తాయి. వాట్సప్ వంటి సంస్థలు ఏటా సపోర్టును నిలిపివేసే ఫోన్ల జాబితాను విడుదల చేస్తుంటాయి. ఎన్‌బీఐ సైతం ఆండ్రాయిడ్ 12కు ముందున్న ఆండ్రాయిడ్ వెర్షన్లకు సపోర్ట్‌ను నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది. కాబట్టి ఆండ్రాయిడ్ ఓఎస్ అప్‌డేట్స్ ఆగిపోయిన వెంటనే కాకపోయినా.. కొన్నాళ్లకైనా కొత్త ఫోన్ కొనాల్సిందేనన్నమాట!

సెక్యూరిటీ అప్‌డేట్స్

దీర్ఘకాలం పాటు మీ ఫోన్‌ను ఎలాంటి అవాంతరాలూ లేకుండా వాడుకోవాలంటే సెక్యూరిటీ అప్‌డేట్స్ కీలకం. గూగుల్ నెలవారీ సెక్యూరిటీ అప్‌డేట్లను విడుదల చేస్తుంటుంది. భద్రతాపరమైన లోపాలు తలెత్తినప్పుడు మధ్యలో కూడా ఈ సెక్యూరిటీ అప్‌డేట్లు వస్తుంటాయి. సాధారణంగా ఓఎస్ అప్‌డేట్స్ ఆగిపోయిన ఒకట్రెండేళ్లు సెక్యూరిటీ అప్‌డేట్లు కొనసాగుతాయి. మీ ఫోన్‌కు ఎన్నేళ్లు సెక్యూరిటీ అప్‌డేట్స్ కొనసాగిస్తామనేది ఫోన్ కొనుగోలు సమయంలోనే కంపెనీ చెబుతుంది.

నిలిచిపోతే..?

సైబర్ నేరాలు పెరిగిన నేపథ్యంలో ఆర్థిక మోసాల నుంచి మనల్ని మనం రక్షించుకోవడానికి ఈ సెక్యూరిటీ అప్‌డేట్స్ ఎంతో కీలకం. డేటా చౌర్యం, హ్యాక్‌లు, సైబర్ దాడుల నుంచి రక్షించడంలో వీటిదే కీలక భూమిక. సైబర్ నేరగాళ్లు వివిధ రూపాల్లో జరిపే దాడుల నుంచి ఈ సెక్యూరిటీ అప్‌డేట్లు మనల్ని కాపాడతాయి. ఈ సెక్యూరిటీ అప్‌డేట్స్ నిలిచిపోయినా.. వాటిని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడంలో విఫలమైనా సైబర్ నేరగాళ్లకు స్వయంగా మనమే ద్వారాలు తెరిచినవాళ్లం అవుతాం.

కొనుగోలు చేసేటప్పుడే..

మనలో చాలామందికి స్మార్ట్‌ఫోన్‌ను తరచూ మార్చే అలవాటు ఉంటుంది. మరికొందరు మాత్రం 'నడిచినంత కాలం చూద్దాంలే' అనే ధోరణిలో ఉంటారు. కాబట్టి ఫోన్ కొనేటప్పుడే మీరు ఎన్నాళ్ల పాటు ఫోన్ వాడాలనుకుంటున్నారనే దానిపై స్పష్టత ఉండాలి.



# సెబీకి త్వరలో కొత్త చీఫ్.. దరఖాస్తులు ఆహ్వానించిన కేంద్రం

దిల్లీ: మార్కెట్ నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజీ బోర్డు ఆఫ్ ఇండియా కి త్వరలో కొత్త చీఫ్ రానున్నారు. దీనికి సంబంధించి కేంద్రం తాజాగా దరఖాస్తులు ఆహ్వానించింది. ప్రస్తుత చీఫ్ మాధవి పురీ బచ్ మూడేళ్ల పదవీకాలం ఈ ఏడాది ఫిబ్రవరి 28తో ముగియనుంది. ఆమె 2022 మార్చి 2న బాధ్యతలు చేపట్టారు. ఈనేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ పరిధిలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకానమిక్ అఫైర్స్ దరఖాస్తులు కోరింది. ఫిబ్రవరి 17వ తేదీని గడువుగా నిర్దేశించింది.

పదవీకాలం చేపట్టిన తర్వాత గరిష్ఠంగా ఐదేళ్లు లేదా 65 ఏళ్లు వచ్చేవరకు ఈ పదవిలో ఉండాల్సి ఉంటుందని కేంద్రం తన ప్రకటనలో తెలిపింది. సెబీ చీఫ్‌గా నియమితులయ్యే వారికి ప్రభుత్వ కార్యదర్శితో సమాన వేతనం ఉంటుంది. అంటే నెలకు రూ.5.62 లక్షలు వేతనం (ఇల్లు, కారు కాకుండా) చెల్లిస్తారు. సెబీ వంటి అత్యున్నత సంస్థకు చీఫ్‌గా వ్యవహరించాలంటే కనీసం ఈ రంగంలో 25 ఏళ్ల అనుభవం, కనీసం 50 ఏళ్ల వయసు ఉండాలని కేంద్రం ప్రకటనలో తెలిపింది. సెక్యూరిటీ మార్కెట్లో ఎదురయ్యే సవాళ్లను అధిగమించడంతో పాటు న్యాయ, ఆర్థిక, అకౌంటెన్సీ రంగాల్లో ప్రావీణ్యం ఉండాలని సూచించింది. ఫైనాన్షియల్ సెక్టార్ రెగ్యులేటరీ అపాయింట్‌మెంట్స్ సెర్చ్ కమిటీ ప్రతిపాదనల ఆధారంగా ప్రభుత్వం సెబీ చీఫ్‌ను నియమిస్తుంది.

భారత శక్తి



# ఐసీసీ టెస్టు క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా జస్‌ప్రీత్ బుమ్రా

భారత స్టార్ పేసర్ జస్‌ప్రీత్‌ను ప్రతిష్టాత్మక ఐసీసీ అవార్డు వరించింది. 2024 సంవత్సరానికిగాను టెస్టు క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు అతను ఎంపికయ్యాడు. జో రూట్ (ఇంగ్లాండ్), కమిందు మెండిస్ (శ్రీలంక), హ్యారీ బ్రూక్ (ఇంగ్లాండ్)లను వెనక్కినెట్టి బుమ్రా ఈ అవార్డును దక్కించుకున్నాడు. ఈ క్రమంలోనే టెస్టు క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకున్న ఆరో భారత క్రికెటర్‌గా బుమ్రా నిలిచాడు. రాహుల్ ద్రవిడ్ (2004), గౌతమ్ గంభీర్ (2009), వీరేంద్ర సెహ్వాగ్ (2010), రవిచంద్రన్ అశ్విన్ (2016), విరాట్ కోహ్లీ (2018) బుమ్రా కంటే ముందు ఈ అవార్డు అందుకున్నారు. 2024 ఐసీసీ టెస్టు జట్టులోనూ బుమ్రా చోటు దక్కించుకున్న సంగతి తెలిసిందే. గతేడాది టెస్టుల్లో బుమ్రా అద్భుతమైన బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. 13 మ్యాచ్‌ల్లో 71 వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలోనే 2024లో సుదీర్ఘ ఫార్మాట్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా రికార్డు సృష్టించాడు.



భారత మహిళల క్రికెట్ జట్టు స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన 2024 సంవత్సరానికిగాను వన్డే క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు గెలుచుకుంది. లారా వోల్వార్ట్ (దక్షిణాఫ్రికా), చమరి ఆటపట్టు (శ్రీలంక), అన్నాబెల్ సదర్లాండ్ (ఆస్ట్రేలియా)తో పోటీపడి ఈ అవార్డును సొంతం చేసుకుంది. 28 ఏళ్ల మంధాన ఈ ప్రతిష్టాత్మక అవార్డును గెలుచుకోవడం ఇది రెండోసారి. 2018లో మొదటిసారిగా వన్డే క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికైంది. ఈ క్రమంలోనే మహిళల క్రికెట్‌లో సుజీ బేట్స్ (న్యూజిలాండ్) తర్వాత రెండోసారి ఈ అవార్డు అందుకున్న రెండో ప్లేయర్‌గా స్మృతి మంధాన నిలిచింది. మంధాన 2018, 2021 సంవత్సరాల్లో ఉమెన్స్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును సొంతం చేసుకుంది. భారత వైస్ కెప్టెన్‌గా ఉన్న మంధాన గతేడాది వన్డేల్లో అదరగొట్టింది. 13 మ్యాచ్‌ల్లో 57.46 సగటుతో 747 పరుగులు చేసి అత్యధిక పరుగులు చేసిన క్రికెటర్‌గా నిలిచింది. ఇందులో నాలుగు సెంచరీలు, 3 హాఫ్ సెంచరీలున్నాయి. పురుషుల విభాగంలో వన్డే క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు అఫ్గానిస్థాన్ ఆల్‌రౌండర్ అజ్మతుల్లా ఒమర్జాయ్ ఎంపికయ్యాడు.



# పాక్‌కు విండీస్ షాక్.. 35 ఏళ్లకు తొలి విజయం

ముల్తాన్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన రెండో టెస్టులో పాకిస్థాన్‌కు షాక్ తగిలింది. పాక్‌పై విండీస్ 120 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో రెండు టెస్టుల సిరీస్‌ను 1-1తో సమం చేసింది. పాకిస్థాన్ గడ్డపై కరేబియన్ జట్టు ) 35 ఏళ్లకు టెస్టు మ్యాచ్‌లో విజయం సాధించడం విశేషం. దీనికంటే ముందు విండీస్ 1990 నవంబర్‌లో ఫైసలాబాద్‌లో జరిగిన టెస్టులో పాకిస్థాన్ పై గెలిచింది. తర్వాత 1997, 2006లో పాక్ పర్యటనకు వెళ్లినా ఒక్క విజయం సాధించకుండానే ఇంటిముఖం పట్టింది. మళ్లీ ఇన్నాళ్లకు పాక్ గడ్డపై గెలిచి సంచలనం సృష్టించింది.

254 పరుగుల ఛేదనలో 76/4తో సోమవారం (మూడో రోజు) ఆటను ప్రారంభించిన పాకిస్థాన్.. 133 పరుగులకే కుప్పకూలింది. ఆ జట్టులో బాబర్ అజామ్ (31) టాప్ స్కోరర్. మహ్మద్ రిజ్వాన్ (25), కమ్రాన్ గులాం (19), సౌద్ షకీల్ (13), సల్మాన్ ఆఘా (15) పరుగులు చేశారు. రెండో ఇన్నింగ్స్‌లో విండీస్ స్పిన్నర్లు జోమెల్ వారికన్ (5/35), కెవిన్ సింక్లైర్ (3/61), గుడాకేష్ మోటీ (2/35) పాక్‌ను దెబ్బకొట్టారు. ఈ మ్యాచ్‌లో విండీస్ గెలవడం అద్భుతమే అని చెప్పాలి. ఎందుకంటే తొలి ఇన్నింగ్స్‌లో 38/7 పీకల్లోతు కష్టాల్లో పడిన ఆ జట్టును టెయిలెండర్లు గుడాకేష్ మోటీ (55), కెమర్ రోచ్ (25), వారికన్ (36)లు ఆదుకున్నారు. దీంతో ఆ జట్టు 163 పరుగులు చేసి మళ్లీ పోటీలో నిలిచింది. రెండో ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 244 పరుగులు చేసింది. పాక్ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 154 పరుగులు, సెకండ్ ఇన్నింగ్స్‌లో 133 రన్స్‌కు కుప్పకూలింది.



# టీమ్ఇండియాకు గొప్ప సూపర్‌స్టార్ దొరికాడు..

## తిలక్‌కు ఆ సత్తా ఉంది: అంబటి రాయుడు

ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టీ20లో కీలక ఇన్నింగ్స్ ఆడి భారత జట్టును గెలిపించిన తిలక్ వర్మ పై ప్రశంసల జల్లు కురుస్తోంది. ఉత్కంఠభరితంగా సాగినరెండో టీ20లో భారత్ రెండు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఇంగ్లాండ్ నిర్దేశించిన 166 పరుగుల లక్ష్యాన్ని టీమ్ఇండియా (19.2 ఓవర్లలో ఛేదించింది. తిలక్ (72లిబీ 55 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లు) అద్భుతమైన ఇన్నింగ్స్‌తో భారత్‌ను విజయతీరాలకు చేర్చాడు. ఆరంభంలో దూకుడుగా ఆడి ఇంగ్లాండ్ బౌలర్లపై ఆధిపత్యం ప్రదర్శించిన తిలక్.. మరో ఎండ్‌లో వరుసగా వికెట్లు పడటంతో మ్యాచ్ చివర్లో ఉత్కంఠభరితంగా మారింది. ఈక్రమంలో టెయిలెండర్లతో కలిసి జట్టును గట్టెక్కించాడు. ఈ మ్యాచ్‌లో అతను ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఈనేపథ్యంలో తిలక్ వర్మపై భారత మాజీ క్రికెటర్ అంబటి రాయుడు ( ప్రశంసల వర్షం కురిపించాడు. తిలక్ టీ20 ప్లేయర్ మాత్రమే కాదని.. ఆల్-ఫార్మాట్ ప్లేయర్‌గా మారే సత్తా అతనికి ఉందన్నాడు.

"టీమ్ఇండియాకు గొప్ప సూపర్‌స్టార్ దొరికాడని భావిస్తున్నా. అతను (తిలక్ వర్మ) టీ20 ప్లేయర్ మాత్రమే కాదు.. ఆల్-ఫార్మాట్ ప్లేయర్ కాగలడు. ఇంగ్లాండ్‌తో రెండో టీ20లో గొప్ప పరిపక్వత ప్రదర్శించాడు. చాలా సంవత్సరాలపాటు భారత్‌కు మ్యాచ్ విన్నర్‌గా ఉండగల సత్తా అతనికి ఉంది. కాబట్టి ప్రతి ఫార్మాట్‌లో తిలక్‌కు అవకాశాలు ఇస్తూ మద్దతుగా నిలవాలి. అతను సూపర్‌స్టార్ క్రికెటర్. హైదరాబాద్‌కు ఆడుతున్నప్పటినుంచి అతడిని చూస్తున్నా. గత నాలుగు ఇన్నింగ్స్‌ల్లో అద్భుతంగా ఆడాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తిలక్‌పై నమ్మకం ఉంచాడు. తనపై పెట్టుకున్న నమ్మకానికి అతను న్యాయం చేస్తున్నాడు' అని రాయుడు స్టార్‌స్పోర్ట్స్‌తో అన్నాడు. భారత్, ఇంగ్లాండ్ మధ్య మూడో టీ20 మంగళవారం (జనవరి 28) రాజ్‌కోట్‌లో జరగనుంది. మూడో మ్యాచ్‌లో గెలిచి మరో రెండు టీ20లు మిగిలివుండగానే సిరీస్‌ను కైవసం చేసుకోవాలని టీమ్ఇండియా పట్టుదలతో ఉంది.

# ఐపీఎల్‌లో ఏబీ డివిలియర్స్ సరైన జట్టుకు ఆడలేదు: సంజయ్ షాకింగ్ కామెంట్స్

ఏబీ డివిలియర్స్ టీమ్ఇండియా క్రికెట్ ఫ్యాన్స్ అభిమానించే అతి తక్కువమంది విదేశీ ఆటగాళ్లలో ఒకడు. ఈ మిస్టర్ 360 డిగ్రీల ఆటగాడు ఐపీఎల్ (లో ఎన్నో అద్భుతమైన విన్యాసాలు చేసి అభిమానుల మనసు దోచుకున్నాడు. ఐపీఎల్ ప్రారంభమైన మొదట్లో కొన్ని సీజన్లు ఢిల్లీ డేర్‌డెవిల్స్ తరఫున ఆడిన డివిలియర్స్.. 2011-2021 వరకు 11 ఏళ్లపాటు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున ఆడాడు. 2021లో రిటైర్మెంట్ ప్రకటించిన అతను ఐపీఎల్‌లో మొత్తం 184 మ్యాచ్‌ల్లో 39.71 సగటు, 151.69 స్ట్రైక్‌రేట్‌తో 5,162 పరుగులు చేశాడు. ఇందులో 3 సెంచరీలు, 40 అర్ధ సెంచరీలున్నాయి. కానీ, ఆటగాడిగా ఒక్కసారి కూడా అతను





ఐపీఎల్ టైటిల్‌ను ముద్దాడలేదు. ఇక, డివిలియర్స్ ఐపీఎల్ కెరీర్ గురించి భారత మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ షాకింగ్ కామెంట్స్ చేశాడు. ఐపీఎల్‌లో డివిలియర్స్ సరైన ఫ్రాంఛైజీ (జట్టు)కు ఆడలేదని వ్యాఖ్యానించాడు. అతడిని సరిగ్గా ఉపయోగించుకోలేదని, బ్యాటింగ్ ఆర్డర్‌లో ఇంకా ముందు ఆడాల్సిందని అభిప్రాయపడ్డాడు.

# వివాదాన్ని దాటిన వీరుడు

ఓ వైపు డోపింగ్ వివాదం.. అతనిపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్లు.. ఎందుకు వదిలేశారనే విమర్శలు.. క్రీడా ఆర్బిట్రేషన్ కోర్టులో కేసు.. మానసికంగా ఎంతో ఒత్తిడి.. కానీ టెన్నిస్ కోర్టులో అడుగుపెడితే మాత్రం అతనో పోరాట యోధుడు. ఎన్ని సవాళ్లనయినా దాటే వీరుడు. బంతిపైనే దృష్టి పెట్టి.. విజయ కాంక్షతో రగిలిపోయే మేటి ఆటగాడు. అత్యుత్తమ ఫిట్‌నెస్‌తో.. అసాధారణ ప్రదర్శనతో ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ నిలబెట్టుకున్న అతడే.. యానిక్ సినర్. దిగ్గజ త్రయం తర్వాత టెన్నిస్‌లో తనదే ఆధిపత్యమంటూ చాటుతున్నాడీ ఇటలీ ఛాంపియన్.

కోర్టులో మెరుపు వేగం.. సర్వీసుల్లో తిరుగులేని బలం.. బేస్‌లైన్ గేమ్‌లో కచ్చితత్వం.. బ్యాక్‌హ్యాండ్ షాట్లతో ఆధిపత్యం.. ఇదే క్లుప్తంగా సినర్ ఆటతీరు. యువ రక్తంతో ఉరకలెత్తుతున్న అతను టెన్నిస్ సామ్రాజ్యాన్ని ఏలే దిశగా సాగుతున్నాడు. 6.3 అడుగుల ఎత్తుతో కోర్టులో గర్జిస్తున్నాడు. ఇప్పటివరకూ కెరీర్‌లో ఆడిన మూడు గ్రాండ్‌స్లామ్ ఫైనల్స్‌లోనూ 23 ఏళ్ల సినర్ విజేతగా నిలిచాడు. గతేడాది ఆస్ట్రేలియన్ ఓపెన్, యుఎస్ ఓపెన్‌లో జయకేతనం ఎగురవేశాడు. ఇప్పుడు మరోసారి ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ట్రోఫీని ముద్దాడాడు. హార్డుకోర్టులో జరిగే ఈ మూడు టోర్నీల్లోనూ గెలిచిన అతను ఈ ఉపరితలంపై తనకు ఎదురులేదని చాటుతున్నాడు. ఏటీపీ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం దక్కించుకున్న, మూడు గ్రాండ్‌స్లామ్‌లు గెలిచిన మొదటి ఇటలీ ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. మరెన్నో రికార్డులూ ఖాతాలో వేసుకున్నాడు. ఇప్పటివరకూ మూడు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు సహా 19 ఏటీపీ టోర్నీల్లో ఛాంపియన్‌గా నిలిచాడు. 2023, 2024లో డేవిస్ కప్ టైటిల్ దిశగా ఇటలీని నడిపించాడు. నిరుడు ఏటీపీ ఫైనల్స్ టైటిల్ కూడా అతనిదే.



**స్కైయింగ్ నుంచి..: సినర్ మొదట స్కైయింగ్ ఛాంపియన్. ఏడేళ్ల వయసులో జాతీయ ఛాంపియన్‌గా నిలిచాడు. ఫుట్‌బాల్ కూడా ఆడేవాడు. కానీ తండ్రి బలవంతంతో టెన్నిస్ రాకెట్ పట్టాడు. ఉదయం స్కైయింగ్, మధ్యాహ్నం ఫుట్‌బాల్, సాయంత్రం టెన్నిస్ సాధన చేసేవాడు. కానీ 13 ఏళ్ల వయసులో పూర్తిగా టెన్నిస్‌పైనే దృష్టి సారించడం మొదలెట్టాడు.**

స్కైయింగ్ నుంచి..: సినర్ మొదట స్కైయింగ్ ఛాంపియన్. ఏడేళ్ల వయసులో జాతీయ ఛాంపియన్‌గా నిలిచాడు. ఫుట్‌బాల్ కూడా ఆడేవాడు. కానీ తండ్రి బలవంతంతో టెన్నిస్ రాకెట్ పట్టాడు. ఉదయం స్కైయింగ్, మధ్యాహ్నం ఫుట్‌బాల్, సాయంత్రం టెన్నిస్ సాధన చేసేవాడు. కానీ 13 ఏళ్ల వయసులో పూర్తిగా టెన్నిస్‌పైనే దృష్టి సారించడం మొదలెట్టాడు. క్రమంగా ఆటపై పట్టు సాధించాడు. 2018లో ప్రొఫెషనల్ ఆటగాడిగా మారాడు. 2018 నుంచి ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో తిరుగులేని జకోవిచ్‌ను గతేడాది సెమీస్‌లో ఓడించడంతో సినర్ పేరు మార్మోగింది. రెండు చేతులతో బలమైన బ్యాక్‌హ్యాండ్ షాట్లు ఆడటం సినర్ ప్రత్యేకత. బేస్‌లైన్ దగ్గర దూకుడు ప్రదర్శిస్తాడు. బంతిని టాప్‌స్పిన్‌తో ప్రత్యర్థి కోర్టులోకి పంపిస్తాడు. ఫోర్‌హ్యాండ్ కూడా సమర్థంగా ఆడతాడు.

ఈ ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్లో 12 ఫోర్‌హ్యాండ్ విన్నర్లు కొట్టాడు. 2023 వరకు కాళ్లను దగ్గరగా పెట్టి సర్వీస్ చేసిన అతను.. ఆ తర్వాత కాళ్లను దూరం పెడుతూ స్టాన్స్ మార్చుకుని ఆటలో మెరుగయ్యాడు. నెట్ గేమ్‌లోనూ వృద్ధి సాధించాడు. ఈ ఫైనల్లో నెట్ దగ్గర 77 శాతం పాయింట్లు గెలిచాడు. ఈ ఫైనల్లో రెండో సెట్ 12వ గేమ్‌లో జ్వెరెవ్‌ను నెట్ దగ్గరకు రప్పించి.. వెనక్కి పంపించి.. ప్రత్యర్థి నెట్ దగ్గరకు దూసుకొచ్చి బలంగా షాట్లు కొట్టినా సమర్థంగా రిటర్న్ చేసి పాయింట్ సాధించిన తీరు సినర్ సామర్థ్యానికి నిదర్శనం. ఇదే నిలకడతో సాగితే సినర్ అగ్రశ్రేణి ఆటగాడిగా ఎదగడం ఖాయం.

కోర్టులో కేసు: గ్రాండ్‌స్లామ్ టైటిళ్లతో సాగుతున్న సినర్‌ను డోపింగ్ వివాదం వెంటాడుతూనే ఉంది. గతేడాది మార్చిలో నిర్వహించిన రెండు పరీక్షల్లో అతను నిషేధిత ఉత్ప్రేరకం క్లోస్టబాల్ వాడాడని తేలింది. కానీ తెగిన తన వేలికి ఫిజియోథెరపిస్ట్ క్లోస్టబాల్ ఉన్న స్ప్రే వాడాడని, ఆ చేతులకు ఎలాంటి గ్లవ్స్ వేసుకోకుండా తనకు మర్దన చేయడంతో ఆ ఉత్ప్రేరకం తన శరీరంలో చేరిందని సినర్ వివరణ ఇచ్చాడు. సినర్ శరీరంలో కూడా స్వల్ప మొత్తంలో నమూనాలు దొరకడంతో ఆగస్టులో అతనిపై ఎలాంటి శిక్ష విధించకుండా అంతర్జాతీయ టెన్నిస్ సమగ్రత సంస్థ వదిలేసింది. కానీ దీనిపై విమర్శలు వస్తున్నాయి. మరోవైపు ప్రపంచ డోపింగ్ నిరోధక సంస్థ (వాడా) క్రీడా ఆర్బిట్రేషన్ కోర్టులో అప్పీల్ చేసింది. ఈ ఏప్రిల్‌లో విచారణ జరగబోతోంది. ఒకటి నుంచి రెండేళ్ల పాటు అతనిపై నిషేధం విధించాలని వాడా కోరుతోంది. ఇందులో దోషిగా తేలితే సినర్‌పై నిషేధం పడేందుకు ఆస్కారముంది.

# జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా వెంపటి వెంకటేశ్వర్లు ఏకగ్రీవం





సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జనవరి 27:సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని వాసవి భవన్ లో సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మా శెట్టి అనంత రాములు ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్ష పదవికి ఎన్నికకు జిల్లా ఎలక్షన్ ఆఫీసర్ గా వనమా వెంకటేశ్వర్లు, లక్ష్మీ శెట్టి శ్రీనివాసులు వ్యవహరించగా సూర్యాపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలోని ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం వాయిల సింగారం కు చెందిన వెంపటి వెంకటేశ్వర్లు సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఒక్కరే నామినేషన్ వేయడంతో వెంపటి వెంకటేశ్వర్లు సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికవ్వనున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు ఆర్య వైశ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఫిబ్రవరి రెండో తారీఖున అధ్యక్ష బాధ్యతలు చేపట్టే అవకాశాలు ఉన్నాయి.

# మొబైల్ షాప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, జనవరి 27:సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని మొబైల్ షాప్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ సలావుద్దీన్ బబ్బు ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు సలావుద్దీన్ బాబ్బు మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణంలోమొట్టమొదటిసారిగా మొబైల్ అసోసియేషన్ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.పట్టణానికి చెందిన సుమారు 120 మొబైల్ షాప్ లు అసోసియేషన్ లో ఉన్నాయని అన్నారు. అదే విధంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి అధ్యక్ష పదవిని అప్పజెప్పినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నరసింహారావు, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్, కోశాధికారి రాజేంద్రప్రసాద్, జాయింట్ సెక్రెటరీ మహమ్మద్ రహమత్, అడ్వైజర్ రవీందర్ గౌడ్, అసోసియేషన్ సభ్యులు అజ్మత్, ఆఫీస్ ,యూనుస్ తోపాటు పట్టణానికి చెందిన మొబైల్ షాప్ ఓనర్స్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణకు ఘన నివాళి



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, జనవరి 27:సీనియర్ జర్నలిస్ట మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ కు టీయూడబ్ల్యూజేఐజేయు రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే ఫైజల్ అహ్మద్ నివాళులు అర్పించారు. సంగారెడ్డి లోని సత్యనారాయణ నివాసంలో మృతదేహంపై పుష్పగుచ్చాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. సత్యనారాయణ తో తమకు ఉన్న అనుబంధాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేసుకుని కన్నీటిపర్యంతమయ్యారు.జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, కార్యదర్శి విష్ణు ప్రసాద్, రాష్ట్ర నాయకులు కల్వల మల్లికార్జున్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు మురళీధర్ శర్మ ,పానుగంటి కృష్ణ ,ప్రభాకర్ , నాగరాజు, తదితరులు నివాళులు అర్పించారు. సత్యనారాయణ మృతి జర్నలిస్టు లోకానికి, తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటు అని పేర్కొన్నారు.

# వరంగల్ అటవీ సర్కిల్ కార్యాలయంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు:ధారావత్ భీమానాయక్



భారతశక్తి ప్రతినిధి, హనుమకొండ, జనవరి 27:వరంగల్ అటవీ సర్కిల్ కార్యాలయంలో జరిగిన 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిదిగా చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ భద్రాద్రి సర్కిల్ వరంగల్ ధారావత్ భీమానాయక్ హాజరై జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య అతిదుల వారు స్వాతంత్ర సమర యోదులను స్మరించం కొని వారి త్యాగాలను కోని యాడా రు.అటవీ అభివృద్ధిలో భాగంగా మన వరంగల్ సర్కిల్ రాష్ట్రంలో మొదటి వరుసలో ఉందని అది మన అందరి కృషి ఫలితమేనని ప్రశంసించారు. ఈ సందర్భంగా విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు ప్రశంస పత్రాలు మరియు నగదు పురస్కారాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారులు హనుమకొండ వరంగల్ భూక్య లావణ్య అనుజ్ అగర్వాల్, ఫ్లైయింగ్ స్కాడ్ భద్రాద్రి కృష్ణమాచారి,యునిఫాం 'మినిస్టేరియల్,ఫోర్త్ క్లాస్,ఔట్ సోర్సింగ్ అటవీ అధికారలు పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్.ఆర్.ఓలు సందీప్ రెడ్డి, భిక్షవతి,అమృత,మయూరి రెడ్డి డిఆర్వోలు సాంబు మోహన్,మైసయ్య,శ్రీనివాస్ రెడ్డి, ఎఫ్.ఎస్.ఓలు జవహర్, వెంకటేశర్లు,లక్పతి,రమేశ్, పోచాలు,ఎఫ్.బి.ఓలు సంతోష్,సమ్మయ్య,శారద, సుగుణ,ఏవోలుఅజయ్,గౌస్, సుజావుద్దిన్,ఫణికుమార్, అశ్వాక్,రాజ్ కుమార్,ఉస్మాన్ ' తదితరులు పాల్గొన్నారు.

# ఆర్బిట్ ఇ-టెక్నో స్కూల్లో ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



భారతశక్తి ప్రతినిధి, హనుమకొండ, జనవరి 27:76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను హసన్పర్తి మండలంలోని ఎల్లాపూర్ శివారులో గల ఆర్బిట్ ఇ టెక్నో పాఠశాలలో ఆదివారం ఘనంగా నిర్వహించినట్లు కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపల్ చిట్టిరెడ్డి భగవాన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా దేశ నాయకుల ఫోటోలను పూలమాలతో అలంకరించి,జాతీయ జెండాను ఆవిష్కరించినట్లు చిట్టిరెడ్డి భగవాన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా చిట్టిరెడ్డి భగవాన్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం గురించి వివరించారు.

విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలను పెంపొందించుకొని ఆచరణాత్మక ప్రణాళికలతో వారి భవిష్యత్తును బంగారు బాటలు నడిపిస్తూ పాఠశాల పేరు,అలాగే తెలంగాణ రాష్ట్రం నలదిక్కులా వ్యాపించేలా కృషి చేయాలని ఆకాంక్షించారు.

విద్యార్థులు ఉపన్యాసాలతో, సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా పిరమిడ్స్,పాటలు, డ్యాన్సులు, స్కిట్( నాటకాలు)వేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చిట్టి రెడ్డి హారిక రెడ్డి,అకాడమిక్ ఇన్చార్జి వాసుదేవరెడ్డి,మధుకర్, కళ్యాణి,సారంగపాణి,వహీదా బేగం,జావిద్ ఖాన్,షర్మిల, వెంకటేష్,రంజిత్,వినయ్ కుమార్,ఇంద్రాణి,రాజ్ కుమార్,రూపాదేవి,శ్రీకాంత్ , కృష్ణవేణి,శ్వేతారెడ్డి, ప్రశాంత్ ,శ్వేత,ప్రవళిక,నవీన్, సాయికళ్యాణ్,రజిత,రాధిక విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రెడ్ క్రాస్లో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు: చైర్మన్ డాక్టర్ విజయచందర్ రెడ్డి



భారతశక్తి ప్రతినిధి, హనుమకొండ, జనవరి 27:76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ విజయచందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గం రెడ్ క్రాస్ ఆవరణలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తూ ఈ సంవత్సరం థీమ్ "స్వర్ణ భరత్", "వారసత్వ భరత్", "వికసిత భారత్" అనుసరిస్తూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ అభివృద్ధి చెందుతుందని అదేవిదంగా డిస్ట్రిక్ట్ డిజాబిలిటీ రీహాబిలిటేషన్ సెంటర్ హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీను సెలెక్ట్ చేశారని తెలిపారు.పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో హన్మకొండ రెడ్ క్రాస్ సొసైటీ తరుపున హన్మకొండ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా పాలకవర్గసభ్యులు డాక్టర్ సుధాకర్ రెడ్డి,చెన్నమనేని జయశ్రీ,రెడ్ క్రాస్ సిబ్బంది,టెక్నిషియన్స్ రజాకర్,ఆనంద్ కుమార్ కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ప్రావీణ్య చేతులమీదుగా అందుకున్నారు.రెడ్ క్రాస్ ఆవరణలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మొహమ్మద్ తాహేర్ మసూద్, సిబ్బంది టెక్నికల్ సూపర్ వైజర్ సురేష్,బ్లడ్ డోనార్ మోటివేటర్ శ్రీనివాస్, కంప్యూటర్ ఆపరేటర్ గుల్లెపెల్లి శివకుమార్,ఫార్మసిస్ట్ గంగాధర్,డ్రైవర్ రమేష్, ఏ.ఎన్.ఎం.లు సునీత,వాచ్ మన్ పోశాలు,రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ విజయచందర్ రెడ్డి పాలకవర్గం చేతులమీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ విజయచందర్ రెడ్డి,కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి,రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు ఈ.వీ శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణు గోపాల్,పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డాక్టర్లు సుధాకర్ రెడ్డి, కిషన్ రావు,మదన్ మోహన్ రావు,మహామద్,తహ మసూద్,జీవితకాల సభ్యులు సరోత్తంరెడ్డి,అనితా రెడ్డి,రాంచందర్ రావు,చలపతి,డాక్టర్ వీరా రెడ్డి,వీసం రమణారెడ్డి,రెడ్ క్రాస్ సిబ్బంది,జీవితకాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు కచ్చితంగా పాటించాలి: బెల్లంపల్లి ఏసిపి రవికుమార్.



మందమర్రి టౌన్, జనవరి 27(భారతశక్తి): రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా గమ్యాన్ని చేరాలని బెల్లంపల్లి ఏసీపీ.రవికుమార్ అన్నారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, ఎస్సై రాజశేఖర్, పోలీస్ సిబ్బందితో కలిసి సిఈఆర్ క్లబ్ మనమర్రిలో ఆటో డ్రైవర్లకు, ప్రైవేట్ పాఠశాలల వ్యాన్ డ్రైవర్లకు, ద్విచక్ర వాహనదారులకు,ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి మంచిర్యాల బృందం వారు పాల్గొని తమ పాటల ద్వారా వాహనదారులకు అర్థమయ్యే రీతిలో వివరించారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసిపి మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత నియమాలు పాటించి వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. రోడ్డు దాటేవారు తప్పకుండా ఒక్క అక్షరం ఆగి చూసి రోడ్డు దాటాలని, మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ పెట్టుకుని వాహనాలు నడపాలని తెలిపారు. ఒక్క రోడ్డు ప్రమాదం కుటుంబం మొత్తం పై ప్రభావం చూపుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని, సూచించారు. లాంగ్ డ్రైవ్ చేసే డ్రైవర్లు విశ్రాంతి ప్రదేశాలలో వాహనాలు ఆపుకొని విశ్రాంతి తీసుకుని సమయస్ఫూర్తిగా వాహనాలు నడపాలని తెలిపారు. పెద్ద పెద్ద వాహన డ్రైవర్లు వాహనాలను పార్కింగ్ ప్రదేశంలో మాత్రమే పార్కు చేయాలని సూచించారు. రాత్రి సమయంలో వాహనాలు పార్కు చేసేటప్పుడు పార్కింగ్ లైట్లు తప్పకుండా వేయాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా రాత్రి సమయాలలో రోడ్లపై వాహనాలు నిలపవద్దని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత నియమాలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్, ఏఎస్ఐ మజీద్, పోలీస్ సిబ్బంది, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు, మరియు వాహనదారులు పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న డిపిఆర్ఓ విష్ణువర్ధన్.

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 27:



నిర్మల్ జిల్లాలోని ఆయా శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు బాధ్యతగా విధులు నిర్వహిస్తేనే గుర్తింపు లభిస్తుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లాలోని ఆయా శాఖలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంస పాత్రలు అందించారు. ఇందులో భాగంగానే నిర్మల్ జిల్లా పౌర సమాచార సంబంధల శాఖ అధికారి విష్ణువర్ధన్ కు ఆమె ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఎస్పీ జానకి షర్మిల, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఉత్తమ వాలంటీర్ గా ఉప్పులేటి గోపిక

## కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా ప్రశంస పత్రం



మంచిర్యాల, జనవరి 27(భారత శక్తి):మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల మైదానంలో ఆదివారం జరిగిన 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మందమర్రి పట్టణానికి చెందిన ఉప్పులేటి గోపిక ఉత్తమ వారింటీర్ గా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.

పట్టణంలోని శ్రీపతి నగర్ లో అక్షరాస్యత కేంద్రం మరియు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంను ఏర్పాటు చేసి కోఆర్డినేటర్ గా సేవలందిస్తూ, వయోజన మహిళలు విద్య నేర్చుకునేలా ప్రోత్సహిస్తున్నారు. అంతే కాకుండా మహిళా సాధికారత కోసం ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటు అందిస్తున్నందుకు గాను కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ వాలంటీర్ ప్రశంస పత్రం అందుకున్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy